

త్రిపురసుందరీపురంలో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసి కాటాలు వేసిన ధాన్యం

అగమ్యగోచరం

- ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించని అధికారులు
- ధర తగ్గించి దోచుకుంటున్న ప్రైవేట్ వ్యాపారులు
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు

దర్శి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సాగర్ ఆయకట్టు భూముల్లో సాగు చేసిన వరి పైరు కోతలు ముగిసి ధాన్యం రైతు ముంగిళ్లకు చేరుతున్నప్పటికీ కొనుగోళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అధికారులు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెబుతున్నప్పటికీ ఒక్క దానికి కూడా గోతాలు, కాటాలు ఇతర మెటీరియల్ చేరలేదు. దీంతో కొనుగోళ్ల ప్రారంభం కాలేదు. ఇదే అదునుగా ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి రైతులను దోపిడీ చేస్తున్నారు. గత వారం రోజులుగా ఈదురు గాలులతో జల్లులు పడుతుండటంతో కళ్లాల్లో ధాన్యం తడుస్తుందనే భయంతో ప్రైవేటు వ్యాపారులు అడిగిన ధరలకు రైతులు అమ్ముకొంటున్నారు. సకాలంలో అధికారులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఉంటే అక్కడే అమ్ముకునే అవకాశం ఉండేది. ఇప్పటివరకు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రారంభించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ప్రైవేట్ వ్యాపారులు 75 కేజీల బస్తాను కేవలం రూ.1,400కు కొనుగోలు చేస్తున్నారు. అది ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే సుమారు రూ.400 తక్కువ. దీంతోపాటు తేమ, తరుగు కింద బస్తాకు 4 కేజీలు అదనంగా తీసుకుంటున్నారు. ఆ విధంగా కూడా రైతులు మరో రూ.100 నష్టపోతున్నారు. మొత్తం మీద ధాన్యం బస్తాకు రూ.500 చొప్పున వచ్చే రాబడిని కోల్పోతున్నారు. ప్రభుత్వం గ్రేడ్-1 రకం 75 కేజీల బస్తాకు రూ.1,792, సాధారణ రకం 75 కేజీల బస్తాకు రూ.1,777 మద్దతు ధర ప్రకటించింది. కొనుగోలు కేంద్రాల్లో ఆ ప్రకారం సేకరిస్తారు. సకాలంలో కేంద్రాలు ప్రారంభించి ఉంటే రైతులకు గిట్టుబాటు ధర లభించి ఉండేది. సివిల్ సప్లయీస్ అధికారులు ఏటా ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారు. ఈ ఏడాది కేంద్రాల పరిశీలన బాధ్యతను రెవెన్యూ అధికారులకు కూడా అప్పగించినప్పటికీ ఫలితం కన్పించడం లేదు. కొద్దిరోజుల క్రితం కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి దర్శిలో కేంద్రాల ఏర్పాటుకు రైస్ మిల్లులను పరిశీలించి వెళ్లారు. ఆనంద ర్భంగా కేంద్రాలు ప్రారంభించినట్లేనని, రైతులు ధాన్యం విక్రయించుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పటివరకు కేంద్రాలకు గోతాలు కూడా సరఫరా కాకపోవటంతో ఎక్కడా ధాన్యం సేకరణ ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

'తప్పుచేసిన వారు ఎక్కడున్నా తప్పించుకోలేరు. ఉద్యోగ విరమణ చేసి వెళ్లినా వదిలి పెట్టేది లేదు. అక్రమాలకు పాల్పడిన వారు ఎప్పుడైనా సరే దానికి బాధ్యత వహించాల్సిందే'! ఇదీ ప్రస్తుతం రెవెన్యూశాఖలో సరికొత్త మార్పు. గతంలో అక్రమాలకు పాల్పడి ఉద్యోగ విరమణ చేసిన పలువురు తహసీల్దార్లకు ఇటీవల వరుసగా ఉన్నతాధికారుల నుంచి నోటీసులు అందుతున్నాయి. వారికి సహకరించిన ఆర్ఐలు, వీఆర్వోలు, సర్వేయర్లు సైతం ఇప్పుడు ఏ కార్యాలయంలో పనిచేస్తున్నా తాఖీదులు వెళుతున్నాయి. మొన్న పుల్లలచెరువు పూర్వ తహసీల్దార్ గంగాధర్, నిన్న దోర్నాల తహసీల్దార్‌గా పనిచేసిన వేణుగోపాలరావు, తాజాగా సీఎస్‌పురం తహసీల్దార్‌గా గతంలో పనిచేసిన మెర్సీకుమారికి నోటీసులు వచ్చాయి. దీంతో ఆ శాఖలో కలకలం నెలకొంది.



దోర్నాల మండలం ఐనముక్కల గ్రామంలో ఫ్రీహోల్డ్ చేసిన అసైన్డ్ భూమి

తప్పులు వెంటాడుతున్నాయ్!

రెవెన్యూపై ఫిర్యాదులను నిశితంగా విచారిస్తున్న ఉన్నతాధికారులు

- ఉద్యోగ విరమణ చేసినా వదిలేది లేదు
- వరుసగా తాఖీదులు అందుకుంటున్న పూర్వ తహసీల్దార్లు
- మొన్న పుల్లలచెరువు, నిన్న దోర్నాల, తాజాగా సీఎస్‌పురం అధికారులు
- వారిపై వేటుకు రంగం సిద్ధం
- సహకరించిన సిబ్బందిపైనా చర్యలు

త్రిపురాంతకం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ వ్యవస్థలో అధికారులు అవలీలగా తప్పులు చేస్తున్నారు. కొందరు ఉద్యోగ విరమణకు ముందు అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్నారు. రిటైరైన తర్వాత పట్టించుకోరన్న ధీమాతో ఇలా వ్యవహరిస్తున్నారు. అలాంటి వారందరికీ ప్రజా ప్రభుత్వం షాక్ ఇస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలపై రెవెన్యూ శాఖ రాష్ట్ర కార్యాలయానికి అందుతున్న ఫిర్యాదులపై విచారణ చేపట్టి చర్యలకు సిద్ధమవుతోంది. ఆ మేరకు ఉన్నతాధికారులు అక్రమాలకు పాల్పడ్డ అధికారులకు నోటీసులు ఇస్తున్నారు. వారు ఉద్యోగ విరమణ చేసినా సరే వదలడం లేదు. వారితో అంటకాగి వారు చెప్పినట్లు పనిచేసిన కిందిస్థాయి

మిగతా 4వ పేజీలో



ఊరినే తాకట్టు పెట్టుకునేలా చేశారు!

పుల్లలచెరువు మండలంలో గతంలో పనిచేసిన తహసీల్దార్ ద్వారా ఒక వైసీపీ నాయకుడు గ్రామ కంఠం సర్వే నెంబరును ఆన్‌లైన్ చేయించుకుని దానిని బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం తీసుకున్నాడు. ఊరినే తాకట్టు పెట్టిన నాయకుడు అని అప్పట్లో 'ఆంధ్రజ్యోతి'లో వరుసగా కథనాలు వచ్చాయి. సిద్దెనపాలెంలో జరిగిన ఈ ఘటనకు కారణమైన తహసీల్దార్ గంగాధర్ ఉద్యోగ విరమణ చేయగా ఆ తరువాత వచ్చిన మరో తహసీల్దార్ కూడా దీనికి డిజిటల్ సిగ్నేచర్ ఇవ్వడంతో ఇప్పుడు ఇద్దరినీ బాధ్యులను చేస్తూ రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ తప్పిదంపై విచారణ అనంతరం నివేదిక ఆధారంగా వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.



స్వామిత్వ సర్వేను పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు (ఫైల్)

మూడో విడత స్వామిత్వ సర్వే ప్రారంభం

ఇప్పటికే జిల్లాలో రెండు విడతలు పూర్తి

ఈ దఫా 157 గ్రామాల్లో కొలతలు

ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కుల కల్పనే లక్ష్యం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మూడో విడత స్వామిత్వ సర్వే ప్రారంభమైంది. గ్రామాల్లోని ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లాలో 508 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఇప్పటివరకు రెండు విడతల స్వామిత్వ సర్వే నిర్వహించారు. తొలి విడత 54 గ్రామాలు, రెండో విడత 297 గ్రామాల్లో చేపట్టారు. అలా ఇప్పటివరకు 351 గ్రామాల్లో పూర్తి చేయడం ద్వారా రాష్ట్రంలో మన జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. మూడో విడతలో మిగిలిన 157 గ్రామాల్లో సర్వే చేసేందుకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు గ్రామాల్లో ప్రజానీకం ఉంటున్న ఇళ్లు, స్థలాలకు సంబంధించి చాలా మందికి ఎలాంటి హక్కులు లేవు. అయితే ప్రభుత్వం అన్ని గ్రామాల్లో ఉన్న ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ సర్వేను దేశవ్యాప్తంగా చేపట్టింది. అందులో భాగంగా గ్రామ

మిగతా 4వ పేజీలో

పురుగుల ఉధృతి.. తెగుళ్ల దాడి..



ఎర్రగొండపాలెం వద్ద నల్లి తెగులు కారణంగా గిడసబారిన మొక్కలు

దిత్వా తుఫాన్ ముప్పుతప్పినా కొనసాగుతున్న మంగు వాతావరణం

పంటలకు తీవ్రనష్టం వాటిల్లుతుందని రైతుల ఆందోళన

జిల్లాకు దిత్వా తుఫాన్ ముప్పు తప్పినప్పటికీ దానివల్ల నెలకొన్న మంగు వాతావరణం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. నాలుగు రోజులుగా చిరుజల్లులు, చలిగాలులతో కూడిన తేమ వాతావరణం కొనసాగుతోంది. దీంతో పైర్లపై తెగుళ్ల దాడి, పురుగుల ఉధృతి అధికమైంది. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 2 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేశారు. నువ్వు, సజ్జ, పెసర వంటివి కోతలు పూర్తయ్యాయి. ఇంచుమించు 90శాతం విస్తీర్ణంలో పైర్లు వివిధ దశల్లో ఉన్నాయి. వాటిలో కంది, వరి, మొక్కజొన్న, మిర్చి పత్తి ప్రధానమైనవి. వాటితోపాటు ఇతర అన్ని రకాల పంటలు పూత, పిందె, కాయ, కోత దశకు చేరుకున్నాయి. మరో నెలరోజుల్లో అధిక శాతం పంటలు చేతికొస్తాయి. అలా ప్రస్తుతం పైర్లకు అత్యంత కీలకం కాగా ఈ సమయంలో నెలకొన్న మంగు వాతావరణం వాటిని దెబ్బతీస్తోంది.

ఒంగోలు, డిసెబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సాధారణంగా ఈ సమయంలో వర్షాలు పెద్దగా ఉండవు. పగటిపూట ఒక స్థాయి ఎండలు, రాత్రివేళ చలి, తెల్లవారుజామున కొంతమేర మంచు ఉంటుంది. అలా మిశ్రమ వాతావరణం పంటలకు లాభిస్తుంది. అయితే దిత్వా తుఫాన్ కారణంగా వారం రోజులుగా ఎండ అన్నది కనిపించడం లేదు. పగటిపూట కూడా చల్లటి వాతావరణం నెలకొంది. ఆపై చిరుజల్లులు పడుతున్నాయి. దీంతో పంటలపై తెగుళ్లు, పురుగుల ఉధృతి పెరిగింది. ఆయా ప్రాంతాల్లో పరిశీలిస్తే.. పంటలు విస్తారంగా సాగైన దర్శి ప్రాంతంలో కంది పూతదశలో ఉండగా మచ్చల పురుగు పెరిగింది. వరిలో కాండం, పొట్ట తెగుళ్ల ఉధృతంగా కనిపిస్తుండగా పంట దిగుబడులను దెబ్బతీసే అవకాశం ఉంది. వైపాలెం నియోజకవర్గంలో మిర్చి అధికంగా సాగు చేయగా నల్లపురుగు ఉధృతంగా ఆశిస్తోంది. మిర్చి ఆకులు ముడుచుకుపోయి ఎండిపోతున్నాయి. గతంలో నల్లపురుగుతో మిర్చి పంట తుడిచిపెట్టుకుపోగా ప్రస్తుత పరిస్థితితో రైతులు ఆందోళన చెందుతున్నారు.

అనువైన వాతావరణం లేదు

వరిపైరు కోతదశకు రాగా తుఫాన్ కారణంగా వర్షం పడితే భారీ నష్టం వాటిల్లుతుందని రైతులు కలవరపడ్డారు. ప్రస్తుతం ఆ పరిస్థితి తప్పినా కోతలకు అనువైన వాతావరణం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో విస్తారంగా బొప్పాయి సాగులో ఉండగా దాదాపు 40శాతం తోటలు మంగు వాతావరణంతో ఆకు ముడత, కుళ్లు తెగుళ్లతో దెబ్బతిన్నాయి. కనిగిరి ప్రాంతంలోనూ మిర్చి పంటపై ఆకు ముడత, నల్లపురుగు కనిపిస్తోంది. కంది, మినుము పంటలు కూడా తెగుళ్ల బారిన పడ్డాయి. ఇంచుమించు అన్ని ప్రాంతాల్లో పత్తికి కాయకుళ్లు తెగులు ఆశిస్తోంది. మొక్కజొన్న, శనగ, వరి, పొగాకు తదితర అన్ని పంటలపైనా తామరపురుగు, లద్దెపురుగు, అలాగే ఆకు ముడత, ఎండ తెగులు వంటివి ఉధృతంగా సోకి పంటలను తీవ్రంగా దెబ్బతీసే పరిస్థితి కనిపిస్తోంది.

సంక్షేమానికి వైకల్యం

- ఐదేళ్లుగా నిలిచిపోయిన పథకాలు
- ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు అందక దివ్యాంగుల ఇబ్బందులు
- కేంద్ర ప్రభుత్వ హెచ్‌డీసీ రుణాలు కూడా గగనమే
- నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

5





4

చిరకాల స్వప్నం నెరవేరింది

- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి
- మార్కాపురం జిల్లా సాధన సందర్భంగా గిద్దలూరులో భారీ ర్యాలీ
- జనవరి 1 నుంచి మార్కాపురం కేంద్రంగా పరిపాలన ప్రారంభం

స్కూల్ బస్సుకు నిప్పు

- డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- పాత కక్షల నేపథ్యంలో క్లీనర్ దుశ్చర్య
- పిల్లలు ఎవ్వరూ ఎక్కకముందే పాపినేనిపల్లిలో ఘటన

5



తగులబడుతున్న స్కూలు బస్సు

జిల్లాకు 146 ఏఐ పోస్టులు మంజూరు

- 6వ తేదీకి ఎంపిక ప్రక్రియ పూర్తి
- 8 నుంచి పాఠశాలల్లో విధులకు ఇన్‌స్ట్రక్టర్లు

ఒంగోలు విద్య, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు ప్రభుత్వం అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ (ఏఐ) పోస్టులు మంజూరు చేసింది. ప్రతి స్కూలులో కనీసం ఒక టీచరైనా ఉండాలన్న లక్ష్యంతో వీరిని నియమిస్తోంది. ఉమ్మడి జిల్లాకు 146 అకడమిక్ ఇన్‌స్ట్రక్టరు పోస్టులు మంజూరయ్యాయి. అందులో స్కూలు అసిస్టెంట్ పోస్టులు 86, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు 60 ఉన్నాయి. మొత్తం పోస్టుల్లో విభజిత ప్రకాశంకు 132 కేటాయించారు. స్కూలు అసిస్టెంట్ పోస్టుకు ఎంపికైన వారికి నెలకు రూ.12,500, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టుకు ఎంపికైన వారికి నెలకు రూ.10వేల గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈనెల 6వతేదీ నాటికి వీరి ఎంపికను పూర్తిచేయనున్నారు. ఈనెల 8న ఎంపికైన వారు పాఠశాలల్లో విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. తాత్కాలిక పద్ధతిలో వీరు ఐదు నెలలపాటు అంటే వచ్చే ఏడాది మే 7వతేదీ వరకు కొనసాగనున్నారు. అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకంలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఏఐ నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్య కమిషనర్ మంగళవారం జారీచేశారు.



కొనకనమిట్ల ఎస్సీ హాస్టల్ వార్డెన్, కామటి సస్పెన్షన్!

ఒంగోలు నగరం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కొనకనమిట్ల సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహ వార్డెన్ ఎం.శివశంకర్‌తోపాటు కామటిగా పనిచేస్తున్న లక్ష్మీదేవిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈమేరకు కలెక్టర్ రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం హాస్టల్ విద్యార్థులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం లేక ఆకలితో అలమటిస్తూ తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఇళ్లకు వెళ్లిపోయారంటూ పత్రికల్లో వార్తలు వచ్చాయి. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశించారు. విచారణ చేపట్టిన సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్ వార్డెన్ పర్యవేక్షణ లోపాన్ని గుర్తించారు. కామటి నిర్లక్ష్యంపైనా నివేదిక ఇచ్చారు. దాని ఆధారంగా ఇద్దరిపై కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.

చిత్రజ్యోతి
SINCE 1965

కథను మలుపుతిప్పే పాత్ర పోషించాను




- సంయుక్త

'అఖండ 2: తాండవం' చిత్రంలో అవకాశం వచ్చినప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఒక మంచి సినిమాలో అవకాశం వస్తే తిరస్కరించకూడదు అని భావించి డేట్స్ అడ్జెస్ట్ చేసుకొని నటించాను. ఈ సినిమాలో కథను మలుపు తిప్పే పాత్ర పోషించాను' అని సంయుక్త అన్నారు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2: తాండవం'. నందమూరి తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించారు. ఈ నెల 5న విడుదలవుతోంది. ఈ సందర్భంగా కథానాయిక సంయుక్త సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

- "అఖండ 2: తాండవం' చిత్రం 'అంచనాలకు మించి ఉండబోతోంది. బోయపాటి గారు గ్రేట్ విజన్‌తో తెరకెక్కించారు. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి.
- ఈ చిత్రంలో నా పాత్ర చాలా కీలకంగా, స్టైలిష్‌గా ఉంటుంది. నా కెరీర్‌లో తొలిసారి ఓ మాస్ సాంగ్ చేశాను. ఇలాంటి మాస్ సాంగ్ ఇప్పటివరకూ చేయలేదు. చాలా కష్టపడ్డాను. ప్రాక్టీస్ చేసే సమయంలో మోకాలు దెబ్బతిని సహకరించకపోవడంతో ఫిజియోథెరపీ చేయించుకున్నా.
- బాలకృష్ణ గారు దర్శకుల నటుడు. వారు ఎలా చెబితే అలా చేస్తారు. నటుడిగానూ ఆయన విజన్ అద్భుతం. సెట్‌లో ఆయన చాలా స్నేహంగా ఉండేవారు. ఆయన నటించిన 'డాకూ మహారాజ్' నా ఫేవరేట్ చిత్రం.
- తమన్ సంగీతం, ముఖ్యంగా సంస్కృత శ్లోకాలతో సాగే నేపథ్య సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది. మా నిర్మాతలు రామ్, గోపీ గారు మేకింగ్‌లో రాజీ పడలేదు. సినిమాను ప్రేక్షకులకు చేరువ చేసేందుకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కథానాయికగా స్వయంభు, నారీ నారీ నడుమ మురారి చిత్రాలు చేస్తున్నాను.

బొమన్ సాబ్ లుక్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాజాసాబ్'. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. జనవరి 9న విడుదలవుతోంది. ఈ చిత్రంలో అతీంద్రియ శక్తుల పరిశోధకుడిగా బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్‌గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా 'రాజా సాబ్'ను రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.



అఖండ 2
టికెట్ ధరల పెంపు
- ఏపీ ప్రభుత్వ అనుమతి

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'అఖండ 2' సినిమా టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం అనుమతిచ్చింది. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతోంది. నిర్మాతల వినతి మేరకు భారీ బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి జారీ చేస్తోంది. అందులో భాగంగానే ఈ సినిమా విడుదలైన తొలి పది రోజులు టికెట్ ధరలు పెంచుకునేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు పూర్తి అనుమతి లభించింది. సింగిల్ స్ర్కీన్లలో సాధారణ రేటుపై రూ. 75, మల్టీప్లెక్స్‌ల్లో రూ. 100 పెంపునకు అనుమతించింది. ఈ నెల నాలుగున ప్రదర్శించే ప్రీమియర్ షో టికెట్ ధర రూ. 600గా నిర్ణయించారు.

విందు భోజనంలా ఎంజాయ్ చేసే సినిమా



క్రికెట్ క్రీడ నేపథ్యంలో కామెడీ ప్రధానాంశంగా రూపుదిద్దుకున్న చిత్రం 'గోట్'. సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించారు. ఎం. చంద్రశేఖర్ నిర్మించారు. మంగళవారం నిర్మాత దిల్‌రాజు టీజర్‌ను విడుదల చేసి, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 'అడ్డంకులను దాటుకొని ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దాం. మంచి అభిరుచితో చేసిన సినిమా ఇది. ప్రేక్షకులు విందు భోజనంలా ఎంజాయ్ చేస్తారు. మణిశర్మ నేపథ్య సంగీతం సినీ ప్రియులను మెప్పిస్తుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం' అని చెప్పారు. సహ నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ సినిమాను మాస్ ఎంటర్‌టైనర్‌గా తీశాం. చంద్రశేఖర్ రెడ్డి ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు' అని తెలిపారు. ఆద్యంతం వినోదం పంచే చిత్రమిదని దివ్యభారతి తెలిపారు.

యువతకు కనెక్ట్ అయ్యే కథ



రివేంజ్ స్టోరీతో సాగే థ్రిల్లింగ్ ప్రేమకథా చిత్రం 'సైక్ సిద్ధార్థ్'. శ్రీనందు, యామిని భాస్కర్ జంటగా నటించారు. వరుణ్‌రెడ్డి దర్శకత్వంలో శ్రీనందు, శ్యామ్ సుందర్‌రెడ్డి నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీనందు మాట్లాడుతూ 'ఇప్పుడున్న సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యే కథతో తెరకెక్కిన చిత్రమిది. సురేశ్‌బాబు గారు సినిమా చూసిన వెంటనే పంపిణీ చేసేందుకు అంగీకరించారు. సురేశ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను తీసుకోవడంతో నా కల నెరవేరినట్లయింది' అని చెప్పారు. వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 'ప్రచార చిత్రాలకు చక్కని ప్రేక్షకాదరణ దక్కింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చిత్రమిది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా స్ర్కీన్‌ప్లేలో చాలా మార్పులు చేశాం' అని చెప్పారు.

అనుమాన పక్షి
వచ్చేది అప్పుడే




రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ జంటగా 'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అనుమాన పక్షి'. చిలక ప్రొడక్షన్స్‌పై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. తాజాగా సినిమా విడుదల తేదీని వెల్లడిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు మేకర్స్. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. వినోద ప్రధానంగా సాగే ఈ సినిమా విమల్ కృష్ణ మార్క్‌తో స్టైలిష్‌గా ఉండనుందని చెప్పారు. రాగ్ మయూర్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. అతిగా ఆలోచిస్తూ, అతి జాగ్రత్తతో ఉండే ఆయన రోల్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాక, కడుపుబ్బా నవ్విస్తుందని మేకర్స్ అన్నారు. బ్రహ్మాజీ, ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: సునీల్‌కుమార్ నామా, సంగీతం: శ్రీచరణ్ పాకాల.

ప్రేమ కోసం యుద్ధం



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా 'కలర్ ఫొటో' ఫేమ్ సందీప్ రాజ్ తెరకెక్కించిన చిత్రం 'మోగ్లీ 2025'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మించారు. ఈ నెల 12న సినిమా విడుదలవుతోంది. మంగళవారం చిత్రం ట్రైలర్‌ను హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌లో పాత్రలను, కథా నేపథ్యాన్ని పరిచయం చేసిన విధానం ఆకట్టుకుంది. 'తన ప్రేమ కోసం యుద్ధం చేసే ప్రతీవాడు హీరోనే' అంటూ కథానాయకుడు పలికిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. బండి సరోజ్‌కుమార్ ఈ సినిమాలో విలన్‌గా నటించారు. హర్ష చెముడు కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి ఎడిటర్: కోదాటి పవన్‌కల్యాణ్, డీఓపీ: రామ మారుతి ఎమ్, సంగీతం: కాలభైరవ.

కాంతారపై కామెడీ
రణ్‌వీర్ క్షమాపణలు



కాంతార చిత్రంపై తాను చేసిన వ్యాఖ్యలకు బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ మంగళవారం క్షమాపణలు చెప్పారు. ఎవరినీ కించపరచడం తన ఉద్దేశం కాదని తెలిపారు. 'రిషబ్ శెట్టి బాగా నటించారని చెప్పడం కోసమే నేను అలా నటించాను. అలాంటి సన్నివేశాల్లో నటించాలంటే చాలా కష్టం. అయినా ఏ ఇబ్బంది లేకుండా అటువంటి సన్నివేశాలను ఎంతో ఈజ్‌తో చేసే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని ప్రతీ సంప్రదాయం మీద నాకు అపారమైన గౌరవం ఉంది. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి' అని పేర్కొన్నారు. 'కాంతారపై రణ్‌వీర్ చేసిన వ్యాఖ్యలపై హిందూ జనజాగృతి సమితి ఫిర్యాదు చేసింది. ఆయన చేసిన కామెంట్స్ హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని పేర్కొంది. గోవాలో ఇటీవలె ముగిసిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) వేడుకల్లో రణ్‌వీర్ 'కాంతార' చిత్రంపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. వేదికపై మాట్లాడుతూ "కాంతార' సినిమాలో రిషబ్ శెట్టి నటన అద్భుతం. హీరో పాత్రలోకి దెయ్యం ప్రవేశించినప్పుడు వచ్చే సన్నివేశాలు చాలా బాగున్నాయి" అని రణ్‌వీర్ పేర్కొన్నారు. ఆ సినిమాలో ఎంతో పాపులర్‌గా మారిన 'ఓ' అనే శబ్దాన్ని స్టేజీపై అనుకరించారు. దేవతను ఆయన దెయ్యంగా పోల్చాడని కర్ణాటక వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

వినూత్నంగా వన్ బై ఫోర్



నూతన నటీనటులతో సరికొత్త తరహాలో తెరకెక్కిన కామెడీ థ్రిల్లర్ 'వన్ బై ఫోర్'. వెంకటేశ్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్ జంటగా నటించారు. బాహుబలి పళని కె. దర్శకత్వంలో రంజన రాజేశ్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా వెంకటేశ్ పెద్దపాలెం మాట్లాడుతూ 'కొత్త తరహా కథాంశంతో ఈ క్రైమ్ డ్రామాను తీశాం. పళని గారి టేకింగ్ సినిమాకు ప్రత్యేకాకర్షణ. 'హారర్, సస్పెన్స్ అంశాలు, పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి' అని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ 'క్రైమ్ అంశాలతో పాటు మానవ సంబంధాలను చర్చిస్తూ సందేశాత్మకంగా సాగే చిత్రమిది. పతాక ఘట్టాలే సినిమాకు హైలెట్' అని చెప్పారు. కథ మీద నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించాం, ప్రేక్షకులు ఆశించే అంశాలతో ఆసక్తికరంగా సాగుతుంది అని నిర్మాతలు తెలిపారు.

విడుదలకు సిద్ధం



భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'విధాత'. మణికంఠ రాజేంద్రబాబు దర్శకత్వంలో అప్పిని పల్లె భాస్కర చారి నిర్మించారు. విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మణికంఠ రాజేంద్రబాబు మాట్లాడుతూ 'ఇదో వైవిధ్యభరితమైన చిత్రం. పాత్రలన్నీ సహజ సిద్ధంగా ఉంటాయి' అని అన్నారు. 'ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాము' అని అప్పిని పల్లె భాస్కర చారి తెలిపారు.

నెరవేరిన చిరకాల స్వప్నం

- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి
- మార్కాపురం జిల్లా సాధన సందర్భంగా గిద్దలూరులో భారీ ర్యాలీ
- జనవరి 1 నుంచి మార్కాపురం జిల్లాలో పరిపాలన ప్రారంభం
- 2027 నాటికి గిద్దలూరుకు డివిజన్ హోదా
- అప్పటికి వెలిగొండ జలాలు కూడా రాక



గిద్దలూరులో కృతజ్ఞతగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సాగుతున్న భారీ ర్యాలీ

గిద్దలూరు టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా అని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి చెప్పారు. దశాబ్దకాలం నుంచి ఈ ప్రాంత ప్రజలు జిల్లా కోసం ఎదురు చూస్తున్నారన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తూ మంగళవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి కూరగాయల మార్కెట్, కుమ్మరాంకట్ట, తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈర్యాలీలో కూటమి నాయకులు, కార్యకర్తలతోపాటు పాఠశాల విద్యార్థులు, జిల్లా సాధన జేఏసీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ర్యాలీలో థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కాపురం జిల్లా ప్రకటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని, ఆ మాట ప్రకారమే జిల్లాను ప్రకటించడం విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. అంతేకాకుండా డిసెంబరు 30 నాటికి అధికార యంత్రాంగం మార్కాపురం జిల్లాకు మార్పు చేసి జనవరి 1 నుంచి నూతన జిల్లా నుంచి పరిపాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డు చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్‌రెడ్డి, గిద్దలూరు, కొమరోలు, రాచర్ల, అర్ధవీడు, బేస్తవారపేట, కంభం పార్టీల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు, కటికె యోగానంద్, ఆంజనేయులు, మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షులు షానేషావలి, బీజేపీ నాయకులు పి.రమేష్‌రెడ్డి, ఎ.ఉదయ్ శంకర్, బి.వి.రామాంజనేయులు, షేక్ ఖాదర్‌వలి, షఫి, జేఏసీ నాయకులు, మాజీ సైనికులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కర్రతో దాడి చేసిన వ్యక్తికి
శిక్ష, జరిమానా

గిద్దలూరు టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కర్రతో దాడి చేసిన వ్యక్తికి కోర్టు రోజంతా నిలబడే శిక్ష, రూ.5వేల జరిమానాను న్యాయాధికారి భరత్‌చంద్ర విధించారు. 2018 రాచర్ల మండలంలో వ్యక్తిగత కక్షలతో భీమవరపు చిరంజీవిపై అదే గ్రామానికి చెందిన కనాల వెంకటయ్య కర్రతో దాడి చేశాడు. అప్పటి పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పూర్తి సాక్షాధారాలతో నిందితుడు కనాల వెంకటయ్యను గిద్దలూరు కోర్టులో పోలీసులు ప్రవేశపెట్టగా కేసు పూర్వాపరాలు పరిశీలించి విచారణ అనంతరం అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి కె.భరత్‌చంద్ర కనాల వెంకటయ్య నేరం చేశాడని ధ్రువీకరించారు. మంగళవారం వెంకటయ్యకు రోజంతా కోర్టులో నిలబడాలని శిక్ష విధించి 5వేల జరిమానా విధించారు.

విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలి

మార్టూరు, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫానుతో జాగ్రత్తగా ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని, రెవెన్యూ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బాపట్ల ఆర్‌డీవో పి.గ్లోరియా అన్నారు. ఆమె మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పీజీఆర్ఎస్, జాయింట్ ఎల్‌పీలు ఇతర సమస్యలపై వచ్చే అర్జీలను పరిశీలించి, వారికి న్యాయం చేయాలన్నారు. అనంతరం రీసర్వే జరిగిన గ్రామాలలో రైతుల సమస్యలపె వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు టి ప్రశాంతి, ఆర్ఐ అశోక్, వీఆర్‌వోలు, సర్వేయర్లు సిబ్బంది పాల్గొన్నారు.

తప్పులు వెంటాడుతున్నాయ్!

(3వ పేజీ తరువాయి)

అధికారులు, సిబ్బందిపై సైతం చర్యలకు సిద్ధమవుతుండటం రెవెన్యూ శాఖలో చర్చనీయాంశమైంది. విధి నిర్వహణలో నిబంధనలకు వ్యతిరేకంగా చేసిన తప్పిదాలపై వివరణ ఇవ్వాలంటూ రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ నుంచి వరుసగా పూర్వ తహసీల్దార్లు తాఖీదులు అందుకుంటున్నారు.

ఫ్రీహోల్డ్ పేరుతో దోర్నాల తహసీల్దార్ ఇష్టారాజ్యం

దోర్నాల తహసీల్దార్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఎ.వేణుగోపాలరావు మండలంలోని ఐనముక్కల గ్రామంలో 778, 779, 780, 781, 782, 783, 784, 785 సర్వే నెంబర్లలో ఉన్న భూమి వాస్తవం దాచి ఫ్రీహోల్డ్ భూములుగా చూపారు. ఈ మేరకు 2024 ఫిబ్రవరి 12న వాటిని నిషేధిత భూములు జాబితా నుంచి తొలగించారు. తరువాత యాత వీరప్రసాద్, నరసింహారావు, సత్యదీప్తి పేర్లతో నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి వారి పేర్లతో మార్కాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగాయి. తరువాత ఈ ముగ్గురు వ్యక్తులు ఎస్‌పీపీ ఫార్మాల్యాండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ పేరుతో ఎనీవేర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేశారు. వాస్తవానికి గ్రామంలో భూమిలేని 16 మంది పేదలకు 778/1, 778/2, 779/1, 779/2, 780/1, 780/2, 781/1, 781/2, 782/1, 782/2, 783/1, 783/2, 784/1, 784/2, 785/1, 785/2లలో మొత్తం దాదాపు 73.59 ఎకరాలు 1985లో అసైన్ చేశారు.

మంత్రి ఆదేశాలతో విచారణ

ఈ మొత్తం వ్యవహారంపై రెవెన్యూ శాఖ మంత్రికి ఫిర్యాదు వెళ్లడంతో మార్కాపురం సబ్‌కలెక్టర్ నేతృత్వంలో మార్కాపురం తహసీల్దార్, డీఐ, దోర్నాల సర్వేయర్‌లతో విచారణ కమిటీ వేసి నివేదిక తెప్పించుకున్నారు. ఆ వివరాల ప్రకారం తహసీల్దార్ వేణుగోపాలరావుతోపాటు అప్పటి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇప్పుడు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న వి.నాగేశ్వరరావు, అప్పటి ఐనముక్కల వీఆర్వో ప్రస్తుతం దోర్నాల-2 వీఆర్వోగా ఉన్న పి.రవికుమార్‌లను బాధ్యులనుగా పేర్కొంటూ రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ 10రోజుల్లోపు వివరణ కోరారు. వారిపై వచ్చిన అభియోగాలను అంగీకరిస్తున్నారా? లేదా? అని లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. గడువులోపు వివరణ ఇవ్వకపోతే వచ్చిన అభియోగాలపై ఉన్న ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తహసీల్దార్ వేణుగోపాలరావు ఉద్యోగ విమరణ చేసినప్పటికీ సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా అధికారికంగా ఆయనపై శాఖాపరమైన విచారణ మొదలుపెట్టాలని ప్రతిపాదిస్తామని ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

తాజాగా సీఎస్‌పురం పూర్వ తహసీల్దార్‌కు నోటీసులు

రెండు రోజుల క్రితం సీఎస్‌పురం పూర్వ తహసీల్దార్ మెర్సీకుమారి, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు నోటీసులు జారీ అయ్యాయి. 2016 నుంచి 2017 సెప్టెంబరు వరకు పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన తహసీల్దార్, 2018 జూన్ 30 వరకు పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన డిప్యూటీ తహసీల్దార్ ఇద్దరిపై వచ్చిన అభియోగాలపై వివరణ కోరారు. వారు పనిచేసిన సమయంలో ఉద్యోగులపై పర్యవేక్షణలోపం, విచ్చలవిడిగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. అప్పట్లో ఒక వీఆర్వో కూడా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వీటితోపాటు పలు అభియోగాలపై విచారణ ముగిసిన అనంతరం వారి నుంచి 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని, లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలా పలువురు పూర్వ తహసీల్దార్‌లకు ఇటీవల వరుసగా వస్తున్న తాఖీదులతో రెవెన్యూ ఉద్యోగుల్లో కలకలం మొదలైంది. తప్పుచేసిన వారు ఎప్పటికైనా తప్పించుకోలేరనే సంగతి ఈ ఘటనల ద్వారా రుజువవుతోంది. ఇంకా కొందరిపై విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.

మూడో విడత స్వామిత్వ సర్వే ప్రారంభం

(3వ పేజీ తరువాయి)

కంతాల్లో ఉన్న ఇళ్లు, దుకాణాలు, స్థలాలకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించారు. వచ్చే ఏడాది మార్చి ఆఖరు నాటికి గ్రామాల్లోని ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించి అందుకు అవసరమైన ప్రాపర్టీ కార్డులను జారీచేయనున్నారు. మూడో విడత సర్వే జరగనున్న గ్రామాల్లో కుటుంబాల వారీగా స్వామిత్వ సర్వే చేసేందుకు యజమానులకు నోటీసులు జారీచేయనున్నారు. ఆ మేరకు ఇల్లు, స్థలాలకు కొలతలు వేసి రికార్డుల్లో నమోదు చేస్తారు. ఆ కొలతల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరిచేయించుకునే అవకాశాన్ని యజమానులకు కల్పించారు. ఇప్పటివరకు గ్రామాల్లో ఉన్న ఆస్తులకు ఇంటి పన్నులు వంటివి చెల్లిస్తున్నా వాటిపై ఎలాంటి హక్కులు లేవు. ప్రస్తుతం జరుగుతున్న స్వామిత్వసర్వేలో ఆ ఆస్తులకు సంబంధించి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేస్తారు. అలా నమోదు చేయడం ద్వారా ఆ ఆస్తులను ఏదైనా అత్యవసరం ఉంటే బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు తీసుకునే అవకాశం ఉంటుంది. జిల్లాలో మూడో విడత సర్వేను సకాలంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు డీపీవో వెంకటేశ్వరరావు తెలిపారు.

చోరీ చేసిన బంగారాన్ని పట్టుకున్న పోలీసులు



కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ రామకోటయ్య

కొమరోలు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మహిళ వద్ద నుంచి చోరీ చేసిన 3 తులాల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని, ఇరువురిని అరెస్టు చేసినట్లు గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొమరోలు మండలంలోని గోనేపల్లె క్రాస్ రోడ్డులోని కడప - అమరావతి జాతీయ రహదారిలో గత నెల 11వ తేదీన గోనేపల్లి గ్రామానికి చెందిన ఏలూరి వెంకట సుబ్బమ్మ అనే మహిళ దగ్గర బంగారు తాళిబొట్టు, సరుడును గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. ఈ చోరీ ఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 3 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని గోనేపల్లి గ్రామానికి చెందిన ఏలూరు వెంకట సుబమ్మ భర్త చిన్న సుబ్బయ్య రోడ్డుపై తాను పండించిన బొప్పాయి, అరటి పండ్లను మంచంపై పెట్టుకొని అమ్ముకుంటున్నారు. బంగారు సరుడు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. ఈ మేరకు కడప జిల్లాకు చెందిన బుక్కే సతీష్ నాయక్, మూడే ఆంజనేయులు నాయక్‌లు ఇద్దరు రాయల్ ఎన్‌ఫీల్డ్‌లో వచ్చి ఆమె మెడలోని బంగారు చైన్‌ను లాక్కొని వెళ్లారు. ఈ మేరకు వెంకట సుబ్బమ్మ స్థానిక పోలీసులను ఆశ్రయించగా స్థానిక పోలీసుల విచారణలో బుక్కే సతీష్ నాయక్, మూడే ఆంజనేయులు నాయక్ ఒకే గ్రామానికి చెందిన వారు. వీరు ఈజీగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతోటి శ్రీశైలం వెళ్లి దొంగతనాలు చేసుకుందామని వెళుతుండగా మార్గమధ్యంలోని కొమరోలు మండలంలోని గోనెపల్లి సమీపంలో వెంకట సుబ్బమ్మ మెడలో నుంచి బంగారు సరుడు లాక్కెళ్ళారు. దీనిపై కొమరోలు ఎస్సై నాగరాజు విచారణ చేసి నిందితులను దాడి చేసి పట్టుకొని అరెస్టు చేసినట్లు బుధవారం గిద్దలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. అనంతరం వీరిని గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టారు.



సంక్షేమానికి వైకల్యం

● ఐదేళ్లుగా నిలిచిపోయిన పథకాలు ● ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు అందక దివ్యాంగుల ఇబ్బందులు
● కేంద్ర ప్రభుత్వ హెచ్‌డీసీ రుణాలు కూడా గగనమే ● నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ఒంగోలు నగరం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ పథకాలకు వైకల్యం ఏర్పడింది. ప్రభుత్వం వారి సంక్షేమం కోసం అమలుచేస్తున్న పలు పథకాలు వారికి అందకుండా పోతున్నాయి. ఐదేళ్లుగా దివ్యాంగులు పథకాలకు దూరంగా ఉంటున్నారు. కొన్ని పథకాలను గత ప్రభుత్వమే నిలిపివేయగా మరి కొన్నింటిని అమలు చేసేందుకు అధికారుల వద్ద దండిగా నిధులు ఉన్నా దివ్యాంగుల దరికి చేర్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు అందకపోవటంతో పాటు అధికారుల నిర్లక్ష్యం కారణంగా దుర్భర జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 3వ తేదీన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

ట్రై సైకిళ్ల తయారీకి రూ.40 లక్షల నిధులు సిద్ధం

జిల్లాలో దివ్యాంగులకు అవసరమైన మూడు చక్రాల వాహనాలు తయారీకి ప్రభుత్వం విడుదల చేసిన రూ.40 లక్షలు అధికారుల ఖాతాలో ఐదేళ్లుగా నిరుపయోగంగా పడి ఉన్నాయి. జిల్లా జాయింట్ కలెక్టర్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ సంయుక్త ఖాతాల్లో ఈ నిధులు ఐదేళ్లుగా అలాగే ఉన్నాయి. కానీ ఆ నిధులను ఖర్చు చేసి ట్రై సైకిళ్ల తయారు చేసి దివ్యాంగులకు పంపిణీ చేయటంలో అధికారులు విఫలమవుతూనే ఉన్నారు. జిల్లా కేంద్రం ఒంగోలులోని ప్రగతి భవనంలో దివ్యాంగులకు సంబంధించిన ట్రైనింగ్ అండ్ ప్రొడక్షన్ సెంటర్(టీసీపీసీ)లో ట్రై సైకిళ్ల తయారు చేసి రాష్ట్రంలోని ఆరు జిల్లాలకు వీటిని సరఫరా చేయాల్సి ఉంది. ఇందు కోసం ఐదేళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం రూ.80 లక్షలు విడుదల చేసింది. ఇందులో ఇప్పటి వరకు రూ.4 లక్షలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన రూ.40 లక్షలు అలాగే ఉంచారు. గత రెండేళ్లుగా ట్రై సైకిళ్ల తయారీని నిలిపివేశారు. జిల్లాలో వందలాది మంది శారీరక దివ్యాంగులు ట్రై సైకిళ్ల కోసం ఎదురుచూస్తూ ఉంటే అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే గ్రీ వెన్సుకు ట్రై సైకిళ్ల కోసం దివ్యాంగులు కాళ్లీడ్చుకుండా వస్తున్నారు. అయినా ఉన్న నిధులను ఖర్చు చేసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందించలేకపోతున్నారు. గతంలో తయారీ టెండర్ దక్కించుకున్న గుత్తేదారుడు పత్తా లేకుండా పోయారు. కొత్తగా టెండర్లు పిలిచి తిరిగి తయారీని ప్రారంభించటంలో అధికారులు విఫలమవుతున్నారు. ఫలితంగా నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు నిత్యం నరకయాతన అనుభవిస్తూనే ఉన్నారు.

దివ్యాంగులకు అమలు కాని ప్రత్యేక గ్రీవెన్సు నిర్వహణ

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా చివరి శుక్రవారం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్సు నిర్వహించాల్సి ఉంది. కానీ జిల్లాలో ఇది అమలు కావటం లేదు. నెలలో ఒక రోజు గ్రీవెన్సు నిర్వహించి అన్ని శాఖల అధికారులు హాజరై దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సి ఉంది. ఈ గ్రీవెన్సు నిర్వహణ బాధ్యతలను దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారులు చూడాల్సి ఉంది. కాని వారు పట్టించుకున్న పాపాన పోవటం లేదు.

నిరుపయోగంగా పరికరాలు..

జిల్లాలోని కొండపి, మార్కాపురం ప్రాంతాల్లో దివ్యాంగులకు పంపిణీ చేయాల్సిన అనేక పరికరాలు నిరుపయోగం పడి ఉంటున్నాయి. గతంలో ఎలిమ్‌కో సంస్థ వారు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దివ్యాంగులకు అవసరమైన పరికరాలను గుర్తించారు. ఆ జాబితాల ప్రకారం వాటిని జిల్లాకు పంపించారు. ఇందులో చెవిటి మిషన్లు, వీల్ ఛైర్లు, ట్రై సైకిళ్ల ఇతర పరికరాలు ఉన్నాయి. వీటిని ఆరు నెలలుగా గోడౌన్‌లలో దాచి ఉంచారు. కాని ఎలిమ్ కో గుర్తించిన లబ్దిదారులకు అందజేయకుండా ఆరు నెలలుగా కాలయాపన చేస్తున్నారు.

రుణాలు అందనంత దూరం

గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలోని దివ్యాంగులకు రుణాలను అందజేసేవారు. ఈ రుణాలతో దివ్యాంగులు సొంతంగా యూనిట్లను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేవారు. జాతీయ వికలాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్ ఎఫ్‌డీసీ) పథకం ద్వారా ఏటా జిల్లాలోని 100 మంది దివ్యాంగులకు ఈ రుణాలు మంజూరు అయ్యేవి. గత కొన్నేళ్లుగా జిల్లాలోని దివ్యాంగుల నుంచి ఈ రుణాల మంజూరు కోసం కనీసం దరఖాస్తులను కూడా ఆ శాఖ అధికారులు స్వీకరించటం లేదు.



సినారే చేతుల మీదగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకుంటున్న గాయత్రి (ఫైల్)

వైకల్యాన్ని జయించిన సంకల్పం

అంధకారాన్ని దాటి.. ఉపాధ్యాయునిగా.. రచయిత్రిగా రాణించిన గాయత్రి

● 100పైగా కవితలు, 60 కథలు రచన
● 670 పేజీలతో కూడిన దివ్యపథం తొలి నవల పూర్తి
● నేడు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆవిష్కరణ



పెంద్యాల గాయత్రి (ఫైల్)

సింగరాయకొండ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఆమె పుట్టుకతోనే పూర్తి అంధత్వంతో జన్మించింది. విధి చిన్నచూపుచూసిన ఎక్కడ నిరుత్సాహ పడలేదు. భగవంతుడు అన్యాయం చేసాడని నిందిస్తూ నిస్సహాయంగా కుర్చోలేదు. తల్లిదండ్రులు పోత్సాహంతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత విద్యను పూర్తిచేశారు. రేడియోలో ప్రసారమయ్యే కవితలు, కథలు వింటూ రచనల పట్ల ఆసక్తి, అనురక్తి పెంచుకుంది. ఇంటర్ దశలోనే కవితలు రాయడం ప్రారంభించారు. 2011 ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించారు. ఇప్పటి వరకు 100పైగా కవితలు, 60 కథలు రచించారు. దివ్యాంగులు అంటే.. అవయవలోపంతో బాధపడేవారా.. అవగాహనలోపంతో బాధపడేవారా అనే ఇతివృత్తం తీసుకొని 670 పేజీలతో కూడిన దివ్యపథం తొలి నవలను పూర్తిచేశారు. ఈ నవలను నేడు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రభుత్వం తరుపున నిర్వహిస్తున్న వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించనున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలు సమీపంలోని చెరువుకొమ్ముపాలెంలో పెంద్యాల సుబ్బారావు, శేషమ్మ దంపతులకు 1984 ఏడాదిలో గాయత్రి జన్మించింది. పుట్టుకతోనే పూర్తి అంధత్వంతో జన్మించింది. వ్యవసాయ కూలీలైన తల్లిదండ్రులు రోజువారీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఆడబిడ్డ అంధత్వంతో పుట్టిన కృంగి పోలేదు. ఆమెను పోత్సహిస్తూ విద్యబుద్దులు నేర్పించారు. టెలివిజన్ చూడటానికి అవకాశం లేనందున రేడియో ప్రసారాలను ఎక్కువుగా వింటూ రచనలు పట్ల మక్కువను పెంచుకుంది. ఇంటర్ చదివే సమయంలో ఆకాశవాణి విజయవాడలో యువవాణి విభాగంలో కవితా కదంబం అనే కార్యక్రమానికి అగ్గిపుల్లగోడు అనే శీర్షికన ఒక కవితను రాసి తన తమ్ముడు పేరున పోస్ట్‌చేశారు. ఆకవితను రేడియో ప్రసారంలో విని గాయత్రి ఎగిరి గంతులు వేసింది. అక్కడ నుంచి కథలు, కవితలు రాయడం ప్రారంభించారు. శతాధిక కవితలు, అర్థశతాధిక కథలు, తొమ్మిది నాటికలు, కథల సంపుటి, కథలు కనే కళ్ల (సినారే ట్రస్టువారి ప్రచురణ) రచించారు. ఆమె రచనలకు 2012లో ఉగాది పురస్కారం, 2014 నెల్లూరి వారి సత్యశ్రీ పురస్కారం, 2015లో తేజా ఆర్ట్స్ క్రియేషన్‌కస వారి రాష్ట్ర స్థాయి పురస్కారం, 2017అట జిల్లా ఉగాది పురస్కారం, 2020లో పెరసం నెల్లూరు వారి పెంచల నాయుడు పురస్కారం, 2022 జిల్లా స్థాయి గిడుగు రామ్మూర్తి పురస్కారం, 2025 డా. వాసా ప్రభావతి పురస్కారం, వివిధ రచన పోటీల్లో పలు బహుమతులను కైవసం చేసుకుంది.

ఒకేచోట పంచాయతీరాజ్ డివిజనల్ కార్యాలయాలు

● ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాటు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలకు సంబంధించిన డివిజనల్ పంచాయతీ కార్యాలయాలు ఒకేచోట ఉన్నాయి. ప్రస్తుత ప్రకాశం జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు ఉండగా ఆయా రెవెన్యూ డివిజన్లలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి కార్యాలయాలు అక్కడక్కడ ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా డివిజన్ల కార్యాలయాలన్ని కలిపి ఒకే ప్రాంగణంలో ఏర్పాటుచేసే విధంగా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల ద్వారా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. అయితే ఆయా కార్యక్రమాలను పర్యవేక్షించే డివిజనల్ స్థాయి అధికారులు తమ కార్యాలయాల ఏర్పాటులో ఎక్కడ ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీలు ఉంటే అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డివిజనల్ కార్యాలయలు ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను అదేశించడంతో తదనుగుణంగా చర్యలు తీసుకున్నారు. ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్ రూం వద్ద ఉన్న పాత జిల్లా పరిషత్ కార్యాలయంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం, డివిజనల్ పంచాయతీ కార్యాలయం, ఏపీడీలు, డీఎల్‌డీవోల కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 4వతేదీన రాష్ట్రవ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని పాత జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయా కార్యాలయాల ఏర్పాటుకు ఆయాశాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

టీటీసీ సర్టిఫికెట్లు సిద్ధం

ఒంగోలు విద్య,డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులైన విద్యార్థుల పాస్ సర్టిఫికెట్లు డీఈవో కార్యాయం పరీక్షల విభాగంలో సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎం.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్‌తో స్వయంగా ఒంగోలు డీఆర్‌ఆర్ఎం మునిసిపల్ హైస్కూలులోని పరీక్షల విభాగానికి వచ్చి తమ సర్టిఫికెట్లను తీసుకెళ్లాలని ఆయన కోరారు.

7న మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

ఒంగోలు విద్య, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఉపకార వేతన పరీక్ష నేషనల్ మీన్స్ కమ్ మెరిట్‌స్కాలర్‌షిప్ పరీక్ష ఈనెల 7వ తేదీన జరగనుంది. ఈ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. పరీక్షకు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 4002 మంది హాజరుకానున్నారు. గత ఏడాది ఈ పరీక్షకు 3300 మంది హాజరు కాగా ఈ ఏడాది 702 మంది అదనంగా హాజరవుతున్నాయి,. పరీక్ష ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు జరుగుతుంది. ఒంగోలు, కనిగిరి, మార్కాపురం రెవెన్యూ డివిజన్లలో 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. పరీక్ష 160మార్కులకు జరుగుతుండగా 80 మార్కులకు గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో, మరో 80 మార్కులకు ఇతర ప్రశ్నలుంటాయి. జిల్లాలో మొత్తం 200 మందిని ఉపకారవేతానికి ఎంపికచేస్తారు. 9నుంచి 12 తరగి వరకు ఏడాదికి రూ 12వేల చొప్పున నాలుగేళ్లపాటు ఈ ఉపకార వేతనాల మొత్తాలను విద్యార్థి బ్యాంకు అకౌంట్‌కు కేంద్ర ప్రభుత్వం నేరుగా జమ చేస్తుంది.

పాత కక్షలతో స్కూలు బస్సుకు నిప్పు

● తీవ్ర గాయాలతో డ్రైవర్ ఆస్పత్రి పాలు



గాయాలతో డ్రైవర్ నబీ

కంభం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కంభంలోని ఓ ప్రైవేటు స్కూలు బస్సు డ్రైవర్‌పై ఉన్న పాతకక్షల నేపథ్యంలో క్లీనర్ పెట్రోల్ పోసి నిప్పంటించడంతో బస్సు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలై కంభం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సపొందుతున్నాడు. ఈ ఘటన అర్థవీడు మండలం పాపినేనిపల్లిలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. పాపినేనిపల్లికి చెందిన నబీ, గోపాల్ కంభంలోని ఆల్ఫా హైస్కూల్ బస్సుకు పనిచేస్తున్నారు. నబీ డ్రైవర్‌గా, గోపాల్ క్లీనర్‌గా వెళ్తున్నారు. క్లీనర్ గోపాల్ నడవడిక సక్రమంగా లేదని డ్రైవర్ పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశాడు. బస్సులోని డీజిల్ అమ్ముకుంటున్నాడని మధ్యలో ప్యాసింజర్‌లను బస్సులో ఎక్కించుకుంటున్నాడని క్లీనర్ గోపాల్.. నబీపై యాజమాన్యానికి ఫిర్యాదు చేశాడు. ఇలా ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడంతో పాఠశాల యజమానులు.. క్లీనర్‌ను మరో బస్సుకు పంపారు. రోజూ సాయంత్రం వేళ కంభం నుంచి విద్యార్థులతో బయలుదేరే రెండు బస్సులు రాత్రివేళ పాపినేనేపల్లిలోనే ఉండి మరుసటి రోజు ఉదయం విద్యార్థులను ఎక్కించుకొని పాఠశాలకు చేరుకుంటాయి. ఈ క్రమంలో మంగళవారం ఉదయం డ్రైవర్ నబీ విద్యార్థులను ఎక్కించుకోవడానికి సిద్ధమవ్వగా బస్సు స్టార్ట్ కాలేదు. ఆ పక్కనే ఉన్న రెండో బస్సు క్లీనర్ గోపాల్‌ని పిలిచాడు. బస్సు లోపలకు క్లీనర్ గోపాల్ వెళ్లిన కొద్దిసేపటికి బస్సులో నుంచి మంటలు చెలరేగడం, డ్రైవర్ కాలిన గాయాలతో బస్సు నుంచి కిందపడి కేకలు వేయడం చకచకా జరిగిపోయాయి. ఈక్రమంలో క్లీనర్ గోపాల్ అక్కడి నుంచి పారిపోయాడు. మంటల్లో కాలిపోతున్న బస్సును గ్రామస్థులు ఆర్పుతూ కంభం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను ఆర్పి వేశారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయమై అర్థవీడు ఎస్సై శివనాంచారయ్య మాట్లాడుతూ డ్రైవర్ నబి ఫిర్యాదు మేరకు పెట్రోలు పోసి హత్యాయత్నం కింద క్లీనర్ గోపాల్‌పై కేసు నమోదు చేశామన్నారు.

ప్రభుత్వపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ రాజాబాబు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి మంగళవారం సాయంత్రం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయికి చేరకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తిగా ఉంటారని, అందువల్ల ఆయా పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కొండపి, మార్కాపురం, యైపాలెం నియోజకవర్గాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఐవీఆర్ఎస్ సర్వే చేసినప్పుడు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందడం లేదని ప్రభుత్వానికి సర్వేలు వస్తున్నాయని తెలిపారు. మండలస్థాయి అధికారులు వారంలో మూడు రోజులు ప్రజల్లో ఉండాలన్నారు. మండలస్థాయి అధికారులు సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సురక్షిత మంచినీరు మాసంగాప్రకటించడం జరిగిందని, ఈ నెల రోజులు జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో మునిసిపాలిటీల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. పైపులైన్లు, తాగునీటి పథకాల మరమ్మతులు చేపట్టి పూర్తి స్థాయిలో ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో డ్రగ్స్ గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఈనెల 5వతేదీన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పేరంట్స్- టీచర్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేషు, వివిధ శాఖల అధికారులుడాక్టర్ టి.వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, పద్మశ్రీ, విజయ ఉన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనకు షెడ్యూల్ విడుదల

ఒంగోలు విద్య, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనల షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు విడుదల చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈనెల 8లోపు పాఠశాలల్లో, 10వతేదీలోపు మండల స్థాయిలో, 12వతేదీ లోపు జిల్లా స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు పూర్తి కావాలి. ప్రతి జిల్లా నుంచి ఉత్తమమైన 11 ప్రదర్శితాలను రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఎంపిక చేయాలి. వీటి వివరాలను ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌కు పంపాలి. రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఎప్పుడు, ఎక్కడ నిర్వహించేది తేదీలు, వేదిక త్వరలో ప్రకటిస్తామనిఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎస్‌జీటీలకు బ్రిడ్జి కోర్సు తప్పనిసరి

● విద్యాశాఖ ఆదేశాలు జారీ

ఒంగోలు విద్య, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : బీఈడీ విద్యార్హతలతో సెకండరీ గ్రేడ్ టీచర్లుగా పాఠశాలల్లో నియమితులైన వారికి కొత్త చిక్కువచ్చి పడింది. వీరు తప్పనిసరిగా ఆరునెలల ప్రాథమిక విద్య బ్రిడ్జికోర్సు పూర్తిచేయాలని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈమేరకు ఎపీ ఓపెన్ స్కూలు సొసైటీ డైరెక్టర్ నరసింహరావు ఉత్తర్వులు జారీ చేశారు. 2018-23 మధ్యకాలంలో బీఈడీ విద్యార్హతలతో సెకండరీ గ్రేడ్ టీచర్లుగా నియమితులైన వారు ఆరు నెలల ప్రాథమిక విద్యా బ్రిడ్జి కోర్సు తప్పనిసరిగా పూర్తిచేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు. దీనికోసం ఈనెల 25లోపు నేషనల్ ఇనిస్టిట్యూట ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆదేశించారు. డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ విద్యార్హతలు ఉన్నవారు మాత్రమే ఎస్‌జీటీ పోస్టులకు అర్హులని 2024లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. బీఈడీ విద్యార్హతలు ఉన్నవారు మాత్రం స్కూలు అసిస్టెంట్ పోస్టులకు మాత్రమే పరిమితం కావాలని ఆ ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే బీఈడీ విద్యార్హతలతో ఎస్‌జీటీలుగా పనిచేస్తున్నారు. బ్రిడ్జి కోర్సు పూర్తి చేయాలని ఎన్‌సీటీఈ ఆదేశాలు జారీ చేశారు. బీఈడీ అర్హతలన్ని ఎస్‌జీటీలు ఈ బ్రిడ్జి కోర్సు పూర్తి చేయడం తప్పనిసరి.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	135, 144, 155
చికెన్ విత్ స్కిన్(కిలో)	260.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	270.00

బీజేపీ మోర్చాల అధ్యక్షులు నియామకం



కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా నియామకపత్రాన్ని అందుకుంటున్న వాసు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీకి చెందిన పలు మోర్చాల జిల్లా అధ్యక్షులను నియమిస్తూ ఆ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఒంగోలులోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసులు వారికి నియామకపత్రాలను అందజేశారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా దండు శ్రీనివాసరావు, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా తీగల సత్యవతి, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా కాపూరి వాసు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పి.లక్ష్మణ్, యువమోర్చా అధ్యక్షుడుగా సింగోతు రాజేష్‌వర్మ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులకు నియామకపత్రాలను అందజేసి అభినందించారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేలా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పీవీ. శివారెడ్డి, కృష్ణారెడ్డి, అమరసింహం, బొద్దులూరి ఆంజనేయులు, రాయపాటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులను విభజించాలి

మద్దిపాడు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): రేషన్ షాపులను విభజించటం ద్వారా మరింత మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకటరమణ తెలిపారు. మంగళవారం మద్దిపాడులో ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల్లో బినామీలను తొలగించాలన్నారు. పెద్ద గ్రామాల్లో రేషన్‌షాపులను విభజించి నిరుద్యోగులకు కేటాయించాలని కోరారు.

పెంచలయ్యను హత్య చేసిన వారిని శిక్షించాలి



ఉప్పుగుండూరులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నెల్లూరుకు ఆర్‌డీటీ కాలనీకి చెందిన సీపీఎం నాయకుడు, కళాకారుడు పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి తూబాటి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఉప్పుగుండూరులో మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పెంచలయ్యను గంజాయి ముఠా దారుణంగా అంతమొదించడం దారుణమన్నారు. హత్యకు పాల్పడిన వారిని ప్రభుత్వం శిక్షించాలని చెప్పారు. అనంతరం పెంచలయ్య మృతికి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో తెలగతోటి శామ్యూల్, జి.బసవపున్నయ్య, వెంకటేశ్వర్లు, ఎలీషా, మాదాసు నాగేశ్వరరావు, యు.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: నెల్లూరులో పెంచలయ్య హత్యకు కారకులను వెంటనే శిక్షించాలని సీపీఎం నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, కనపర్తి సుబ్బారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం మద్దిపాడులో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో కాకుమాను సుబ్బారావు, ఉబ్బా వెంకటేశ్వర్లు, కాసిం, విక్రం, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్, అన్న క్యాంటీన్‌లలో తనిఖీలు

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆర్టీసీ బస్టాండ్, అన్న క్యాంటీన్‌లలో మంగళవారం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. బస్టాండ్‌లోని పరిసరాలను పరిశీలించారు. అనంతరం కూల్ డ్రింక్స్ షాపులో వాటర్ బాటిళ్లు, శీతల పానియాలను తనిఖీ చేశారు. ప్రయాణికులకు గరిష్ట ధరల కంటే ఎక్కువకు అమ్మకాలు చేయరాదని సూచించారు. అనంతరం అన్న క్యాంటీన్‌కు వెళ్లి అక్కడ ఆహార పదార్థాలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంట మార్కాపురం తహసీల్దార్ కె.చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

వరి, మొక్కజొన్న పంటల పరిశీలన

తర్లుపాడు, డిసెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపల్లిలో రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న పంటలను ఏడీఏ బాలాజీ నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా మెట్ట వరిసాగులో ఒక దుప్పకు 22 నుంచి 24 పిలకలు ఉన్నట్లు గుర్తించారు. ఒక కంకిని లెక్కించి 220 గింజలు ఉన్నట్లు తేల్చారు. ప్రస్తుతం వరి కొత దశలో ఉందని, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మొక్కజొన్న పంటలను పరిశీలించి, రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మొక్కజొన్న సాగుచేసే రైతులు కంపెనీల నుంచి అగ్రిమెంట్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జ్యోత్స్నాదేవి, ఏఈవో దేవేంద్రగౌడ్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల తనిఖీ

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రవాణశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని స్కూల్ బస్సులను తనిఖీ చేసినట్లు ఎంవీఐ మాధవరావు తెలిపారు. మొత్తం 21 బస్సులను తనిఖీ చేసి మూడు బస్సులకు ఎఫ్‌డీఎస్ఎస్ లేని కారణంగా నోటీసులు అందించినట్లు తెలిపారు. 10 రోజుల గడువు అనంతరం పునరుద్ధరించుకోకుంటే బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రవాణశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

లారీ బోల్తా.. ఇరువురికి గాయాలు

కొమరోలు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అల్లీనగరం గ్రామ సమీపంలో అదుపుతప్పి లారీ బోల్తా పడింది. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కడప నుంచి గుంటూరుకు ఐరన్ లోడుతో వెళుతున్న లారీ ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్, క్లీనర్‌లకు గాయాలు కావడంతో గిద్దలూరు వైద్యశాలకు తరలించారు. సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

పొదిలి నగరవనాన్ని పరిశీలించిన డీఎఫ్‌వో

కొనకనమిట్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చినారికట్ల జంక్షన్ సమీపంలో గల పొదిలి నగర వనాన్ని డీఎఫ్‌వో కె.వినోద్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనకనమిట్ల మండలం, తర్లుపాడు మండలంలో గల నగర వనాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నగరవనాల్లో ఉన్న సౌకర్యాలను మెరుగుపరిచి రహదారి వెంట వెళ్లే వారిని, వనాలకు వచ్చే వారిని ఆకర్షించే విధంగా మరికొన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వాటిలో పెద్దవారు ఊగేందుకు ఊయలలు, చిన్నపిల్లల కోసం ఆటవస్తువులతో పాటు సందర్శకుల కోసం క్యాంటీన్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నగరవనాల ముందు భాగంలో నూతనంగా ముఖద్వారాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ఒక్కో నగరవనానికి రూ.50 లక్షల నుంచి రూ.60లక్షలు ఖర్చు చేయనున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న నిధులు చాలవని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో బాలునాయక్ పాల్గొన్నారు.

13న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

కంభం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కంభం మండలం తురిమెళ్ల గ్రామంలో శ్రీఈశ్వరమ్మ ఆరాధన పండుగ సందర్భంగా ఈనెల 13వ తేదీ రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు న్యూ కేటగిరీ సైజు బండలాగుడు పందెంలో గెలుపొందిన ఎడ్లజతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.10వేలు, ఐదవ బహుమతి రూ.5వేలు ఇవ్వనున్నట్లు వివరించారు. పోటీల్లో పాల్గొనే ఎడ్ల యజమానులు ఈనెల 13వ తేదీలోపు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించాలని, పూర్తి వివరాలకు 9866710054 సెల్ నెంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.

పేర్నమిట్టలో వాగు పోరంబోకు ఆక్రమణ

- రెవెన్యూ సిబ్బంది పరిశీలన
- 4.62 ఎకరాలు ఉన్నట్లు గుర్తింపు



ఆక్రమణకు గురైన భూమిని పరిశీలిస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది

సంతనూతలపాడు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట కొండకు దిగువున ఉన్న కర్నూల్‌రోడ్డుకు సమీపంలో ఆక్రమణకు గురైన చానల్ వాగు పోరంబోకు భూమిని మంగళవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మీనారాయణరెడ్డి, మండల సర్వేయరు రాజేష్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆక్రమణలపై ఆరా తీశారు. ఈ చానల్ వాగుపోరంబోకు భూమిని ప్రైవేట్ వ్యక్తులు కొందరు ఆక్రమించి పలు గృహాలు, దుకాణాలను నిర్మించుకున్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వేనెంబరు 215ఎ/1ఎలో 4-56 ఎకరాలు, 215ఎ/1బిలో 6సెంట్లు భూమి ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆక్రమణలను తొలగించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్, ఎండోమెంట్ అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. కాగా ఈ భూమి ప్రస్తుతం కోట్లరూపాయలు పలుకుతోంది. దీంతో రూ.లక్షలు వెచ్చించి కొందరు గృహాలను నిర్మించుకున్నవారు, ప్రస్తుతం నిర్మించుకుంటున్న వారు అయోమయం పరిస్థితిలో పడ్డారు. రానున్న రోజుల్లో ఒంగోలు, కర్నూల్ రోడ్డును విస్తరణ చేసే అవకాశం కూడా ఉండటంతో ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకునే దిశగా సమాయత్తం అవుతున్నారు.

పంటల సాగును ప్రభుత్వమే ప్రకటించాలి

- సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న రంగారావు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రైతులకు లాభాలు తెచ్చిపెట్టే పంటలను ప్రభుత్వమే ప్రకటించాలని సంయుక్త కిసాన్‌మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు, గిట్టుబాటు ధరలు, రైతులు నగదు ఎలా చెల్లిస్తారో ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌లో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఏ పంటలు సాగు చేయాలో అర్థం కాక అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దేశంలో రైతుల ప్రయోజనాలపై కానీ, పంటల గిట్టుబాటు ధరలపై ముందస్తు ప్రణాళికలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలో మిరపసాగుకు ఎకరాకు రూ.2లక్షల మేర పెట్టుబడులు పెట్టి వరుస తుఫాన్‌లతో తీవ్రంగా నష్టపోతే ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు పరిహారం ప్రకటించడం దారుణంగా ఉందన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వ డ్డె హనుమారెడ్డి మాట్లాడుతూ గీ రెండేళ్ళ నుంచి శనగ పంటను కొనుగోలు చేసేవారు లేక కోల్డ్‌స్టోరేజీల్లో పంట నిల్వలు పేరుకొని ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే శనగలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ పొగాకు కొనుగోళ్ళు ప్రారంభమై ఏడున్నర నెలలు పాటు సాగినా గిట్టుబాటు ధరలు లభించలేదన్నారు. రైతులు పెట్టుబడులు కూడా రాక తీవ్రంగా నష్టపోయారన్నారు. అందువల్ల ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చుంచు శేషయ్య, సాగర్, బి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్

ఒంగోలు నగర పరిధిలో ఉన్న కల్వరీ టెంపుల్‌లో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్, కల్వరీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, టీడీపీ నాయకులు హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసు సందేశం అందించారు. - ఒంగోలు (ఆంధ్రజ్యోతి)



కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల, కల్వరీ సతీష్‌కుమార్

మిర్చికి నల్లి.. బొప్పాయికి వైరస్

పంటలపై తెగుళ్ల దాడి

ఆందోళన చెందుతున్న రైతులు



త్రిపురాంతకంలో పెరుగుదల లేని బొప్పాయి చెట్లు

త్రిపురాంతకం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అనుకూల, అననుకూల వాతావరణం మధ్య రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. కష్టనష్టాలను తట్టుకుని సాగు చేసిన పంటలను కాపాడుకుందామనుకుంటే తెగుళ్ల బెడదతో నష్టపోతున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పలు పంటలలో ఇప్పుడు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వర్షాల కారణంగా ఇటీవల ఉద్యానపంటలు చాలావరకు దెబ్బతిన్నాయి. గత ఏడాది ఎదుర్కొన్న పరిస్థితుల దృష్ట్యా మిర్చి సాగుకు కొందరు రైతులు వెనుకడుగు వేసినా.. అనుకూల వాతావరణం కనిపించటంతో మళ్లీ ఎప్పటిలాగానే సాగు చేశారు. కానీ ఇప్పుడు అదే మిర్చి పంటకు నల్లి దెబ్బతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొంథా తుఫాన్ తరువాత మిర్చి కొంత మేర ఆశాజనకంగా ఉండడంతో పెట్టుబడులు పెంచి సాగులో ఆసక్తి కనబరిచిన రైతుకు కొద్దిరోజులుగా నల్లి నిద్రలేకుండా చేస్తోంది.

చేలో నీటి నిల్వ పెరిగితే సమస్యే

మరోవైపు గతంకన్నా ఎక్కువగా దాదాపు 3 వేల ఎకరాల్లో నియోజకవర్గంలో బొప్పాయి సాగు చేశారు. బొప్పాయి నాటిన దగ్గర నుంచి వర్షాల కారణంగా ఎర్రగా మారిన మొక్కలు, వైరస్ బారిన పడి మొక్కలు పలు ప్రాంతాల్లో కనిపిస్తున్నాయి. దాదాపు 50శాతం బొప్పాయి దెబ్బతిన్నట్లేనని రైతులు చెబుతున్నారు. మిగిలిన తోటల్లో కూడా ఇప్పుడు మళ్లీ తుఫాన్లు వచ్చినా నీటి నిల్వ పెరిగినా వైరస్‌తో పాటు ఇతర సమస్యలు వస్తాయనే ఆందోళన చెందుతున్నారు.

వరి రైతులకు కునుకు కరువు..

త్రిపురాంతకం మండలంలో వరి సాగు చేసిన రైతులు ప్రస్తుతం చాలాచోట్ల కోత దశకు పంట రావటంతో దిత్వా తుఫాన్ ప్రకటన వచ్చినప్పటి నుంచి కంటి మీద కునుకు లేకుండా ఆందోళనతో ఉన్నారు. కొందరైతే వర్షం కురిసిన తరువాత మిషన్‌లు దిగేందుకు పొలంలో కుదరకపోతే కూలీల ఖర్చు అధికమవుతుందని కోత పనులు ప్రారంభించారు. కానీ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి కోత వాయిదా వేయాలని అధికారులు రైతులను చైతన్యపరిచి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇలా అన్ని పరిస్థితులకు తట్టుకుంటున్నప్పటికీ ఏదో ఒక రూపంలో నష్టం కాచుకొని ఉన్నట్టు వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

మార్కాపురం జిల్లాను అభివృద్ధి చేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించాలి

పశ్చిమ ప్రకాశం విద్యావంతులు, మేధావుల వేదిక డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న మల్లిక్

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నూతనంగా ఏర్పడబోయే మార్కాపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని పశ్చిమ ప్రకాశ విద్యావంతులు, మేధావుల వేదిక డిమాండ్ చేసింది. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో వేదిక నాయకులు మాట్లాడారు. మార్కాపురం జిల్లాను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని రెండు ప్రాంతాలను విడదీసి రెండు జిల్లాలు చేస్తున్నందున సమతూకం పాటించాలన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మార్కాపురం జిల్లాకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవని చెప్పారు. ప్రకాశం జిల్లాలో అన్ని వనరులు ఉన్నాయన్నారు. దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురంలో కలపడమే ఉత్తమమని తీర్మానించారు. అప్పుడే రెండు ప్రాంతాలకు న్యాయం చేసినట్లవుతుందని అన్నారు. అంతేకాక త్వరలో ఏర్పడబోయే ఈ జిల్లాకు ఎలాంటి పేర్లు అవసరం లేదని చారిత్రక ప్రసిద్ధి చెందిన మార్కాపురం పేరు పెట్టడమే సరైన నిర్ణయమన్నారు. సమావేశంలో వేదిక కార్యవర్గ సభ్యులు ఈదా చెన్నయ్య, ఓరుగంటి మల్లిక్, ఎ.వీరారెడ్డి, దేవిరెడ్డి నాగేంద్రుడు, మీనిగ ప్రసాద్, సీపీఐ నాయకులు అందె నాసరయ్య పాల్గొన్నారు.

పశువుల్లో ముద్ద చర్మ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

10 కిలోమీటర్ల పరిధిలోని సంతలు మూసివేయాలి

పశు సంవర్థక శాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు

అమరావతి, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి): పాడి పశువుల్లో ముద్ద చర్మ వ్యాధి (లంపీ స్కిన్ డిసీజ్) అంటువ్యాధిగా వ్యాపిస్తోంది. దోమలు, ఈగలు, ఇతర కీలకాల ద్వారా వ్యాప్తి చెందే ముద్ద చర్మ వ్యాధి పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖ హెచ్చరించింది. వ్యాధి సంక్రమించిన 2-3 రోజులు జ్వరంతో ప్రారంభమై, శరీరంపై కణుతులు, కణజాలం ఏర్పడి, పశువుల కండరాలపై ప్రభావం చూపుతాయి. వ్యాధి సోకిన 2-3 వారాల్లో కోలుకున్నా.. కొన్ని వారాల పాటు పాల ఉత్పత్తి తగ్గుతుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో మరణాల రేటు 5%లోపే ఉన్నా.. దూడలపై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా దేశవాళి రకం పశువుల కన్నా.. సంకర జాతి పశువుల్లో వ్యాధి తీవ్రత అధికంగా ఉంటుంది. పాడి పశువుల్లో ముద్ద చర్మవ్యాధి లక్షణాలు కనిపించగానే సమీప పశువైద్యశాలకు తీసుకెళ్లి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలి. 3నెలలపైన వయస్సున్న పశువులకు తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. పశు సంవర్ధకశాఖ ఉచితంగా టీకాలు వేస్తోంది. నెల తర్వాత తప్పకుండా బూస్టర్ డోస్, తదుపరి ఏడాదిలో మరోసారి పశువులు ఈ టీకా వేయించాలని పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

వ్యాధి బారినపడితే..

అనారోగ్యంతో ఉన్న పశువులను దూరంగా ఉంచాలి. వ్యాధి ప్రభావిత గ్రామాలకు, పశుసంరక్షణ కేంద్రాలకు వీటిని తీసుకెళకూడదని ఆయన సూచించారు. మేత, గడ్డి, నీరు విడిగా పెట్టాలని, వ్యాధి ప్రబలిన ప్రాంతాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో పశువుల సంతలను మూసి వేయాలని స్పష్టం చేశారు.

కామేపల్లి జడ్పీస్కూల్ విద్యార్థుల ప్రతిభ

కామేపల్లి (కొండపి), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సత్యసాయి జిల్లా చిగిచెర్లలో నిర్వహించిన జూడో రాష్ట్రస్థాయి పోటీల్లో కామేపల్లి జడ్పీస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. పలు మెడల్స్ సాధించారు. అండర్-14 బాలుర విభాగం (25 కేజీల కేటగిరీ)లో కొత్తపల్లి నిఖిల్, బాలికల విభాగం (23 కేజీ కేటగిరీ)లో కట్టా వెంకట గంగాభవాని, అండర్-19 బాలుర విభాగం (50 కేజీల కేటగిరీ)లో పల్లపు అభిలాష్ సిల్వర్ మెడల్స్ సాధించారు. పత్తి వంశీ (90కేజీల కేటగిరీలో), ముప్పూరి శ్రీవర్షిణి (52 కేజీ కేటగిరీలో) బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు స్కూల్ హెచ్ఎం అనూరాధ, పీడీ నర్రా కోటేశ్వరరావు తెలిపారు. కాకినాడలోని డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 పోటీల్లో స్కూల్‌కు చెందిన కళ్లగుంట బాలచరణ్ (66కేజీల కేటగిరీలో) బ్రాంజ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. ఈసందర్భంగా విజేతలను వారు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



పూజిత

చీమకుర్తి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు చీమకుర్తి మండలం బండ్లమూడి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ఎ.పూజిత ఎంపికయ్యారు. చిత్తూరు జిల్లాలో జరిగిన అండర్-14 విభాగం పోటీలలో ఆమె ఉత్తమ ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు హాజరుకానున్నారు. జనవరిలో రాజస్థాన్‌లో జరిగే పోటీలలో పాల్గొననున్న పూజితను హెచ్ఎం భాస్కరశాస్త్రి, పీడీ మాలకొండయ్యలు మంగళవారం స్థానిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు.

నేడు మండల అత్యవసర సమావేశం

నాగులుప్పలపాడు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తేళ్ల రవికుమార్ మంగళవారం తెలిపారు. ఉదయం 10గంటలకు అమ్మనబ్రోలు-1,2, చీర్వానుప్పలపాడు, చదలవాడ, ఈదుమూడి, బి.నిడమానూరు, కనపర్తి-1,2 కండ్లగుంట, కొత్తకోట, అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ఎం.ముప్పాళ్ల, మాచవరం, మద్దిరాలపాడు, నాగులుప్పలపాడు, పోతవరం, రాపర్ల, తిమ్మసముద్రం-1,2, ఉప్పుగుండూరు-1,2 సచివాలయాల సిబ్బందికి జరుగుతుందన్నారు. సమావేశానికి పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పక హాజరుకావాలని చెప్పారు. గైర్హాజరైన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం హాజరైన సచివాలయ సిబ్బంది సాయంత్రం రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

మద్దిపాడు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఏడుగుండ్లపాడు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై వెంకటసైదులు మంగళవారం తెలిపారు. త్రోవగుంటకు చెందిన అన్నవరపు కిరణ్ స్థానిక మద్యంషాపులో పనిచేస్తాడని, అయితే అతను మద్యానికి బానిసై ఇటీవల అనారోగ్యం పాలయ్యాడన్నారు. గడిచిన ఆదివారం మధ్యాహ్నం నుంచి అతను కనిపించటం లేదని, మంగళవారం ఉదయం స్థానికులు ఇచ్చిన సమాచారంతో పరిశీలించగా అతని మృతదేహం ఏడుగుండ్లపాడు చెరువులో కనిపించిందన్నారు. పోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించామని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

పశువైద్య శిబిరానికి విశేష స్పందన



మందులను పంపిణీ చేస్తున్న వైద్యాధికారి మణిశేఖర్

మర్రిపూడి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నిర్మమాపురంలో మంగళవారం రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి మంచికల మణిశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంపద మూలాధారమన్నారు. పశుపోషణలో మెలకువలు పాటించాలని సూచించారు. పశువుల సంరక్షణకోసం ప్రభుత్వం గోకులం షెడ్లను మంజూరు చేస్తుందన్నారు. అధిక పాలదిగుబడి కోసం సబ్సిడీపై దాణాను ఇస్తున్నదని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు తాపించారు. చూడు పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ మండల కోఆర్డినేటర్ విజయ భాస్కర్, నీలం రవికుమార్, గోపాలమిత్ర పోతురాజు, పోకల తిరుపతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, వై.రంగారెడ్డి పాల్గొన్నారు.

రేపటి నుంచి భాగవత సప్తాహం

ఒంగోలు కల్చరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పద్య సారస్వత పరిషత్ ప్రకాశం ఆధ్వర్యంలో భాగవత సప్తాహ కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభం అవుతుందని జిల్లా అధ్యక్షుడు మాగంటి శ్రీరామమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభం కావాల్సిన ఈ సప్తాహ కార్యక్రమం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గురువారానికి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. వారంరోజులు సప్తాహ కార్యక్రమం ఉంటుందని, ప్రతిరోజు సాయంత్రం 7 గంటలకు ఒంగోలు నగరం వీఐపీరోడ్‌లోని పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సప్తాహ ప్రవచనం జరుగుతుందన్నారు. తొలిరోజైన గురువారం తనతో పాటు పరిషత్ జాతీయ అధ్యక్షుడు చదలవాడ లక్ష్మీ నరసింహారావు భాగవత ప్రవచనం చేస్తారని, మిగిలిన రోజులలో పరిషత్ కార్యావర్గ సభ్యులు ప్రవచనకర్తలుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కనుక సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు, ఆధ్యాత్మికవేత్తలు ఈ మార్పును గమనించి పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

లేబర్ కోడ్‌లను ఉపసంహరించాలి



మాట్లాడుతున్న రమాదేవి

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ, కార్మిక, కర్షకుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు రూపొందించిన లేబర్‌కోడ్‌లను ఉపసంహరించేంత వరకు ఉద్యమం చేపట్టాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్యభవన్‌లో మంగళవారం జరిగిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడంతో కార్మికుల హక్కులను పూర్తిగా హరించే విధంగా ఉన్నాయన్నారు. దీనివల్ల కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు భద్రత లేకుండాపోతుందని విమర్శించారు. కార్మికులను, కార్మివర్గాలను సంఘటితం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పూనటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్‌కే.మాబు, జీవీ.కొండారెడ్డి, ఎస్‌డీ.హనీఫ్, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం.రమేష్, డి.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

మార్కాపురం రూరల్, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేమలకోట వద్ద మార్కాపురం-కంభం రోడ్డుపై ఆగి ఉన్న కారును ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కంభం మండలం కాకర్ల నుంచి మార్కాపురం వస్తుండగా కారు టైరు పంక్చర్ అయ్యింది. దీంతో రోడ్డు పక్కన కారు ఆపి టైరు మార్చుకుంటున్నారు. కంభం నుంచి మార్కాపురం వస్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి కారును ఢీకొట్టింది. దీంతో కారు వెనుక భాగం డ్యామేజి అయింది. ఆ సమయంలో కారులో ఉన్న మహిళకు చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయి.

గుంతలో ఇరుక్కుపోయిన ఆర్టీసీ బస్సు

- ఇబ్బందిపడిన ప్రయాణికులు

కంభం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కంభం నుంచి అర్ధవీడు మండలం బొమ్మిలింగం వెళ్తున్న ఆర్టీసీ బస్సు కాకర్ల గ్రామ సమీపంలో రోడ్డు పక్కన గుంతలో దిగబడిపోయింది. దీంతో బస్సు కొద్దిగా ఒరిగిన సంఘటన మంగళవా రం చోటుచేసుకుంది. బస్సులో నిండుగా ఉన్న ప్రయాణికులు ఈ హఠాత్ పరిణామంతో భయాందోళన చెందారు. డ్రైవర్ సమయస్ఫూర్తితో వెంటనే నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. లేకుంటే బస్సు కాకర్ల డ్యామ్ నుంచి గండిపడి వచ్చిన నీటిగుంటలో పడే ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు. అటు వైపు మరో వాహనం ఆలస్యంగా రావడంతో ప్రయాణికులు గమ్యస్థానాలు చేరుకునేందుకు చాలా ఇబ్బందులు పడ్డారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొమరోలు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాటిచెర్ల సబ్ స్టేషన్ పరిధిలోని అక్కపల్లి, పొట్టిపల్లి గ్రామాల్లో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఆర్‌డీఎస్ఎస్ కొత్త లైన్లు వేస్తున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పెద్దయాచవరం సబ్‌స్టేషన్ పరిధిలో...

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దయాచవరం సబ్ స్టేషన్ పరిధిలోగల మొద్దులపల్లి 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ ఏఈ నాగేంద్ర రెడ్డి తెలిపారు. వ్యవసాయ ఫీడర్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 11.00 గంటల వరకు 9 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు. రైతులు విద్యుత్ సరఫరాలో మార్పులకు అనుగుణంగా మోటార్లు వాడుకోవాలని పేర్కొన్నారు.

రేపు దత్త జయంతి వేడుకలు

బేస్తవారపేట, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : బేస్తవారపేట నెహ్రూబజార్ లోని శ్రీ సాయి నిలయంలో ఈనెల 4వ తేదీన దత్త జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు శర్మ స్వామి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో ప్రారంభమై సాయంత్రం గ్రామోత్సవం జరుగుతుందని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

5న పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

రాచర్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను ఈ నెల 5వ తేదీ నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి-2, బంగారు బాల్యం జిల్లా నోడల్ అధికారి గిరిధర శర్మ చెప్పారు. మీటింగ్ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కొన్ని ముఖ్య అంశాలు పాటించాలని తెలిపారు. శుక్రవారం మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని, వేరుశనగ బెల్లం చిక్కీలు ఇవ్వాలని మీటింగ్‌లో పాల్గొనే వారి సంఖ్యను ముందే అంచనా వేసి ఏజెన్సీకి తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

13న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

కంభం, డిసెబరు 2 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం తురిమెళ్ల గ్రామంలో శ్రీ ఈశ్వరమ్మ ఆరాధన పండుగ సందర్భంగా ఈనెల 13వ తేదీ రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు న్యూ కేటగిరీ సైజు బండలాగుడు పందెంలో గెలుపొందిన ఎడ్లజతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20వేలు, నాల్గవ బహుమతి రూ.10వేలు, ఐదవ బహుమతి రూ.5వేలు ఇవ్వనున్నట్లు వివరించారు. పోటీల్లో పాల్గొనే ఎడ్ల యజమానులు ఈనెల 13వ తేదీలోపు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించాలని, వివరాలకు 9866710054 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

శుభ్రంగా ఉంచాలి

గిద్దలూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొంగళవీడు పంచాయతీలో రోడ్లను, కాలువలను ఎంపీడీవో సీతారామయ్య పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్లు, కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, సేకరించిన చెత్తను దూరంగా వేయాలని, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని శానిటేషన్ సిబ్బందికి ఆయన సూచించారు.

పొదిలి నగర వనాన్ని పరిశీలించిన డీఎఫ్‌వో

కొనకనమిట్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చినారికట్ల జంక్షన్ సమీపంలో గల పొదిలి నగర వనాన్ని డీఎఫ్‌వో కె.వినోద్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనకనమిట్ల మండలం, తర్లుపాడు మండలంలో గల నగర వనాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నగరవనాల్లో ఉన్న సౌకర్యాలను మెరుగుపరిచి రహదారి వెంట వెళ్లే వారిని, వనాలకు వచ్చే వారిని ఆకర్షించే విధంగా మరికొన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వాటిలో పెద్దవారు ఊగేందుకు ఊయలలు, చిన్నపిల్లల కోసం ఆటవస్తువులతో పాటు సందర్శకుల కోసం క్యాంటీన్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నగరవనాల ముందు భాగంలో నూతనంగా ముఖద్వారాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ఒక్కో నగరవనానికి రూ.50 లక్షల నుంచి రూ.60లక్షలు ఖర్చు చేయనున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న నిధులు చాలవని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఆర్‌వో బాలునాయక్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మిర్చికి నల్లి.. బొప్పాయికి వైరస్

పంటలపై తెగుళ్ల దాడి

ఆందోళన చెందుతున్న రైతులు

త్రిపురాంతకం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అనుకూల, అననుకూల వాతావరణం మధ్య రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. కష్టనష్టాలను తట్టుకుని సాగు చేసిన పంటలను కాపాడుకుందామనుకుంటే తెగుళ్ల బెడదతో నష్టపోతున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పలు పంటలలో ఇప్పుడు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వర్షాల కారణంగా ఇటీవల ఉద్యాన పంటలు చాలావరకు దెబ్బతిన్నాయి. గత ఏడాది ఎదుర్కొన్న పరిస్థితుల దృష్ట్యా మిర్చి సాగుకు కొందరు రైతులు వెనుకడుగు వేసినా.. అనుకూల వాతావరణం కనిపించటంతో మళ్లీ ఎప్పటిలాగానే సాగు చేశారు. కానీ ఇప్పుడు అదే మిర్చి పంటకు నల్లి దెబ్బతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొంథా తుఫాన్ తరువాత మిర్చి కొంత మేర ఆశాజనకంగా ఉండడంతో ఎరువులు, పురుగుమందులు పెట్టుబడులు పెంచి సాగులో ఆసక్తి కనబరిచిన రైతుకు కొద్దిరోజులుగా నల్లి నిద్రలేకుండా చేస్తోంది.

చేలో నీటి నిల్వ పెరిగితే సమస్యే

మరోవైపు గతంకన్నా ఎక్కువగా దాదాపు 3 వేల ఎకరాల్లో నియోజకవర్గంలో బొప్పాయి సాగు చేశారు. బొప్పాయి నాటిన దగ్గర నుంచి వర్షాల కారణంగా ఎర్రగా మారిన మొక్కలు, వైరస్ బారిన పడి మొక్కలు పలు ప్రాంతాల్లో కనిపిస్తున్నాయి. దాదాపు 50శాతం బొప్పాయి దెబ్బతిన్నట్టేనని రైతులు చెబుతున్నారు. మిగిలిన తోటల్లో కూడా ఇప్పుడు మళ్లీ తుఫాన్లు వచ్చినా నీటి నిల్వ పెరిగినా వైరస్‌తో పాటు ఇతర సమస్యలు వస్తాయనే ఆందోళన చెందుతున్నారు.

వరి రైతులకు కంటి మీద కునుకు కరువు

త్రిపురాంతకం మండలంలో వరి సాగు చేసిన రైతులు ప్రస్తుతం చాలా చోట్ల కోత దశకు పంట రావటంతో దిత్వా తుఫాన్ ప్రకటన వచ్చినప్పటి నుంచి కంటి మీద కునుకు లేకుండా ఆందోళనతో ఉన్నారు. కొందరైతే వర్షం కురిసిన తరువాత మిషన్‌లు దిగేందుకు పొలంలో కుదరకపోతే కూలీల ఖర్చు అధికమవుతుందని కోత పనులు ప్రారంభించారు. కానీ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి కోత వాయిదా వేయాలని అధికారులు రైతులను చైతన్యపరిచి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇలా అన్ని పరిస్థితులకు తట్టుకుంటున్నప్పటికీ రైతుకు ఏదో ఒక రూపంలో నష్టం కాచుకొని ఉన్నట్టు వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి.



ఎర్రగా మారి పెరుగుదల లేని బొప్పాయి చెట్లు

మార్కాపురం జిల్లాను అభివృద్ధి చేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించాలి

పశ్చిమ ప్రకాశ విద్యావంతుల, మేధావుల వేదిక డిమాండ్

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నూతనంగా ఏర్పడబోయే మార్కాపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని పశ్చిమ ప్రకాశ విద్యావంతుల, మేధావుల వేదిక డిమాండ్ చేసింది. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో వేదిక నాయకులు మాట్లాడారు. మార్కాపురం జిల్లాను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని రెండు ప్రాంతాలను విడదీసి రెండు జిల్లాలు చేస్తున్నందున సమతూకం పాటించాలన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మార్కాపురం జిల్లాకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవని చెప్పారు. ప్రకాశం జిల్లాలో అన్ని వనరులు ఉన్నాయన్నారు. దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురంలో కలపడమే ఉత్తమమని తీర్మానించారు. అప్పుడే రెండు ప్రాంతాలకు న్యాయం చేసినట్లవుతుందని అన్నారు. అంతేకాక త్వరలో ఏర్పడబోయే ఈ జిల్లాకు ఎలాంటి పేర్లు అవసరం లేదని చారిత్రక ప్రసిద్ధి చెందిన మార్కాపురం పేరు పెట్టడమే సరైన నిర్ణయమన్నారు. సమావేశంలో వేదిక కార్యవర్గ సభ్యులు ఈదా చెన్నయ్య, ఓరుగంటి మల్లిక్, ఎ.వీరారెడ్డి, దేవిరెడ్డి నాగేంద్రుడు, మీనిగ ప్రసాద్, సీపీఐ నాయకులు అందె నాసరయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లిక్

విద్యుత్ ప్రమాద బాధితులకు అండగా ప్రభుత్వం

ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరుకు హామీ

వై.పాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

త్రిపురాంతకం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు చెప్పారు. సోమవారం అన్నసముద్రం గ్రామంలో క్రిస్మస్ స్టార్ ఏర్పాటు సందర్భంగా జరిగిన విద్యుత్ షాక్ ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన గ్రామానికి వెళ్లి మృతులు పచ్చిగొర్ల విజయ్, వీర్నపాటి దేవయ్యలకు నివాళి అర్పించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి భరోసా ఇచ్చారు. వారితో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. ప్రభుత్వం నుంచి మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గాయపడిన పిచ్చయ్య, యోహాను, దావీదులను ఎరిక్షన్‌బాబు పరామర్శించారు. గాయపడిన వారి చికిత్స కోసం తనవంతుగా 40వేల రూపాయల నగదును అందజేశారు. ఆయనతోపాటు తహసీల్దార్ కృష్ణమోహన్, విద్యుత్‌శాఖ ఈఈ నాగేశ్వరరావు, మండల టీడీపీ కన్వీనర్ మేకల వలరాజుయాదవ్, ఎన్నెస్పీ వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దేవినేని చలమయ్య, పార్టీ నాయకులు లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.



మృతుని నివాళి అర్పిస్తున్న ఎరిక్షన్‌బాబు

జిల్లా సాధనలో ముత్తుముల కృషి అభినందనీయం

ఎమ్మెల్యేను అభినందించిన ఏపీ ఎన్జీవో అసోసియేషన్

గిద్దలూరు టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురం జిల్లా రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని గిద్దలూరు ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ కార్యవర్గం స్థానిక టీడీపీ కార్యాలయంలో కలిసి పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. దశాబ్ద కాలంనాటి ఆశ ఫలించినందుకు వారు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఇటీవల గిద్దలూరు ఎన్జీవో అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల వారందరినీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అభినందించారు.

అయ్యప్పపూజలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరులోని అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారంరాత్రి విశిక్కి కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల-ఒంగోలు రోడ్డులోని ఆలయ ఆవరణలో గణపతి, సుబ్రమణ్యస్వామి కలశ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి స్వామి వారికి అభిషేకం, పడిపూజ చేశారు. అనంతరం స్వాములతో కలిసి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి నృత్యం చేశారు.కమిటీ అధ్యక్షుడు కటకం హేమబదర్, ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు నంది శ్రీను, చిన్నపురెడ్డి, పాండు, బాదం వెంకటరమేష్, అద్దంకి శ్రీను పాల్గొన్నారు.

'రైతన్న మీకోసం'లో అశోక్ రెడ్డి

కంభం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14వేలు, పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.6వేలు మొత్తం సంవత్సరానికి రూ.20వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చెప్పారు. మంగళవారం రాత్రి కంభం పంచాయతీ కార్యాలయ ఆవరణలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులను కలుసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మంజూరు చేసిన అన్నదాత సుఖీభవ పథకం, వ్యవసాయంలో పంచసూత్రాలు, వాటి ఆవశ్యకతను వివరించారు. అనంతరం పాడి రైతులకు పశువుల దాణ పంపిణీ చేశారు. ఎంపీడీవో వీరభద్రాచారి, పలు శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు

ఆగి ఉన్న కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

మార్కాపురం రూరల్, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేమలకోట వద్ద మార్కాపురం-కంభం రోడ్డుపై ఆగి ఉన్న కారును ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కంభం మండలం కాకర్ల నుంచి మార్కాపురం వస్తుండగా కారు టైరు పంక్చర్ అయ్యింది. దీంతో రోడ్డు పక్కన కారు ఆపి టైరు మార్చుకుంటున్నారు. కంభం నుంచి మార్కాపురం వస్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి కారును ఢీకొట్టింది. దీంతో కారు వెనుక భాగం డ్యామేజి అయింది. ఆ సమయంలో కారులో ఉన్న మహిళకు చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయి.

భూమిలోకి కుంగిన ఆర్టీసీ బస్సు

ఇబ్బందులు పడిన ప్రయాణికులు

కంభం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కంభం నుంచి అర్ధవీడు మండలం బొమ్మిలింగం వెళ్తున్న ఆర్టీసీ బస్సు కాకర్ల గ్రామ సమీపంలో రోడ్డు పక్కన గుంతలో దిగబడిపోయింది. దీంతో బస్సు కొద్దిగా ఒరిగిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బస్సులె నిండుగా ఉన్న ప్రయాణికులు ఈ హఠాత్ పరిణామంతో భయాందోళన చెందారు. బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును వెంటనే నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. లేకుంటే బస్సు కాకర్ల డ్యామ్ నుంచి గండిపడి వచ్చిన నీటిగుంటలో పడే ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు. అటువైపు మరో వాహనం ఆలస్యంగా రావడంతో ప్రయాణికులు గమ్యస్థానాలు చేరుకునేందుకు చాలా ఇబ్బందులు పడ్డారు.

లారీ బోల్తా.. ఇరువురికి గాయాలు

కొమరోలు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అల్లీనగరం గ్రామ సమీపంలో అదుపుతప్పి లారీ బోల్తా పడింది. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కడప నుంచి గుంటూరుకు ఐరన్ లోడుతో వెళుతున్న లారీ ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్, క్లీనర్‌లకు గాయాలు కావడంతో గిద్దలూరు వైద్యశాలకు తరలించారు. సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

బస్టాండ్, అన్నా క్యాంటీన్‌లలో తనిఖీ



వాటర్‌బాటిల్‌ను తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆర్టీసీ బస్టాండ్, అన్నా క్యాంటీన్‌లలో మంగళవారం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. బస్టాండ్‌లోని పరిసరాలను పరిశీలించారు. అనంతరం కూల్ డ్రింక్స్ షాపులో వాటర్ బాటిళ్లు, శీతల పానీయాలను తనిఖీ చేశారు. ప్రయాణికులకు గరిష్ట ధరల కంటే ఎక్కువకు అమ్మకాలు చేయరాదని సూచించారు. అనంతరం అన్నా క్యాంటీన్‌కు వెళ్లి అక్కడ ఆహార పదార్థాలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కాపురం తహసీల్దార్ కె.చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

వరి మొక్కజొన్న పంటల పరిశీలన

తర్లుపాడు, డిసెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపల్లిలో రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న పంటలను ఏడీఏ బాలాజీ నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా మెట్ట వరిసాగులో ఒక దుబ్బుకు 22 నుంచి 24 పిలకలు ఉన్నట్లు గుర్తించారు. ఒక కంకిని లెక్కించి 220 గింజలు ఉన్నట్లు తేల్చారు. ప్రస్తుతం వరి కోత దశలో ఉందని, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మొక్కజొన్న పంటలను పరిశీలించి, రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మొక్కజొన్న సాగుచేసే రైతులు కంపెనీల నుంచి అగ్రిమెంట్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జ్యోత్స్నాదేవి, ఏఈవో దేవేంద్రగౌడ్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల తనిఖీ

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రవాణశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని స్కూల్ బస్సులను తనిఖీ చేసినట్లు ఎంవీఐ మాధవరావు తెలిపారు. మొత్తం 21 బస్సులను తనిఖీ చేసి మూడు బస్సులకు ఎఫ్‌డీఎస్ఎస్ లేని కారణంగా నోటీసులు అందించినట్లు తెలిపారు. 10 రోజుల గడువు అనంతరం పునరుద్ధరించుకోకుంటే బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవాణశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

అవీఇవీ



కన్వీనర్లతో సమావేశమైన గంగరాజు, మాబు

పెద్దదోర్నాల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : టీడీపీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గంగరాజు చెప్పారు. స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో మండల టీడీపీ అధ్యక్షుడు షేక్ మాబు అధ్యక్షతన పోలింగు కేంద్రాల కన్వీనర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన గంగరాజు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు వార్డు స్థాయి నుంచి కార్యకర్తలు, నేతలు అందరూ ఐక్యతగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డా శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు ఎస్సీ కాలనీలో తాగునీటి బోరు



తాగునీటి బోరు వేయిస్తున్న సంస్థ ప్రతినిధులు

తర్లుపాడు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : తర్లుపాడు ఎస్సీ కాలనీలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సహకారంతో మంగళవారం డీప్‌బోరు ఏర్పాటు చేశారు. ఎన్నాళ్లుగానో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని సంస్థ దృష్టికి కాలనీ వాసులు తెచ్చారని, ఈక్రమంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సంస్థ ద్వారా ఏర్పాటు చేసినట్లు డైరక్టర్ గుర్రం శేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సునీత రూత్ బెన్ని, సర్పంచ్ వరాలు, సిబ్బంది విజయ్‌కుమార్, దివ్యజ్యోతి, రాణి పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలి

గిద్దలూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గిద్దలూరుకు చెందిన కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జగన్‌పాల్ నంద్యాలకు వచ్చిన టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈడీ స్వామిదాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గత 7, 8 నెలలుగా పాస్టర్లకు గౌరవ వేతన బకాయిలు చెల్లించలేదని, క్రిస్మస్‌లోగా అయినా చెల్లించి ఆదుకోవాలని కోరగా అతిత్వరలోనే గౌరవ వేతన బకాయికు ప్రభుత్వం నుంచి విడుదలయ్యే విధంగా చూస్తామని, మినిస్ట్రీ బ్యాంక్ అకౌంట్లలో మార్పులు ఉంటే తెలియచేయాలని స్వామిదాస్ హామీ ఇచ్చినట్లు జగన్‌పాల్ తెలిపారు. ఎక్కువ గ్రామాలలో క్రైస్తవులకు సమాధుల తోట (శ్మశాన స్థలం) సమస్య ఉందని, వెంటనే స్థలాలు కేటాయించి కాంపౌండ్ వాల్ నిర్మించాలని, చర్చిల మరమ్మతులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో కిట్స్ విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

పెద్దారవీడు, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి) : పెద్దారవీడు మండలం దేవరాజుగట్టులోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో వీఎస్ కోడ్ అండ్ వీఎన్‌సీ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో కృష్ణచైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 20 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు వైస్ ప్రిన్సిపాల్ అన్నా రంగనాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రసన్నమురళి, ట్రైనింగ్ ఆఫీసర్ మనోహర్ పాల్గొన్నారు.

సప్లై చానల్‌పై లెట్రిన్ ట్యాంక్ తొలగింపు



లెట్రిన్ గుంతను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మార్కాపురం వన్‌టౌన్, డిసెంబర్ 2 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురంలో 'చెరువు జలాలు కలుషితం.. సప్లై చానల్‌లో అక్రమంగా నిర్మించిన లెట్రిన్ ట్యాంక్' అంటూ ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ వీవీఎస్ నారాయణ రావు చిన్న బ్రిడ్జి సమీపంలోని సప్లయి చానల్‌పై అక్రమంగా నిర్మించిన లెట్రిన్ ట్యాంక్‌ను మంగళవారం పరిశీలించారు. జలాలు కలుషితం అవుతున్నాయని గుర్తించి మున్సిపల్ సిబ్బందితో దానిని తొలగింపజేశారు. అక్రమ కట్టడాలు కట్టి మార్కాపురం చెరువు జలాలను కలుషితం చేస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల డుమ్మా

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

పెద్దదోర్నాల, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి) : ప్రజాప్రతినిధులు ఎవరూ హాజరు కాకపోవడంతో సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖాధికారులు హాజరు కాగా ప్రజాప్రతినిధులు ఎవరూ హాజరు కాలేదు. ఎంపీపీ గుమ్మా పద్మజతో సహా జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో ప్రసూనాదేవి ప్రకటించారు.

జెండర్ వివక్షపై అవగాహన ర్యాలీ



అవగాహన ర్యాలీ చేస్తున్న వీఓఏలు

మార్కాపురం రూరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఎస్సీ బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో జెండర్ వివక్షపై అవగాహన ర్యాలీని మంగళవారం డీఆర్‌డీఏ వెలుగు ఏపీఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో వీఓఏలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్లలపై వివక్ష చూపించకుండా అవగాహన కల్పించాలని కోరారు. బాల్య, బలవంతపు వివాహాలు జరపకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు మనోకుమారి, నాగయ్య, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- పది పరీక్షలకు సిద్ధమవుతున్న కేజీబీవీ బాలికలు
- ప్రతిరోజు స్టడీ అవర్స్, స్లిప్ టెస్టుల నిర్వహణ
- వెనుకబడిన విద్యార్థినులపై ప్రత్యేక పర్యవేక్షణ

దొనకొండ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థి జీవితంలో కీలకమైంది పదో తరగతి. పదో తరగతిలో మంచి శిక్షణ, నాణ్యమైన విద్యాబోధన అందితే వారి భవిష్యత్తు ఉన్నతంగా ముందుకు సాగుతుందనటంలో ఏమాత్రం సందేహం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బడి మానేసిన బాలికల విద్యాభివృద్ధి నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సౌకర్యాలు, నాణ్యమైన విద్యాబోధన అందించేలా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఏర్పాటుచేశారు. ప్రస్తుత ప్రజాప్రభుత్వం కేజీబీవీ విద్యాలయాల్లో చదువుకునే బాలికల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఇక్కడ చదువుకునే ప్రతి విద్యార్థిని పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళికతో విద్యాబోధన అమలుచేస్తుంది.

ఈనేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా, అత్యధిక మార్కులు సాధించటమే ధ్యేయంగా దొనకొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థినులను పరీక్షలకు సంసిద్ధం చేసింది. ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విజయపథం అనే కార్యక్రమాన్ని అనుసరిస్తూ విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్నారు.


విద్యార్థినులకు నిర్వహిస్తున్న స్టడీ అవర్స్

దొనకొండ కేజీబీవీ పాఠశాలలో ఈఏడాది పదో తరగతిలో 40 మంది బాలికలు చదువుతున్నారు. ఇప్పటికే పరీక్షలకు చెందిన షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించింది. దీంతో విజయపథం కార్యక్రమం ప్రణాళికను అనుసరిస్తూ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. ఉదయం 7.30 నుంచి 8.30 గంటల వరకు రాత్రి చదివిన సబ్జెక్టులపై స్లిప్ టెస్టులను నిర్వహిస్తున్నారు. తరగతి గదుల్లో బోధించిన పాఠాలపై పరీక్షల నిర్వాహణ, పరీక్షల్లో మార్కుల ఆధారంగా ఏవిద్యార్థిని ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారో గుర్తించి ఆయా పాఠ్యాంశాలలో వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం

- జి.మమత, ప్రత్యేకాధికారిణి, కేజీబీవీ



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజయపథం కార్యక్రమ ప్రణాళికను పక్కాగా అమలుచేస్తున్నాం. బోధించిన పాఠ్యాంశాలపై పరీక్షలు నిర్వహిస్తున్నాం. ప్రతి విద్యార్థిని ఉత్తీర్ణత సాధించటంతో పాటు మంచి మార్కుల సాధనే లక్ష్యంగా పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ప్రతి సబ్జెక్టుకు చెందిన ఉపాధ్యాయులు కష్టపడి పనిచేస్తున్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఎక్సరే మిషన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలను కనిగిరి ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో ఉన్నామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో కంగారు కేర్ మదర్ సెంటర్ ద్వారా ఇటీవల చాలా మందికి ప్రసవాలు నిర్వహించినట్లు తెలిపారు.

అలాగే, ఎముకలు, కీళ్ళ వ్యాధులకు సంబంధించిన వైద్యులు కూడా ఆసుపత్రిలో సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. ఎక్సరే యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. అనంతరం జరిగిన ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన సౌకర్యాలపై చర్చించారు. కార్యక్రమంలో సూపరిం టెండెంట్ డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్‌లు తిరుపతిరెడ్డి, వి.సునీత, బి.సురేష్, కె.సుప్రియ, కె.స్రవంతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బుల్లా బాలబాబు, రహిమాన్, చెన్నా, కోమల తదితరులు పాల్గొన్నారు.


ఎక్సరే మిషన్‌ను ప్రారంభించి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

ప్రభుత్వ పథకాలను పేదల చెంతకు చేర్చాలి

ముండ్లమూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయటంతో పాటు మండలంలో అన్ని శాఖల అధికారులు తమ వంతుగా పథకాల అమలు పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాల అమల్లో నిర్లక్ష్యం వహిస్తే అందుకు అధికారులను బాధ్యులను చేయటం జరుగుతుందన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలందరికీ పథకాలు తెలియాలన్నారు. ప్రధానంగా దీపం పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రైతన్నా మీ కోసంలో ఎంత మంది అర్హులైన రైతులకు లబ్ధి చేకూరిందో ఇటీవల వారం రోజుల పాటు జరిగిన గ్రామ సభల్లో వివరించినట్టు చెప్పారు. అభివృద్ధి పథకాలే కాక ప్రధానంగా పోలీసు శాఖలో బాధితులకు జరుగుతున్న న్యాయం ఏ మేరకు అందుతుందో చూడాల్సిన బాధ్యత ఆ శాఖలో పైస్థాయి అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఎం.శ్రీదేవి, డిప్యూటీ ఎంపీడీవో ఆర్.జనార్దన్, ఏవో ఏ.తిరుమలరావు, ఎంఈవో కాలేషావలి తదితరులు పాల్గొన్నారు.


పాపమూరు: వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

సీఎస్‌పురం(పామూరు), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ రాజాబాబు అన్నారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్‌పురం మండల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావినతులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో కె.శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి వి.బ్రహ్మానందరెడ్డి, ఎంఈవో జె.ప్రసాదరావు, ఏవో పి.మధుబాబు, హౌసింగ్ ఏఈ డి.శివకుమార్‌రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మా, తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలి

దర్శి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో పంటలకు తెగుళ్లు సోకుతున్నాయని దర్శి వ్యవసాయాధికారి కె.రాధ అన్నారు. తక్షణమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. దర్శి ప్రాంతంలో వరి పంట మూడు దశల్లో ఉంది. ప్రారంభంలో సాగుచేసిన పంట కోస్తున్నారు. ఆతర్వాత సాగుచేసిన పంట పొట్టదశలో ఉంది. ప్రస్తుతం ఈ వరిపైరుకు కుళ్ల తెగుళ్ల, కాండ్రం తెగుళ్ల సోకుతుంది. ఈతెగుళ్ల నివారణకు టెక్సకన్‌జోన్ మందును పిచికారీ చేయాలని సూచిస్తున్నారు. అలాగే, కందిపైరు మొగ్గ దశలో ఉంది. మంచు వాతావరణానికి గూడు పురుగు ఆశిస్తున్నందున క్లోరిపైరీపాస్ పిచకారీ చేయాలని సూచించారు. నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించి పొటాష్ ఎరువులను వాడుకోవాలని ఆమె పేర్కొన్నారు.


వరి పంటలో తెగుళ్లను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి కె.రాధ

విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మండల ప్రత్యేకాధికారి ఏ.కుమార్
- కేజీబీవీ సందర్శన

తాళ్లూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి ఏ.కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థినులకు ప్రభుత్వం అందించే మెనూను పరిశీలించారు. విద్యాలయంలో వసతులు, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థినులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని వసతి గృహాలకు అందిస్తుందని చెప్పారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు రుచికర భోజనాన్ని పెట్టి ఇంటిని మరిపించేలా చూసుకోవాలన్నారు. విద్యార్థినులను కూడా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థినుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించేదిశగా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు.

బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని కుమార్ పేర్కొన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఇతర వ్యవహారాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్యలు ఉంటే నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో జి.సుబ్బయ్య, ఆర్‌ఐ సుధీర్ కుమార్, ప్రిన్సిపాల్ పి.సుజిత, తదితరులు పాల్గొన్నారు.


భోజనం రుచిచూస్తున్న మండల ప్రత్యేకాధికారి కుమార్, తదితరులు

వేతనాలు చెల్లించరూ..

తాళ్లూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : బెల్లకొండవారిపాలెం గ్రామ పంచాయతీలో క్లాప్ మిత్రలుగా పని చేస్తున్న తమకు 26 నెలలుగా వేతనాలు చెల్లించలేదని ఆంధ్ర లక్ష్మయ్య, కోనంకి శ్రీను, పి.వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం ఎంపీడీవో అజితకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ జీవనం కష్టంగా మారడంతో, పంచాయతీ కార్యదర్శి చుట్టూ తిరిగినా వేతనాలు చెల్లించే చర్యలు చేపట్టలేదన్నారు. దుకాణాల్లో అప్పుల భారమై తీవ్రఇబ్బందులు పడుతున్నామన్నారు. వేతనాలు చెల్లించకుండా ఎన్నిరోజులు పని చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు 26 నెలల నుండి రావాల్సిన వేతనాలు చెల్లించేలా చర్యలు గైకొని తమఇబ్బందులు తొలగించాలని విన్నవించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వేతనాలు చెల్లించేలా చర్యలు చేపడతామని తెలిపారు.


ఎంపీడీవో వినతి పత్రం అందజేసిన క్లాప్ మిత్రలు

ఆధునిక పద్ధతులను అవలంభించాలి

దర్శి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంభించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు సూచిస్తున్నారు. మండలంలోని రాజంపల్లిలో రైతులకు వ్యవసాయంలో మెలకువలను వివరించే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా వేప కషాయం తయారుచేసే విధానాన్ని రైతులకు వివరించారు. కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు చంద్రశేఖర్, మహమ్మద్ సూరజ్, అనీష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ బహూకరణ

పీసీపల్లి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంగళాయపల్లి పాఠశాలకు ఎల్‌ఈడీ టీవీని ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ ఆర్.సురేష్‌బాబు ఉచితంగా అందజేశారు. ఇటీవల పీసీపల్లి మండలంలో పర్యటించిన ఆయన వెంగళాయపల్లి పాఠశాలను పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాలకు ఏం కావాలని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను అడిగిన ఆయన వారి కోరిక మేరకు టీవీని అందజేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఉష, ఎంపీడీవో కృష్ణారావు, ఎంఈవో శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నగరవనాన్ని పరిశీలించిన డీఎఫ్‌వో

కొనకనమిట్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చినారికట్ల జంక్షన్ సమీపంలో గల పొదిలి నగర వనాన్ని డీఎఫ్‌వో కె.వినోద్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనకనమిట్ల మండలం, తర్లుపాడు మండలంలో గల నగర వనాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నగరవనాల్లో ఉన్న సౌకర్యాలను మెరుగుపరిచి రహదారి వెంట వెళ్లే వారిని, వనాలకు వచ్చే వారిని ఆకర్షించే విధంగా మరికొన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వాటిలో పెద్దవారు ఊగేందుకు ఊయలలు, చిన్నపిల్లల కోసం ఆటవస్తువులతో పాటు సందర్శకుల కోసం క్యాంటీన్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నగర వనాల ముందు భాగంలో నూతనంగా ముఖద్వారాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ఒక్కో నగరవనానికి రూ.50 లక్షల నుంచి రూ.60లక్షలు ఖర్చు చేయనున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న నిధులు చాలవని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఆర్‌వో బాలు నాయక్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

13న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

కంభం, డిసెబరు 2 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం తురిమెళ్ల గ్రామంలో శ్రీ ఈశ్వరమ్మ ఆరాధన పండుగ సందర్భంగా ఈనెల 13వ తేదీ రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు న్యూ కేటగిరీ సైజు బండలాగుడు పందెంలో గెలుపొందిన ఎడ్లజతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20వేలు, నాల్గవ బహుమతి రూ.10వేలు, ఐదవ బహుమతి రూ.5వేలు ఇవ్వనున్నట్లు వివరించారు. పోటీల్లో పాల్గొనే ఎడ్ల యజమానులు ఈనెల 13వ తేదీలోపు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించాలని, వివరాలకు 9866710054 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

విద్యుత్ ప్రమాద బాధితులకు అండగా ప్రభుత్వం

త్రిపురాంతకం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు చెప్పారు. సోమవారం అన్నసముద్రం గ్రామంలో క్రిస్మస్ స్టార్ ఏర్పాటు సందర్భంగా జరిగిన విద్యుత్ షాక్ ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన గ్రామానికి వెళ్లి మృతులు పచ్చి గొర్ల విజయ్, వీర్నపాటి దేవయ్యలకు నివాళి అర్పించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి భరోసా ఇచ్చారు. వారితో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. ప్రభుత్వం నుంచి మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గాయపడిన పిచ్చయ్య, యోహాను, దావీదులను ఎరిక్షన్‌బాబు పరామర్శించారు. పరామర్శించినవారిలో తహసీల్దార్ కృష్ణమోహన్, విద్యుత్‌శాఖ ఈఈ నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

స్కూల్ బస్సుల తనిఖీ

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రవాణశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని స్కూల్ బస్సులను తనిఖీ చేసినట్లు ఎంవీఐ మాధవరావు తెలిపారు. మొత్తం 21 బస్సులను తనిఖీ చేసి మూడు బస్సులకు ఎఫ్‌డీఎస్‌ఎస్ లేని కారణంగా నోటీసులు అందించినట్లు తెలిపారు. 10 రోజుల గడువు అనంతరం పునరుద్ధరించుకోకుంటే బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవాణశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కురిచేడు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): కురిచేడు మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మండల విద్యాశాఖాధికారులు వస్రాం నాయక్, సుబ్బారావు తెలిపారు. కల్లూరు, పడమరనాయుడుపాలెం, పడమర గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో హిందీ పోస్టులకు, కురిచేడు వైఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో బయలాజికల్ సైన్స్ పోస్టుకు, పడమర నాయుడుపాలెం ప్రాథమిక పాఠశాలలో ఎస్టీటీ పోస్టుకు తగిన అర్హత కలిగిన వారినుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు వారు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 5లోగా మండల విద్యా వనరుల కేంద్రంలో వారి విద్యార్హతల ధ్రువపత్రాలు కలిగిన దరఖాస్తులతో హాజరుకావాలని ఎంఈవోలు కోరారు.

దొనకొండ: మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ఎన్.సాంబశివరావు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 3వ తేది సాయంత్రం 5 గంటలలోపు మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ఇండ్లచెరువు ఎంపీయూపీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(హిందీ), మంగినపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(హిందీ), బట్టిపాడు, చందవరం, లక్ష్మీపురం డీపీఈపీ, భూమనపల్లి ఎస్సీ, వల్లపునేనిపల్లి, కట్టకిందపల్లి, చిలకలపల్లి, పడమర వెంకటాపురం, దొండపాడు, నల్లబోతులవారిపాలెం జనరల్, యర్రబాలెం జనరల్ ప్రాథమిక పాఠశాలల్లో సెకెండరీ గ్రేడ్ ఇన్‌స్ట్రక్టర్లు పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.

పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు


మోడల్‌టెస్ట్ పేపర్‌లను ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం డేవిడ్, తదితరులు

సీఎస్‌పురం(పామూరు), డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను రూపొందించడం అభినందనీయమని హెచ్‌ఎం బి.డేవిడ్ అన్నారు. సీఎస్‌పురం మండలంలోని నాగులారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వాటిని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిపుణులైన ఉపాధ్యాయులచే తయారుచేసిన ఈ మోడల్ పేపర్లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటరామయ్య, షేక్ పాదుషా, నాయకులు జె.వెంకట్రావు, జి.శ్రీనివాసరాజు, నాగరాజు, హైస్కూల్ ఉపాధ్యాయులు పద్మ, రియాజ్, రామకృష్ణ, నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా మెయిన్ కెనాల్ ఆధునికీకరణ పనులు


కాలువ పనులను పరిశీలిస్తున్న డీఈ విజయభాస్కరెడ్డి

పామూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోపాడు రిజర్వాయర్ ఆధునికీకరణ పనుల్లో భాగంగా మెయిన్ కెనాల్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో జరుగుతున్న జైకో నిధులతో మెయిన్ కెనాల్ బ్యాలెన్స్ ఆధునికీకరణ పనులను ఇరిగేషన్ డీఈ కె.విజయభాస్కరరెడ్డి, రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా డీఈ మాట్లాడుతూ ఆధునికీకరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకొంట్టున్నట్టు చెప్పారు. పనులు వేగవంతంగా జరిగేలా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ


పాఠశాలలో హాజరు రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణారావు

పీసీపల్లి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపవరపువారిపల్లి ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో జీవీ కృష్ణారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుపట్టీలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వహణ, పాఠశాల శుభ్రతను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

మోడల్ స్కూల్‌కు లయన్స్ క్లబ్ వితరణ


లక్కవరం పాఠశాలకు మైక్‌సెట్, క్రీడాదుస్తులు అందజేస్తున్న చీమకుర్తి లయన్స్ క్లబ్ ప్రతినిధులు

తాళ్లూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండంలోని లక్కవరం జడ్పీ మోడల్ స్కూల్‌కు చీమకుర్తి లయన్స్ క్లబ్ మంగళవారం విద్యాసామగ్రిని అందజేసింది. ఈసందర్భంగా మోడల్ స్కూల్ హెచ్‌ఎం పద్మనాభశర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చీమకుర్తి లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ బి.జవహర్, గెలాక్సీ అధినేత చలువాది బదరీనారాయణ మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలకు మైక్‌సెట్, క్రీడాదుస్తులు, జాతిపిత గాంధీ చిత్రపటాన్ని అందజేశారు. నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్ మరమ్మతులు, గ్రంథాలయ నిర్వహణకు ర్యాక్‌ను లయన్స్ క్లబ్ ద్వారా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎస్‌ఎంసీ చైర్మన్ నరేంద్రరెడ్డి, వాచ్‌మన్ అన్నపూర్ణమ్మలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చలువాది పార్థసారథి, సభ్యులు గౌతమ్ ప్రసాద్, ఎస్.అంజిరెడ్డి, నేరెళ్ల, ఉపాధ్యాయులు పెద్దినేని శేషు, పీఈటీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జెండర్ వివక్షపై అవగాహన ర్యాలీ

మార్కాపురం రూరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఎస్సీ, బీసీకాలనీలోని డ్వాక్రా బజారులో జెండర్ వివక్షపై అవగాహన ర్యాలీని మంగళవారం డీఆర్‌డీఏ వెలుగు ఏపీఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో వీఓఏలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్లలపై వివక్ష చూపించకుండా అవగాహన కల్పించాలని కోరారు. బాల్య, బలవంతపు వివాహాలు జరపకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు మనోకుమారి, నాగయ్య, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మైనింగ్ సీనరేజ్ వసూళ్లపై చర్చలు సఫలం

చిలకలూరిపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మైనింగ్ సీనరేజ్ వసూలుకు సంబంధించి గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులకు ఏఎంఆర్ సంస్థకు మధ్య మంగళవారం రాజీ కుదిరింది. గత కొద్ది రోజులుగా సీనరేజ్ వసూళ్ల విషయంపై గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంత్రి రవికుమార్ సూచన మేరకు చిలకలూరిపేటలో మంగళవారం గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల ప్రతినిధులు పత్తిపాటి సురేష్, చిట్టిపోతు మస్తానయ్య, చెరుకూరి నాగరాజు తదితరులు ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ చర్చలు కొలిక్కి రావడంతో ఇరువర్గాలు ఒక అవగాహన పత్రంపై సంతకాలు చేసుకున్నారు. మైనింగ్ సీనరేజ్ చెల్లింపుల విషయంలో ఇరువర్గాలకు ఇబ్బంది లేకుండా ఉండేలా ఒప్పందం జరిగింది.



అమృత్ పథకంలో ప్రతిపాదించిన పిడుగురాళ్ల చెరువు

అమృత్ 2.0కు.. టెండర్లు

23 వరకు బిడ్లకు అవకాశం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

అమృత్ 2.0లో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలోని మునిసి పాల్టీల్లో రూ.975.56 కోట్ల అంచనాతో 54 పనుల చేపట్టనున్నారు. అమృత్ పథకంలో ఆయా మున్సిపాల్టీలతో పాటు గుంటూరు కార్పొరేషన్‌లో నీటి పథకాలను విస్తరిస్తారు. రానున్న 25 ఏళ్లలో పెరిగే జనాభాకు అనుగుణంగా 24/7 తాగునీటిని సరఫరా చేసే దిశగా నీటి పథకాలను విస్తరిస్తారు. చెరువుల అభివృద్ధి, పైపులైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపడతారు. పట్టణాల్లో భూగర్భ జలాలను పెంపొందించేందుకు చెరువులను అభివృద్ధి చేస్తారు. చెరువుల్లో పూడిక తీత, కట్టలు పటిష్ఠం, వాకింగ్ ట్రాక్‌లను నిర్మిస్తారు. పట్టణాల్లో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలకు తాగునీటి సరఫరాకు పైపులైను, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, కుళాయి కనెక్షన్ల పనులు అమృత్ 2.0లో చేపట్టనున్నారు.

ఈ పట్టణాలకు డబల్ ధమాకా

గుంటూరు కార్పొరేషన్, మాచర్ల, పిడుగు రాళ్ల మున్సిపాల్టీలకు నిధులు వెల్లువెత్తాయి. అమృత్ పథకంతో పాటు, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (యూఐడీఎఫ్) నుంచి కూడా నిధులు విడుదలయ్యాయి. ఆయా పట్టణాల్లో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనున్నది. అమృత్ పథకంలో రూ.454.82 కోట్లు విడుదల కాగా యూఐడీఎఫ్‌లో రూ.501.07 కోట్లు కేటాయించారు. యూఐడీఎస్ కింద మాచర్లకు రూ.109.34 కోట్లు, పిడుగురాళ్లకు రూ.177.67 కోట్లు, గుంటూరు కార్పొరేషన్‌కు రూ.214.06 కోట్లు విడుదలయ్యాయి. యూఐడీఎఫ్ పథకం కింద చేపట్టే పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయింది. రానున్న పది రోజుల్లో ఈ పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.

మునిసిపాల్టీల వారీగా అమృత్ 2.0 నిధులు ఇలా..

మునిసిపాల్టీ	నిధులు రూ. కోట్లలో
చీరాల	32.98
బాపట్ల	25.32
రేపల్లె	45.74
అద్దంకి	5.10
నరసరావుపేట	29.42
చిలకలూరిపేట	161.30
దాచేపల్లి	49.62
పిడుగురాళ్ల	36.26
గురజాల	18.62
సత్తెనపల్లి	0.72
మాచర్ల	37.53
గుంటూరు	381.03
మంగళగిరి -తాడేపల్లి	68.21
తెనాలి	61.61
పొన్నూరు	22.10

సాగు.. బాగు.. ఎలా

నేడు రైతన్నా మీకోసం.. చర్చా వేదికలు

రైతు సేవా కేంద్రాల్లో నిర్వహణకు ఏర్పాట్లు

వ్యవసాయం.. వ్యయసాయం కాదని, అవగాహన, ఆధునికతతో సాగు చేస్తే లాభాలు ఆర్జించవచ్చని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఇప్పటికే గత నెల 24 నుంచి ఆరు రోజులు రైతన్నా మీ కోసం అంటూ ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించింది. రైతు సేవా కేంద్రాల వారీగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా అసలు రైతులకు ఏమి కావాలి.. ప్రభుత్వం ఏమి చేయాలి.. తదితర విషయాలను సేకరించిన అధికారులు సంకలనం చేశారు. ఆయా అంశాలపై చర్చించడంతో పాటు గ్రామాల వారీగా సాగు ప్రణాళికలు రూపొం దించడం, ప్రకృతి సాగు, రసాయనాల వాడకం తగ్గించడం, సాగులో మెలకువలపై రైతుల్లోను చైతన్యవంతం చేసే దిశగా బుధవారం ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో చర్చా వేదికలు నిర్వహించనున్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమం కొనసాగింపుగా నిర్వహించే ఈ సదస్సులకు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేసింది. ప్రజాప్రతినిధులకు, రైతులకు, అధికారులకు ఇప్పటికే ఆహ్వానాలు పంపారు. ఈ క్రమంలో ఈ సదస్సులపై రైతులు ప్రత్యేకంగా ఆసక్తి చూపు తున్నారు.



- ప్రజాప్రతినిధులకు వ్యవసాయశాఖ ఆహ్వానం
- పంటలపై గ్రామస్థాయిలో ప్రణాళిక రూపకల్పన
- ఎరువుల వాడకం తగ్గింపే లక్ష్యంగా రైతుల్లో చైతన్యం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సాగు వ్యయం తగ్గించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో రైతన్నా.. మీకోసం పేరుతో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా రైతన్నా మీ కోసం కార్యక్రమం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచ సూత్రాల విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని రైతులకు వివరించారు. పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకందారులు, ఆక్వా, ఉద్యాన, సెరీకల్చర్ రైతులతోనూ మాట్లాడారు. ఈ కార్యక్రమం ముగింపులో భాగంగా రైతు సేవా కేంద్రాల్లో బుధవారం రైతులతో చర్చావేదికలు నిర్వహించనున్నారు. రానున్న సీజన్లలో సాగుపై సమగ్ర ప్రణాళిక రూపొందించడంతో పాటు ఎరువుల వినియోగం తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఈ చర్చావేదికలు జరగనున్నాయి. ఈ సదస్సుల్లో ప్రధానంగా పంటల సాగుపై చర్చించనున్నారు. ఏఏ పంటలు సాగుకు ఇష్టపడుతున్నారు.. ప్రభుత్వం నుంచి ఎటువంటి (మిగతా 4వ పేజీలో)



వ్యవసాయ అధికారులు, రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

4న విచారణకు రండి

● సీసీఐ అధికారులకు సీఐడీ సమన్లు

(అద్దంకి, ఆంధ్రజ్యోతి)

ఎవరూ ఊహించని రీతిలో గతేడాది సీసీఐలో జరిగిన 10 శాతం దూది మాయ వ్యవహారంపై లోతైన విచారణ



జరిపేందుకు సీఐడీ రంగంలోకి దిగడం కలకలం రేపు తోంది. ఇప్పటికే ఈ అంశంపై హైకోర్టులో కేసు విచారణ జరుగుతోంది. వాస్తవానికి సీసీఐ వ్యవహారం రాష్ట్ర పరిధిలోనిది కానప్పటికీ భారీస్థాయిలో అక్రమాలు జరగడం, అందులోనూ ఆర్థిక నేర కోణం ఉండటంతో సీఐడీ విచారణ ఆరంభించినట్లు తెలుస్తోంది.

● దూది అమ్మకాలు.. పెద్ద దందా

రైతులు సీసీఐ కేంద్రాలకు తీసుకొచ్చే పత్తిలో కోత పెట్టటం అనేది సర్వసాధారణంగా మార్చేశారు. అలా పక్కకు తీసిన పత్తిని దూదిగా మార్చి అమ్ముకుంటు న్నారు. అదంతా పెద్ద దందాలా కొనసాగుతోందని చెబుతు న్నారు. అలా వచ్చిన సొమ్ములను సీసీఐలోని బయ్యర్ల దగ్గర నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు పంపకాలు జరుగుతాయన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా పక్కకు తీసిన దూది బేళ్లను కేవలం రాష్ట్రంలోనే కాక, పక్క రాష్ట్రా ల్లో కూడా అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిసింది. అదే జరిగితే ఈ కేసు తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.

● మంత్రి ముందే బూతులు

ఈ మధ్య కాలంలో సీసీఐ కేంద్రాలను పరిశీలించేందుకు వ్యవసాయ మంత్రి రాగా కొందరు జిన్నర్లు ఆయన ముం దే అసభ్యంగా మాట్లాడటంపై చర్చ జరుగుతోంది. సీసీఐ కేంద్రాల్లో అక్రమాలు జరుగుతున్నాయని సదరు వ్యాపారు లు చాలామంది ఉన్నత స్థాయి అధికారుల ముందు నోరు పారేసుకోవటం కూడా చర్చకు దారితీస్తోంది.

సీసీ టీవీ ఫుటేజీలు తీసుకురండి

● రాష్ట్రంలోని జిన్నర్లకు సీసీఐ నోటీసులు

గుంటూరు సిటీ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన జిన్నింగ్ మిల్లుల యజమానులకు సీసీఐ నోటీసులు జారీ చేసింది. సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన జిన్నింగ్ మిల్లుల సీసీ టీవీ ఫుటేజీలు తీసుకురావాలని మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది అక్టోబరు 29వ తేదీ నుంచి జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేసిన సీసీ టీవీల ఫుటేజీలు తీసుకురావాలని సీసీఐ అధికారులు నోటీసులు జారీ చేశారు.

విద్యార్థులలో స్ఫూర్తిని నింపే మెగా పీటీఎమ్

1 పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్ళు

1 కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

1 అవసరమైన చోట విద్యావలంటీర్లు ఏర్పాటు

బాపట్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలపై విశ్వసనీయత, విద్యార్థులలో స్ఫూర్తిని నింపటానికి 5వ తేదీన మెగా పీటీఎమ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ విషయమై కలెక్టరేట్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభాపాటవాలను, సామర్థ్యాలను పెంపొందించటానికి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించటానికి ఉపయుక్తమమతుందన్నారు. జిల్లాలో 1405 పాఠశాలలు, 19 జూనియర్ కళాశాలలో పీటీఎమ్ నిర్వహిస్తున్నామన్నారు. హెచ్‌పీసీ ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి లోపాలను పూడ్చటానికి సమగ్రప్రణాళిక రూపొందించుకుంటున్నామన్నారు. ఈ సమావేశాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. 10వ తరగతి విద్యార్థుల కొరకు 100 రోజుల వార్షిక ప్రణాళిక రూపొందించుకొని ముందుకెళుతున్నామన్నారు. ● ధాన్యం సేకరణ జిల్లాలో పారదర్శకతతో సాగుతుందని కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే 7,600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఈనెల 2వ వారం నుంచి వరిపంట కోత మరింత పెరుగుతుందన్నారు. ఆసమయంలో ధాన్యం సేకరణ సమర్థంగా చేపడుతామన్నారు. ధాన్యం సేకరణ కొరకు 2,500 టార్పాలిన్ పట్టాలు కొనుగోలు చేశామన్నారు. వాటిని రైతు సేవాకేంద్రాలకు ఇచ్చామన్నారు. ధాన్యం తడవకుండా భద్రపరచటానికి గోదాములు సిద్ధం చేశామన్నారు. ఏఒక్క రైతు ధైర్యం కోల్పోరాదని అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

1 చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి

1 63 మంది లబ్దిదారులకి రూ.30 లక్షల సాయం

మార్టూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్‌ఎఫ్ పథకం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో 63 మంది లబ్ధిదారులకు రూ.30 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్య నియోజకవర్గంలో సీఎం సహాయనిధి నుంచి రూ.10 కోట్లు బాధితులకు అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో 14 నెలలు కాలంలో రూ.10 కోట్ల 40 లక్షల 28 వేల 859 అంద చేశావున్నారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు ఇదే నిదర్శనమన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సీఎంఆర్‌ఎఫ్ పూర్తిగా నిరాదరణకు గురైందన్నారు. వైసీపీ కార్యకర్తలకు కూడా సీఎంఆర్‌ఎఫ్ అందలేదన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని నీరుగార్చిన ఘనత వైసీపీదన్నారు. అనారోగ్య బాధితులను ఆదుకునేందుకు 24 గంటలు తన క్యాంపు కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరుకు చెందిన టీడీపీ నాయకుడు గల్లా రామచంద్రరావు, స్థానిక నాయకులు తాటి నాగేశ్వరరావు, మిన్నెకంటి రవికుమార్, నాయుడు హనుమంతరావు, నల్లపనేని రంగయ్యచౌదరి, శ్రీహరి, గుదే తారకరామారావు, రావిపాటి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

బస్తాకు 2 కేజీలు కోత

మిల్లర్లపై రైతుల ఆరోపణ

కొల్లూరు, డిసెంబరు 02 (ఆంధ్రజ్యోతి) : రైస్ మిల్లర్లు దగా చేస్తున్నారంటూ రైతన్నలు ఆరోపిస్తున్నారు. కొల్లూరు మండల పరిధిలోని క్రాప గ్రామానికి చెందిన కోగంటి జగన్మోహనరావు సోమవారం తన పొలంలో పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా చెరుకుపల్లిలోని రైస్‌మిల్లుకు తీసుకు వెళ్లగా అక్కడ మిల్లు సిబ్బంది ధాన్యాన్ని పరిశీలించి 14.5 తేమ శాతం ఉందని, 2 శాతానికి పైగా తేమ తగ్గడం వల్ల బియ్యం పొడిగా ఉంటాయని బస్తాకు రెండు కేజీలు తరుగుదల తీసి వేస్తున్నట్లు రైతులకు చెప్పడంతో ఇదేమిటని రైతు ప్రశ్నించగా చివరకు ఒక కేజీ తరుగు తీసి వేసి 120 బస్తాలకు 120 కేజీలు తగ్గించారన్నారు. రైస్‌మిల్లర్లు తేమశాతం ఎక్కువ ఉన్నా, తగ్గినా 2 నుంచి 4 కేజీల వరకు తరుగు పేరుతో కోత విధించడం, కొంతమంది మిల్లర్లు తరుగుదలకు సంబంధించి నగదు తీసుకోవడం జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా దగా చేస్తున్న రైస్‌మిల్లర్లపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హారన్లతో హర్రర్

1 చెవులు చిల్లులు పడేలా శబ్ధాలు 1 పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం

చీరాల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చీరాల ప్రాంతంలో విద్యా సంస్థలు, ఆస్పత్రులు, ప్రధాన కూడళ్లలో హారన్ల మోతలతో చెవులు చిల్లులు పడుతుండగా.. వాహనాల రొదతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, వ్యాపార సముదాయాల వద్ద వాహనాలతో ట్రాఫిక్ స్థంభించిపోతుంది. ఈ క్రమంలో వాటి శబ్ధాలతో ఆ పరిసరాలు నిండిపోతున్నాయి. ఉదయం 10 గంటలలోపు, అలాగే సాయంత్రం పాఠశాలలు వదిలే సమయాల్లో పట్టణంలో తీవ్రంగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. పట్టణంలోని గడియార స్థంభం, కూరగాయాల మార్కెట్ సెంటర్, బెస్తపాలెం, ముంతావారిసెంటర్, బస్టాండ్, పేరాల జంక్షన్, కారంచేడు రైల్వే గేటు సెంటర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉంటున్నాయి. ట్రాఫిక్ నియత్రణకు పోలీసులు చేతులెత్తేసినట్లు విమర్శలు వస్తున్నాయి.



గర్ల్స్ హైస్కూల్ సెంటర్‌లో భారీగా నిలిచిన వాహనాలు



ముంతావారి సెంటర్‌లో రద్దీ

బడిలో.. భయం


1 పెచ్చులూడుతున్న గదుల శ్లాబులు 1 మరోవైపు అసంపూర్తిగా భవన నిర్మాణాలు

1 చినుకుపడితే చెరువులా ఉప్పలపాడు పాఠశాల

అద్దంకి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పెచ్చులు ఊడుతున్న తరగతి గదుల శ్లాబు.. అసంపూర్తి పనులతో పొంచిఉన్న ప్రమాదాలు.. వర్షం పడితే తటాకంలా మారే ప్రాంగణంతో వి ద్యార్థులు బడికి రావాలంటేనే భయపడిపోతున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన మండలంలోని ఉప్పలపాడు ప్రాథ మికోన్నత పాఠశాల అధ్వానంగా మారిం ది. పాఠశాల భవనా లు శిథిలావస్థకు చేరడంతో గత ప్రభుత్వంలో నాడునేడుతో పనులు చేపట్టారు. కాగా ఆ పనులు పూర్తి కాలేదు. దీంతో పాఠశాలకు వచ్చి విద్యార్థులు భయం భయంగా చదువుకోవా ల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలో ఎనిమిదో తరగతి వరకు ఉండగా 55 మంది విద్యార్థులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం నిలిచిపోయిన భవనాలను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టలేదు. చిన్నపాటి వర్షంతో నీరంతా పాఠశాల ఆవరణలో నిలిచిపోతుంది. అధికారులు స్పందించి అసంపూర్తిగా వున్న ఆరు గదులు నిర్మాణ పనులు పూర్తి చేయించడంతో పాటు వర్షపు నీరు ప్రాంగణంలో నిలవకుండా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.



ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాల ముందు నిలిచిన వర్షపు నీరు, శిథిలావస్థ కు చేరిన పాఠశాల భవనం (ఫైల్‌ఫొటో)




పెచ్చులూడిన పాఠశాల భవనం

చిత్రజ్యోతి
SINCE 1965

బొమన్ సాబ్ లుక్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాజాసాబ్'. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. జనవరి 9న విడుదలవుతోంది. ఈ చిత్రంలో అతీంద్రియ శక్తుల పరిశోధకుడిగా బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్‌గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా 'రాజా సాబ్'ను రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.





కథను మలుపుతిప్పే పాత్ర పోషించాను

- సంయుక్త

'అఖండ 2: తాండవం' చిత్రంలో అవకాశం వచ్చినప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఒక మంచి సినిమాలో అవకాశం వస్తే తిరస్కరించకూడదు అని భావించి డేట్స్ అడ్జెస్ట్ చేసుకొని నటించాను. ఈ సినిమాలో కథను మలుపు తిప్పే పాత్ర పోషించాను' అని సంయుక్త అన్నారు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2: తాండవం'. నందమూరి తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించారు. ఈ నెల 5న విడుదలవుతోంది. ఈ సందర్భంగా కథానాయిక సంయుక్త సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

- "అఖండ 2: తాండవం' చిత్రం 'అంచనాలకు మించి ఉండబోతోంది. బోయపాటి గారు గ్రేట్ విజన్‌తో తెరకెక్కించారు. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి.
- ఈ చిత్రంలో నా పాత్ర చాలా కీలకంగా, స్టైలిష్‌గా ఉంటుంది. నా కెరీర్‌లో తొలిసారి ఓ మాస్ సాంగ్ చేశాను. ఇలాంటి మాస్ సాంగ్ ఇప్పటివరకూ చేయలేదు. చాలా కష్టపడ్డాను. ప్రాక్టీస్ చేసే సమయంలో మోకాలు దెబ్బతిని సహకరించకపోవడంతో ఫిజియోథెరపీ చేయించుకున్నా.
- బాలకృష్ణ గారు దర్శకుల నటుడు. వారు ఎలా చెబితే అలా చేస్తారు. నటుడిగానూ ఆయన విజన్ అద్భుతం. సెట్‌లో ఆయన చాలా స్నేహంగా ఉండేవారు. ఆయన నటించిన 'డాకూ మహరాజ్' నా ఫేవరేట్ చిత్రం.
- తమన్ సంగీతం, ముఖ్యంగా సంస్కృత శ్లోకాలతో సాగే నేపథ్య సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది. మా నిర్మాతలు రామ్, గోపీ గారు మేకింగ్‌లో రాజీ పడలేదు. సినిమాను ప్రేక్షకులకు చేరువ చేసేందుకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కథానాయికగా స్వయంభు, నారీ నారీ నడుమ మురారి చిత్రాలు చేస్తున్నాను.

అఖండ 2 టికెట్ ధరల పెంపు

- ఏపీ ప్రభుత్వ అనుమతి

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'అఖండ 2' సినిమా టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం అనుమతిచ్చింది. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతోంది. నిర్మాతల వినతి మేరకు భారీ బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి జారీ చేస్తోంది. అందులో భాగంగానే ఈ సినిమా విడుదలైన తొలి పది రోజులు టికెట్ ధరలు పెంచుకునేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు పూర్తి అనుమతి లభించింది. సింగిల్ స్క్రీన్లలో సాధారణ రేటుపై రూ. 75, మల్టీప్లెక్స్‌ల్లో రూ. 100 పెంపునకు అనుమతించింది. ఈ నెల నాలుగున ప్రదర్శించే ప్రీమియర్ షో టికెట్ ధర రూ. 600గా నిర్ణయించారు.

విందు భోజనంలా ఎంజాయ్ చేసే సినిమా



క్రికెట్ క్రీడ నేపథ్యంలో కామెడీ ప్రధానాంశంగా రూపుదిద్దుకున్న చిత్రం 'గోట్'. సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించారు. ఎం. చంద్రశేఖర్ నిర్మించారు. మంగళవారం నిర్మాత దిల్‌రాజు టీజర్‌ను విడుదల చేసి, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 'అడ్డంకులను దాటుకొని ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దాం. మంచి అభిరుచితో చేసిన సినిమా ఇది. ప్రేక్షకులు విందు భోజనంలా ఎంజాయ్ చేస్తారు. మణిశర్మ నేపథ్య సంగీతం సినీ ప్రియులను మెప్పిస్తుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం' అని చెప్పారు. సహ నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ సినిమాను మాస్ ఎంటర్‌టైనర్‌గా తీశాం. చంద్రశేఖర్ రెడ్డి ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు' అని తెలిపారు. ఆద్యంతం వినోదం పంచే చిత్రమిదని దివ్యభారతి తెలిపారు.

యువతకు కనెక్ట్ అయ్యే కథ



రివేంజ్ స్టోరీతో సాగే థ్రిల్లింగ్ ప్రేమకథా చిత్రం 'సైక్ సిద్దార్థ్'. శ్రీనందు, యామిని భాస్కర్ జంటగా నటించారు. వరుణ్‌రెడ్డి దర్శకత్వంలో శ్రీనందు, శ్యామ్ సుందర్‌రెడ్డి నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీనందు మాట్లాడుతూ 'ఇప్పుడున్న సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యే కథతో తెరకెక్కిన చిత్రమిది. సురేశ్‌బాబు గారు సినిమా చూసిన వెంటనే పంపిణీ చేసేందుకు అంగీకరించారు. సురేశ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను తీసుకోవడంతో నా కల నెరవేరినట్లయింది' అని చెప్పారు. వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 'ప్రచార చిత్రాలకు చక్కని ప్రేక్షకాధరణ దక్కింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చిత్రమిది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా స్క్రీన్‌ప్లేలో చాలా మార్పులు చేశాం' అని చెప్పారు.

అనుమాన పక్షి వచ్చేది అప్పుడే




రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ జంటగా 'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అనుమాన పక్షి'. చిలక ప్రొడక్షన్స్‌పై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్గియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. తాజాగా సినిమా విడుదల తేదీని వెల్లడిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు మేకర్స్. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. వినోద ప్రధానంగా సాగే ఈ సినిమా విమల్ కృష్ణ మార్క్‌తో స్టైలిష్‌గా ఉండనుందని చెప్పారు. రాగ్ మయూర్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. అతిగా ఆలోచిస్తూ, అతి జాగ్రత్తతో ఉండే ఆయన రోల్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాక, కడుపుబ్బా నవ్విస్తుందని మేకర్స్ అన్నారు. బ్రహ్మాజీ, ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: సునీల్‌కుమార్ నామా, సంగీతం: శ్రీచరణ్ పాకాల.

ప్రేమ కోసం యుద్ధం



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా 'కలర్ ఫోటో' ఫేమ్ సందీప్ రాజ్ తెరకెక్కించిన చిత్రం 'మోగ్లీ 2025'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మించారు. ఈ నెల 12న సినిమా విడుదలవుతోంది. మంగళవారం చిత్రం ట్రైలర్‌ను హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌లో పాత్రలను, కథా నేపథ్యాన్ని పరిచయం చేసిన విధానం ఆకట్టుకుంది. 'తన ప్రేమ కోసం యుద్ధం చేసే ప్రతీవాడు హీరోనే' అంటూ కథానాయకుడు పలికిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. బండి సరోజ్‌కుమార్ ఈ సినిమాలో విలన్‌గా నటించారు. హర్ష చెముడు కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి ఎడిటర్: కోదాటి పవన్‌కల్యాణ్, డీఓపీ: రామ మారుతి ఎమ్, సంగీతం: కాలభైరవ.

కాంతారపై కామెడీ



రణ్‌వీర్ క్షమాపణలు

కాంతార చిత్రంపై తాను చేసిన వ్యాఖ్యలకు బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ మంగళవారం క్షమాపణలు చెప్పారు. ఎవరినీ కించపరచడం తన ఉద్దేశం కాదని తెలిపారు. 'రిషబ్ శెట్టి బాగా నటించారని చెప్పడం కోసమే నేను అలా నటించాను. అలాంటి సన్నివేశాల్లో నటించాలంటే చాలా కష్టం. అయినా ఏ ఇబ్బంది లేకుండా అటువంటి సన్నివేశాలను ఎంతో ఈజీతో చేసే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని ప్రతీ సంప్రదాయం మీద నాకు అపారమైన గౌరవం ఉంది. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి' అని పేర్కొన్నారు. 'కాంతార'పై రణ్‌వీర్ చేసిన వ్యాఖ్యలపై హిందూ జనజాగృతి సమితి ఫిర్యాదు చేసింది. ఆయన చేసిన కామెంట్స్ హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని పేర్కొంది. గోవాలో ఇటీవలె ముగిసిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) వేడుకల్లో రణ్‌వీర్ 'కాంతార' చిత్రంపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. వేదికపై మాట్లాడుతూ "కాంతార' సినిమాలో రిషబ్ శెట్టి నటన అద్భుతం. హీరో పాత్రలోకి దెయ్యం ప్రవేశించినప్పుడు వచ్చే సన్నివేశాలు చాలా బాగున్నాయి" అని రణ్‌వీర్ పేర్కొన్నారు. ఆ సినిమాలో ఎంతో పాపులర్‌గా మారిన 'ఓ' అనే శబ్దాన్ని స్టేజీపై అనుకరించారు. దేవతను ఆయన దెయ్యంగా పోల్చాడని కర్ణాటక వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

వినూత్నంగా వన్ బై ఫోర్



నూతన నటీనటులతో సరికొత్త తరహాలో తెరకెక్కిన కామెడీ థ్రిల్లర్ 'వన్ బై ఫోర్'. వెంకటేశ్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్ జంటగా నటించారు. బాహుబలి పళని కె. దర్శకత్వంలో రంజన రాజేశ్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా వెంకటేశ్ పెద్దపాలెం మాట్లాడుతూ 'కొత్త తరహా కథాంశంతో ఈ క్రైమ్ డ్రామాను తీశాం. పళని గారి టేకింగ్ సినిమాకు ప్రత్యేకాకర్షణ. హారర్, సస్పెన్స్ అంశాలు, పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి' అని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ 'క్రైమ్ అంశాలతో పాటు మానవ సంబంధాలను చర్చిస్తూ సందేశాత్మకంగా సాగే చిత్రమిది. పతాక ఘట్టాలే సినిమాకు హైలెట్' అని చెప్పారు. కథ మీద నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించాం, ప్రేక్షకులు ఆశించే అంశాలతో ఆసక్తికరంగా సాగుతుంది అని నిర్మాతలు తెలిపారు.

విడుదలకు సిద్ధం



భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'విధాత'. మణికంఠ రాజేంద్రబాబు దర్శకత్వంలో అప్పిని పల్లె భాస్కర చారి నిర్మించారు. విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మణికంఠ రాజేంద్రబాబు మాట్లాడుతూ 'ఇదో వైవిధ్యభరితమైన చిత్రం. పాత్రలన్నీ సహజ సిద్ధంగా ఉంటాయి' అని అన్నారు. 'ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాము' అని అప్పిని పల్లె భాస్కర చారి తెలిపారు.

నెరవేరిన చిరకాల స్వప్నం

- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి
- మార్కాపురం జిల్లా సాధన సందర్భంగా గిద్దలూరులో భారీ ర్యాలీ
- జనవరి 1 నుంచి మార్కాపురం జిల్లాలో పరిపాలన ప్రారంభం
- 2027 నాటికి గిద్దలూరుకు డివిజన్ హోదా
- అప్పటికి వెలిగొండ జలాలు కూడా రాక



గిద్దలూరులో కృతజ్ఞతగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సాగుతున్న భారీ ర్యాలీ

గిద్దలూరు టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా అని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి చెప్పారు. దశాబ్దకాలం నుంచి ఈ ప్రాంత ప్రజలు జిల్లా కోసం ఎదురు చూస్తున్నారన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తూ మంగళవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి కూరగాయల మార్కెట్, కుమ్మరాంకట్ట, తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈర్యాలీలో కూటమి నాయకులు, కార్యకర్తలతోపాటు పాఠశాల విద్యార్థులు, జిల్లా సాధన జేఏసీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ర్యాలీలో థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కాపురం జిల్లా ప్రకటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని, ఆ మాట ప్రకారమే జిల్లాను ప్రకటించడం విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. అంతేకాకుండా డిసెంబరు 30 నాటికి అధికార యంత్రాంగం మార్కాపురం జిల్లాకు మార్పు చేసి జనవరి 1 నుంచి నూతన జిల్లా నుంచి పరిపాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డు చైర్మన్లు భైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్‌రెడ్డి, గిద్దలూరు, కొమరోలు, రాచర్ల, అర్ధవీడు, బేస్తవారపేట, కంభం పార్టీల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు, కటికె యోగానంద్, ఆంజనేయులు, మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షులు షానేషావలి, బీజేపీ నాయకులు పి.రమేష్‌రెడ్డి, ఎ.ఉదయ్ శంకర్, బి.వి.రామాంజనేయులు, షేక్ ఖాదర్‌వలి, షఫి, జేఏసీ నాయకులు, మాజీ సైనికులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కర్రతో దాడి చేసిన వ్యక్తికి శిక్ష, జరిమానా

గిద్దలూరు టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కర్రతో దాడి చేసిన వ్యక్తికి కోర్టు రోజంతా నిలబడే శిక్ష, రూ.5వేల జరిమానాను న్యాయాధికారి భరత్‌చంద్ర విధించారు. 2018 రాచర్ల మండలంలో వ్యక్తిగత కక్షలతో భీమవరపు చిరంజీవిపై అదే గ్రామానికి చెందిన కనాల వెంకటయ్య కర్రతో దాడి చేశాడు. అప్పటి పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పూర్తి సాక్ష్యాధారాలతో నిందితుడు కనాల వెంకటయ్యను గిద్దలూరు కోర్టులో పోలీసులు ప్రవేశపెట్టగా కేసు పూర్వాపరాలు పరిశీలించి విచారణ అనంతరం అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి కె.భరత్‌చంద్ర కనాల వెంకటయ్య నేరం చేశాడని ధ్రువీకరించారు. మంగళవారం వెంకటయ్యకు రోజంతా కోర్టులో నిలబడాలని శిక్ష విధించి 5వేల జరిమానా విధించారు.

విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలి

మార్టూరు, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫానుతో జాగ్రత్తగా ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని, రెవెన్యూ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బాపట్ల ఆర్‌డీవో పి.గ్లోరియా అన్నారు. ఆమె మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పీజీఆర్‌ఎస్, జాయింట్ ఎల్‌పీలు ఇతర సమస్యలపై వచ్చే అర్జీలను పరిశీలించి, వారికి న్యాయం చేయాలన్నారు. అనంతరం రీసర్వే జరిగిన గ్రామాలలో రైతుల సమస్యలపె వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు టి ప్రశాంతి, ఆర్‌ఐ అశోక్, వీఆర్‌వోలు, సర్వేయర్లు సిబ్బంది పాల్గొన్నారు.

సాగు.. బాగు.. ఎలా

(5వ పేజీ తరువాయి)

సబ్సిడీలు కోరుకుంటున్నారు.. అన్న అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. చర్చావేదికలో రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని 2025-26 రబీ, 2026 ఖరీఫ్, 2026-27 రబీ సీజన్‌లో పంటల సాగుపై ఈ వర్క్‌షాప్‌లో సాగు ప్రణాళికలను గ్రామాల వారీగా రూపొందించనున్నారు. గ్రామ యూనిట్‌గా భూసార వివరాలను సేకరిస్తారు. భూసార పరీక్షల ఆధారంగా ఏ ప్రాంతంలో ఏ సూక్ష్మపోషకాల లోపాలు ఉన్నాయో నిర్ధారించి వచ్చే ఖరీఫ్‌లో వాటి పంపిణీకి ప్రతిపాదనలు రూపొందించనున్నారు. ఏ పంటకు ఏ రకం ఎరువులు ఎంత వినియోగిస్తున్నారో కూడా రైతుల నుంచి సేకరించనున్నారు. గ్రామంలో సాగుకు అవసరమైన యంత్రపరికరాలు ఏస్థాయిలో ఉన్నాయో అంచనా వేస్తారు. ఇవి ఏ మేరకు సరఫరా చేయాలో కూడా గుర్తించనున్నారు. సాగుకు సంబంధించిన అన్ని అంశాలను చర్చావేదికలో చర్చించి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించేందుకు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు సమాయత్తమయ్యారు. ఒక్కొక్క ఆర్‌ఎస్‌కేలో 100 నుంచి 200 మంది రైతులు హాజరవుతారని అధికారులు తెలిపారు.

అవగాహన అంశాలు..

ఈ చర్చావేదికల ద్వారా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించింది. పంటల సాగులో మెలకువలు తెలియజేయడంతో పాటు సాగు వ్యయాన్ని గణనీయంగా తగ్గించేందుకు అవగాహన కల్పించనున్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించడంపై రైతులను చైతన్య పరచనున్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులకు సాగుపై అవగాహన కల్పించనున్నారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పశు వ్యర్థాలతో పాటు పచ్చిరొట్ట సాగు చేయాలని రైతులకు సూచించనున్నారు. రసాయన ఎరువులు లేకుండా ప్రకృతి వ్యవసాయం చేయాలని అవగాహన కల్పించనున్నారు. ఎరువుల తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలతో పాటు సేంద్రియ విధానం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో ఏ స్థాయిలో డిమాండ్ ఉందనేది వివరించనున్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే గిట్టుబాటు అవుతుందని, ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించనున్నారు. ప్రకృతి సాగుతో భూసార రక్షణతో పాటు ప్రజల ఆరోగ్యం కూడా బాగుంటుందని ఈ దిశగా రైతులను చైతన్యపరచనున్నారు.

ఆగి ఉన్న కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

మార్కాపురం రూరల్, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేమలకోట వద్ద మార్కాపురం-కంభం రోడ్డుపై ఆగి ఉన్న కారును ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కంభం మండలం కాకర్ల నుంచి మార్కాపురం వస్తుండగా కారు టైరు పంక్చర్ అయ్యింది. దీంతో రోడ్డు పక్కన కారు ఆపి టైరు మార్చుకుంటున్నారు. కంభం నుంచి మార్కాపురం వస్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి కారును ఢీకొట్టింది. దీంతో కారు వెనుక భాగం డ్యామేజి అయింది. ఆ సమయంలో కారులో ఉన్న మహిళకు చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయి.

గుంతలో ఇరుకున్న ఆర్టీసీ బస్సు

● ఇబ్బందులు పడిన ప్రయాణికులు

కంభం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కంభం నుంచి అర్ధవీడు మండలం బొమ్మిలింగం వెళ్తున్న ఆర్టీసీ బస్సు కాకర్ల గ్రామ సమీపంలో రోడ్డు పక్కన గుంతలో దిగబడిపోయింది. దీంతో బస్సు కొద్దిగా ఒరిగిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బస్సులె నిండుగా ఉన్న ప్రయాణికులు ఈ హఠాత్ పరిణామంతో భయాందోళన చెందారు. బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును వెంటనే నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. లేకుంటే బస్సు కాకర్ల డ్యామ్ నుంచి గండిపడి వచ్చిన నీటిగుంటలో పడే ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు. అటువైపు మరో వాహనం ఆలస్యంగా రావడంతో ప్రయాణికులు గమ్యస్థానాలు చేరుకునేందుకు చాలా ఇబ్బందులు పడ్డారు.

బస్టాండ్, అన్న క్యాంటీన్‌లలో తనిఖీ

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆర్టీసీ బస్టాండ్, అన్నా క్యాంటీన్‌లలో మంగళవారం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. బస్టాండ్‌లోని పరిసరాలను పరిశీలించారు. అనంతరం కూల్ డ్రింక్స్ షాపులో వాటర్ బాటిళ్లు, శీతల పానియాలను తనిఖీ చేశారు. ప్రయాణికులకు గరిష్ట ధరల కంటే ఎక్కువకు అమ్మకాలు చేయరాదని సూచించారు. అనంతరం అన్నా క్యాంటీన్‌కు వెళ్లి అక్కడ ఆహార పదార్థాలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కాపురం తహసీల్దార్ కె.చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

లారీ బోల్తా.. ఇరువురికి గాయాలు

కొమరోలు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అల్లీనగరం గ్రామ సమీపంలో అదుపుతప్పి లారీ బోల్తా పడింది. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కడప నుంచి గుంటూరుకు ఐరన్ లోడుతో వెళుతున్న లారీ ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్, క్లీనర్‌లకు గాయాలు కావడంతో గిద్దలూరు వైద్యశాలకు తరలించారు. సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

వరి, మొక్కజొన్న పంటల పరిశీలన

తర్లుపాడు, డిసెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపల్లిలో రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న పంటలను ఏడీఏ బాలాజీ నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా మెట్ట వరిసాగులో ఒక దుప్పకు 22 నుంచి 24 పిలకలు ఉన్నట్లు గుర్తించారు. ఒక కంకిని లెక్కించి 220 గింజలు ఉన్నట్లు తేల్చారు. ప్రస్తుతం వరి కొత దశలో ఉందని, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మొక్కజొన్న పంటలను పరిశీలించి, రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మొక్కజొన్న సాగుచేసే రైతులు కంపెనీల నుంచి అగ్రిమెంట్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జ్యోత్స్నాదేవి, ఏఈవో దేవేంద్రగౌడ్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల తనిఖీ

మార్కాపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రవాణశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని స్కూల్ బస్సులను తనిఖీ చేసినట్లు ఎంవీఐ మాధవ రావు తెలిపారు. మొత్తం 21 బస్సులను తనిఖీ చేసి మూడు బస్సులకు ఎఫ్‌డీఎస్‌ఎస్ లేని కారణంగా నోటీసులు అందించినట్లు తెలిపారు. 10 రోజుల గడువు అనంతరం పునరుద్ధరించుకోకుంటే బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

చోరీ చేసిన బంగారాన్ని పట్టుకున్న పోలీసులు



కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ రామకోటయ్య

కొమరోలు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మహిళ వద్ద నుంచి చోరీ చేసిన 3 తులాల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని, ఇరువురిని అరెస్టు చేసినట్లు గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొమరోలు మండలంలోని గోనేపల్లె క్రాస్ రోడ్డులోని కడప - అమరావతి జాతీయ రహదారిలో గత నెల 11వ తేదీన గోనేపల్లి గ్రామానికి చెందిన ఏలూరి వెంకట సుబ్బమ్మ అనే మహిళ దగ్గర బంగారు తాళిబొట్టు, సరుడును గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. ఈ చోరీ ఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 3 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని గోనేపల్లి గ్రామానికి చెందిన ఏలూరు వెంకట సుబమ్మ భర్త చిన్న సుబ్బయ్య రోడ్డుపై తాను పండించిన బొప్పాయి, అరటి పండ్లను మంచంపై పెట్టుకొని అమ్ముకుంటున్నారు. బంగారు సరుడు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. ఈ మేరకు కడప జిల్లాకు చెందిన బుక్కే సతీష్ నాయక్, మూడే ఆంజనేయులు నాయక్‌లు ఇద్దరు రాయల్ ఎన్‌ఫీల్డ్‌లో వచ్చి ఆమె మెడలోని బంగారు చైన్‌ను లాక్కొని వెళ్లారు. ఈ మేరకు వెంకట సుబ్బమ్మ స్థానిక పోలీసులను ఆశ్రయించగా స్థానిక పోలీసుల విచారణలో బుక్కే సతీష్ నాయక్, మూడే ఆంజనేయులు నాయక్ ఒకే గ్రామానికి చెందిన వారు. వీరు ఈజీగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతోటి శ్రీశైలం వెళ్లి దొంగతనాలు చేసుకుందామని వెళుతుండగా మార్గమధ్యంలోని కొమరోలు మండలంలోని గోనెపల్లి సమీపంలో వెంకట సుబ్బమ్మ మెడలో నుంచి బంగారు సరుడు లాక్కెళ్ళారు. దీనిపై కొమరోలు ఎస్సై నాగరాజు విచారణ చేసి నిందితులను దాడి చేసి పట్టుకొని అరెస్టు చేసినట్లు బుధవారం గిద్దలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. అనంతరం వీరిని గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టారు.

అవీ..ఇవీ..

అత్యవసర సమయాల్లో రక్షణగా శక్తియాప్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శక్తి బృందం సభ్యులు

చినగంజాం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణసాయం పొందేందుకు శక్తియాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ ఏ.హరిబాబు అన్నారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో మండలంలోని పెదగంజాం, రాజుబంగారుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు శక్తియాప్‌పై, గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా, ఆత్మరక్షణ, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై శక్తి బృందం, జిల్లా ఈగల్ టీమ్ సభ్యులు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. చినగంజాం ఎస్ఐ ఎస్.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సభలో హరిబాబు మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో, ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్‌లలో వచ్చే ఫేక్ న్యూస్‌లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మీకు సమస్య వచ్చినప్పుడు హెల్ప్‌లైన్ నెంబర్లు 100, 112కు ఫోన్ చేసి తగు సహాయం పొందాలన్నారు. మహిళలు సెల్‌ఫోన్‌లో యాప్ డౌన్లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా రక్షణ పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో శక్తి బృందం సభ్యులు పీసీకే.సుబ్బారావు, పాఠశాలల హెచ్.ఎంలు. ఎస్.రవి, ఆర్ఎస్‌వీ. పోతురాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

బల్లికురవ, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు తరచూ పర్యవేక్షించాలని, చీరాల ఉపవిద్యాశాఖాధికారి గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, స్థానిక ప్రాథమిక పాఠశాల(హెచ్ఈ)ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. చదువులో వెనకబడి ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. అలానే గురువారం జరిగే మెగాపేరెంట్స్ కమిటీ సమావేశాలకు తల్లిదండ్రులు హాజరయ్యేలా అందరికీ తెలియజేయాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యమైన బియ్యంతో ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ తనిఖీలో ఎంఈవో రమేష్, పాఠశాల హెచ్ఎం సంపతి శ్రీనివాసరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు దరఖాస్తులకు అవకాశం

మండలంలోని కొమ్మినేనివారిపాలెం ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పీఎస్ పోస్టుకు ప్రభుత్వం అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టు నియమకానికి ఉత్తర్వులు వెలువడ్డాయని ఎంఈవో రమేష్‌బాబు తెలిపారు. గురువారం ఉదయం లోపు అన్ని అర్హతులున్న వారు ఉన్నత పాఠశాల హెచ్ఎంకు ధరఖాస్తులు అందజేయాలని కోరారు. స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని అయన తెలిపారు. గౌరవ వేతనం నెలకు రూ. 12,500 గా ఉంటుందని ఈ ఏడాది ముగింపు వరకు వీరు పనిచేస్తారని ఎంఈవో తెలిపారు.

యద్దనపూడి,(మార్టూరు) : యద్దనపూడి మండలంలోని గన్నవరం,పూనూరు,పోలూరు జడ్‌పి హైస్కూల్స్‌లో ఖాళీగా ఉన్న నాలుగు ఉపాధ్యాయ పోస్టులకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల కోసం నియామకాలు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గన్నవరం, పూనూరు జడ్పీ హైస్కూళ్లలో స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్‌పోస్టుల కోసం, పోలూరులో స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్‌పోస్టు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పోస్టుల కోసం ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9908080789 నంబరును సంప్రదించాలన్నారు.

స్వర్ణ(పర్చూరు) : కారంచేడు మండలం స్వర్ణ జిల్లా పరిషత్ హైస్కూల్లో సోషల్ సబ్జెక్టు భోదించేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో ఎం.వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మండలానికి సంబంధించి అకడమిక్ ఇన్‌స్టక్టర్‌గా ఒక్కపోస్టు మంజూరైందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీ మెరిట్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

చినగంజాం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని పూలవారిపాలెం గ్రామంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో డీఆర్‌డీఏ వెలుగు ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఏపీఎం గద్దె పెదసుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు హాజరు కానున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 350 మందికి చెవిటి మిషన్లు, నడుం బెల్టులు, హ్యాండ్ స్టిక్స్, మోకాలు బెల్టులు, మెడ పట్టీలు, వీల్ చైర్స్‌లను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదగా పంపిణీ చేయనున్నట్లు ఏపీఎం తెలిపారు.

పంచాయతీలో పచ్చదనానికి శ్రీకారం

మార్టూరు,డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి): మార్టూరు పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మామిడి మొక్కలను నాటారు. కార్యక్రమంలో పంచాయతీ ఈ వో తన్నీరు శ్రీనివాసరావు, హర్షవర్దన్, కామినేని జనార్దన్, కన్నెగంటి శ్రీనివాసరావు, రోటరీ సభ్యులు మాదాల సాంబ శివరావు, జాష్టి సాంబశివరావు, మోటుపల్లి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీను మృతదేహానికి ఎస్సై ఘన నివాళి



శ్రీను మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎస్సై జీవీ చౌదరి

పర్చూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు పోలీసు స్టేషన్‌లో స్వీపర్‌గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో డ్రైనేజ్ కాలువలో పడి మృతి చెందిన రాఘూరి శ్రీను భౌతికకాయానికి ఎస్సై జీవీ.చౌదరి మంగళవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి, వారి ఆర్థిక పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. దహన సంస్కారాలకు కావల్సిన ఆర్థిక సహాయాన్ని ఎస్సై అందజేశారు. సేవా దృక్పథంతో ఉన్న వ్యక్తి ఇలా అకాల మృతి చెందడం బాధకరమన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై పులి గోపీ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

వేటపాలెం(చీరాల), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇసుక రవాణా సాగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు హెచ్చరించారు. 216 జాతీయ రహదారిలో అక్రమంగా ఇసుక రవాణా సాగిస్తున్న ట్రాక్టర్‌ను ఆర్డీవో స్వయంగా పట్టుకుని వేటపాలెం పోలీసులకు అప్పగించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అనుమతులతోనే రవాణా సాగించాలని హెచ్చరించారు.

ఇటుక బట్టీలకు గడ్డుకాలం..

- పెరిగిన తయారీ వ్యయం.. తగ్గిన ధరలు
- మూత పడుతున్న ఇటుకబట్టీలు

అద్దంకి, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి): ఇటుకబట్టీ పరిశ్రమకు గడ్డుకాలం ఏర్పడింది. దశాబ్దకాలం క్రితం అద్దంకి ప్రాంతంలో 100కు పైగా ఇటుక బట్టీలు ఉన్నాయి. ప్రస్తుతం 50 ఇటుక బట్టీలు కూడా లేని పరిస్థితి. ఇటీవల వరకు 60 వరకు ఇటుకబట్టీలు ఉన్నాయి. గత ఏడాది చవిచూసిన నష్టాలతో 10 మంది వరకు ఇటుక తయారీ విరమించుకున్నారు. ఇటుక తయారీ ముమ్మరంగా చేయాల్సిన సమయంలో పలువురు బట్టీల నిర్వహకులు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. గతంలో అద్దంకి ప్రాంతం ఇటుక రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాలకు ఎగుమత య్యేది. ప్రస్తుతం కూడా పలు ప్రాంతాలకు ఎగుమతి జరుగుతున్నా.., ఆశించిన స్థాయిలో లేదు. అదే సమయంలో స్థానికంగా కూడా వినియోగం పూర్తిగా తగ్గిపోయింది. దీంతో తయారైన ఇటుకను తగ్గింపు ధరలకే అమ్మకాలు చేస్తున్నారు. గత ఏడాది ఫిబ్రవరి నెలలో వెయ్యి ఇటుకలు ధర రూ.7 వేల నుండి రూ.7,200 వరకు ఉంది. ప్రస్తుతం వెయ్యి ఇటుకల ధర రూ.5,500 నుంచి రూ.6 వేల వరకు పడిపోయింది. వెయ్యి ఇటుక తయారీకి అన్ని ఖర్చులు కలిపి రూ.6,500 అవుతుంది. దీనికి తోడు కూలీలకు, తయారీ కి వినియోగించే వివిధ సామగ్రికి ముందుగానే డబ్బులు చెల్లించాల్సి రావడం మరింత భారంగా మారిందని ఇటుక బట్టీల యజమానులు వాపోతు న్నారు. నవంబరు మొదటివారం నుంచే ఇటుక తయారీ ముమ్మరంగా చేపట్టాల్సి ఉండగా, ఈ ఏడాది నవంబరు నెల చివర నాటికి కూడా తయారీ పనులు అంతంత మాత్రంగానే ప్రారంభమయ్యాయి. ఇటుక తయారీ కూలీల ఖర్చు, ఇటుక కాల్చేందుకు వినియో గించే బొగ్గు, పొట్టు ధరలు కూడా ఇబ్బడిముబ్బడి గా పెరిగాయి. దీంతో గత ఏడాది తీ వ్ర నష్టాలు రావటంతో సుమారు 10 మంది ఇటుక బట్టీల యజమానులు నిల్వ ఉన్న ఇటుకలను అమ్ముకుంటే చాలు అనే ఆలోచనతో ఉన్నారు. మిగిలిన ఇటుక బట్టీల యజమానులు మాత్రం ఎన్నో సంవత్సరాల నుండి చేస్తున్న వ్యాపారాన్ని వదిలి వెళ్ల లేక, వేరే వ్యాపారాలు చేయలేక, మంచి రోజులు రాక పోతాయా అన్న ఆలోచనతో ఇటుక తయారీకి సిద్ధమయ్యారు. గత ఏడాది తయారీ చేసిన ఇటుక లో సుమారు సగ భాగం నిల్వలు ఉండడంతో గత ఏడాది తయారు చేసిన దానిలో సగం మాత్రమే తయారీ చేసేందుకు సిద్దం అవుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు, మూడు సంవత్సరాలలో ఇటుక బట్టీలు మరింత తగ్గే అవకాశం ఉందని ఇటుక బట్టీల యజమానులు వాపోతున్నారు.



బట్టీలో తయారీలో ఉన్న ఇటుకలు



తిమ్మాయపాలెం వద్ద ఉన్న ఇటుక బట్టీలు

పోస్టర్ ప్రజెంటేషన్ రాష్ట్రపోటీలకు ఎంపిక



పి.అంకమ్మ, వై.వర్షశ్రీ, పి.ఈమలమణికంఠ

పంగులూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండమంజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగిన పలు పోటీలలో ఉత్తమ ప్రతిభచాటారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పి. అంకమ్మ జిల్లాస్థాయి పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. ఇదే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఈమల మణికంఠ పోస్టర్ ప్రజంటేషన్ పోటీలలో జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం సాధించాడు. జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో 8వ తరగతి విద్యార్థిని వై.వర్షశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచింది. జిల్లా స్థాయిలో ప్రథముడుగా నిలిచిన పి.అంకమ్మ ఈనె 27న రాష్ట్ర స్థాయిలో జరిగే పోస్టర్ ప్రజంటేషన్ పోటీలలో పాల్గొన నున్నాడు. జిల్లాస్థాయిలో ప్రతిభచాటిన పాఠశాల విద్యార్థులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాసరావు, పి.కాలేషావలి, పి.చంద్రశేఖర్, గణిత ఉపాధ్యాయుడు ఎస్‌కే.అబ్దుల్ సమద్‌లను పాఠశాల హెచ్ఎం ఐ.అనిత, గ్రామపెద్దలు ఉపాధ్యాయులు మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో అభినందించారు.

దేవాలయాల పునరుద్ధరణకు నిధులు

అద్దంకి, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ఆరు దేవాలయాల పునరుద్ధరణకు సర్వశ్రేయా పథకం నుంచి రూ..02 కోట్లు మంజూరైనట్లు విద్యుత్‌శాఖ మం త్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకి మండలంలోని ధర్మవరం భీమ లింగేశ్వరస్వామి దేవస్థానానికి రూ.53.33 లక్షలు, సంతమాగులూరు మండలం కుందుర్రులో భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవాలయానికి రూ.1,16,67,000లు, జెపంగులూరు మండలం రేణంగివరంలో మూల స్థానేశ్వరస్వామి దేవాలయానికి రూ.72 లక్షలు, బల్లికురవ లోని రామాలయం, ఆంజనేయస్వామి దేవాలయానికి కోటి రూపాయలు, అద్దంకి మండలం రాళ్లపల్లి లోని వీరాంజనేయస్వామి దేవాలయానికి రూ.33.33 లక్షలు, నాగులపాడులోని వేణు గోపాలస్వామి దేవాలయానికి రూ.26.67 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఆయా దేవాలయాలకు గ్రామస్థుల వాటాగా రూ.1 83 కోట్ల రూపాయలు విరాళాలు చెల్లించనున్నారు.

దూపదీప నైవేధ్యానికి రెండు దేవాలయాల ఎంపిక

నియోజకవర్గంలో తక్కువ ఆదాయం వచ్చే రెండు దేవాలయాలను దూపదీప నైవేధ్యం పథకం కింద ఎంపిక చేసినట్లు మంత్రి రవికుమార్ తెలిపారు. .జె.పంగులూరు మండలంలోని తక్కెళ్ళపాడులో పోలేరమ్మ తల్లి దేవాలయం, అద్దంకి మండలంలోని ఉప్పలపాడులో రేణుకాదేవి దేవాలయాలకు దూపదీప నైవేద్యం నిధుల కింద నెలకు రూ.10 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్చకులకు 7 వేలు, పడితరం కింద రూ.3 వేలు అందజేయనున్నారు.

పర్చూరు-పూరిమెట్ల రోడ్డుకు నిధులు

అద్దంకి: పర్చూరు- పెదజాగర్లమూడి- పూరిమెట్ల రోడ్డు (పీపీపీ రోడ్డు)లో అద్దంకి నియోజకవర్గ పరిధిలో 15.745 కి.మీ దూరం మరమ్మతులకు రోడ్లు, భవనముల శాఖ నుంచి రెండు విడతలుగా రూ.10.70 కోట్లు మంజూరయ్యాయని మంత్రి రవికుమార్ తెలిపారు. ఈ నిధులతో వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను మంత్రి రవికుమార్ ఆదేశించారు.

‘కౌశల్’తో ఉద్యోగ కల్పనకు మరో అడుగు



కౌశల్ పరీక్షను పరిశీలిస్తున్న ఎంపీడీవో

చీరాల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు, సచివాలయాల్లో కంప్యూటర్ ఆధారిత కౌశలం(వర్క్ ఫ్రం హోం) పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ సిబ్బంది ద్వారా గతంలోనే నిరుద్యోగుల వివరాలను సేకరించి తదనుగుణంగా వీరికి మొదటి ఫేజ్‌లో కొంత మందికి, సెకండ్ ఫేజ్‌లో మిగిలిన వారికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఫస్ట్ ఫేజ్ పరీక్షలు మంగళవారం నుంచి ఈనెల 6వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందులో పాల్గొన్న అభ్యర్థులకు ఉదయం ఒకసారి లేదా సాయంత్రం మరొకసారి ఈ రెండు సమయాల్లో వారికి వెసులుబాటు సమయాన్ని అధికారులు అందుబాటులో ఉంచారు. పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థులకు వారి వ్యక్తిగత నైపుణ్యాల ఆధారంగా పరీక్షలు పూర్తవగానే మార్కులు స్క్రీన్‌పై కనిపించేలా ఏర్పాట్లు చేశారు. అర్హులకు త్వరలోనే వివిధ కంపెనీలు ఎంపిక చేసు కుని ఉద్యోగ కల్పన చేయ నున్నాయి. అయితే వీటి వలన గృహిణీలకు, నిరు ద్యోగ యువతీ యువకు లకు చక్కని భరోసా అందనుంది. సాంకేతిక కారణాల్లో మంగళవారం పరీక్ష రాయలేని వారికి బుధవారం నిర్వహించ నున్నారు.

ఇంకొల్లు : జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎనిమిదవ తరగతి కౌశల్ ట్యాలెంట్ టెస్టులో దుద్దుకూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. దుద్దుకూరు ఆచార్యరంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆంధ్ర మేఘన జిల్లాస్థాయిలో జరిగిన కౌశల్ ప్రతిభా పరీక్షలో ద్వితీయ స్థానం సాధించింది. మేఘనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటారి భాస్కరరావు, విద్యాకమిటీ చైర్మన్ జరుగుల బాలకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

కమ్ముకున్న మేఘాలు.. కలత చెందుతున్న రైతులు

పర్చూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : తుఫాను ప్రభావంతో మేఘాలు కమ్ముకొస్తుండడం, చలిగాలులు వీయడంతో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు రైతులను కలవరపరుస్తున్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మూడువంతులకు పైగా ఖరీఫ్‌లో రైతులు పంటలను సాగుచేయలేకపోయారు. దీంతో పర్చూరు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో రబీలో సాగువిస్తీర్ణం గణనీయంగా పెరిగింది. మొక్కజొన్న, శనగ, మిర్చి తదితర పంటల సాగు రెండు వారాలనుంచి ఊపందుకుంది. ప్రస్తుతం ఆయా పైర్లు మొలక దశలో ఉండడంతో బారీ వర్షాలు కురిస్తే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. దీనికి తోడు అదును దాటిపోతుండటంతో అన్నదాతలు ఒకింత కలవరానికి గురవుతున్నారు. మొంథా తుఫానులతో పర్చూరు సబ్‌డివిజన్‌లోని కారంచేడు మండలంలో మాగాణి దెబ్బతిని సాగు చేయలేక ఇప్పటికే అనేక మంది రైతులు వదిలేశారు. అలాంటి భూములు అన్నీ బీడులుగా మారాయి. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో భారీ వర్షం కురిస్తే వ్యవసాయం ప్రశ్నార్ధకంగా మారుతుందని అన్నదాతలు అంటున్నారు. అయితే కొద్దిపాటి వర్షం కురిస్తే మాత్రం రైతులకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. ఏ మేరకు తుఫాను అన్నదాతలపై ప్రభావం చూపుతుందో వేచిచూడాల్సిన పరిస్థితి.

పొదిలి నగరవనాన్ని పరిశీలించిన డీఎఫ్‌వో

కొనకనమిట్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చినారికట్ల జంక్షన్ సమీపంలోని పొదిలి నగర వనాన్ని డీఎఫ్‌వో కె.వినోద్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనకనమిట్ల మండలం, తర్లుపాడు మండలంలో గల నగర వనాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నగరవనాల్లో ఉన్న సౌకర్యాలను మెరుగుపరిచి రహదారి వెంట వెళ్లే వారిని, వనాలకు వచ్చే వారిని ఆకర్షించే విధంగా మరికొన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వాటిలో పెద్దవారు ఊగేందుకు ఊయలలు, చిన్నపిల్లల కోసం ఆటవస్తువులతో పాటు సందర్శకుల కోసం క్యాంటీన్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ముఖద్వారాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు.

ఎస్సీ కమిషన్ సేవలు పార్టీలకు అతీతం

- సామాజిక చైతన్యంతోనే దళితులకు సమన్యాయం
- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహార్



జవహర్‌ను సన్మానిస్తున్న అధికారులు, నేతలు

సంతమాగులూరు డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : దళిత సామాజిక వర్గాలు చైతన్యం అయినప్పుడే సామాజిక సమన్యాయం అందుతుందని మాజీమంత్రి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్. జవహార్ అన్నారు. త్రిపురాంతకంలో మంగళవారం పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఆయన సంతమాగులూరు మండల అధికారుల విన్నపం మేరకు మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక అధికారులు నాయకులు కార్యకర్తలతో కొద్దిసేపు గడిపారు. తాను టీడీపీ నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిఫార్సు మేరకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ అయ్యాన న్నారు. తాను చైర్మన్ పదవిలో ఉన్నంతవరకు తమ సేవలను పార్టీలకతీతంగా సాగుతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకతీతంగా దళితులకు న్యాయం చేయడమే తమ లక్ష్యం అన్నారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి పార్వతీపురం లాంటి ప్రదేశాల్లో ఇప్పటికీ కుల వివక్ష నడుస్తుండటం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు ఎన్నిమారినా కుల వివక్షతను రూపుమాపడం కష్టతరం అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను స్థానిక అధికారులు తహసీల్దార్ కే.రవిబాబు, ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, ఎంఈవో వేమవరపు కోటేశ్వరరావు, సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, టీడీపీ మండల అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి, వివిధ గ్రామాల నాయకులు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆయన్ను సన్మానించారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



విద్యార్థుల్లో అవగాహన పెంచుతున్న శక్తీ టీం సిబ్బంది

కొత్తపేట(చీరాల), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం వలన చక్కని ఫలితాలు పొందుతామని శక్తి టీం ప్రతినిధులు చెన్నుపాటి సునీత, బి.ధనలక్ష్మీ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం వేటపాలెం మండల పరిధిలోని వడ్డెసంఘం ప్రాథమిక పాఠశాలలో చిన్నారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెడుమార్గాల నియంత్రణకు అలవరచుకోవాల్సిన ఏకాగ్రతను సూచించారు. అలాగే కొత్తపేట పరిధిలోని పలు దుకాణాల్లో గంజాయి, ఇతర మత్తుపదార్థాల వినియోగాలపై తనిఖీలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- డివిజన్ పరిపాలన కార్యాలయం రెండు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు వినతి
- మంత్రి గొట్టిపాటితో చర్చించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : చీరాల డివిజన్ పరిధిలో ఇక విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఎమ్మెల్యే కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈక్రమంలో ఇటీవల కాలంలో చీరాల పరిధిలో తలెత్తుతున్న విద్యుత్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. చీరాల్లో ఒక విద్యుత్ పరిపాలన కార్యాలయంతో పాటు రెండు నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణాలు ఏర్పాటు చేసేందుకు మంత్రి అంగీకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తద్వారా దాదాపుగా విద్యుత్ సమస్యలకు పరిష్కారం కానుంది.

నేడు శింగరకొండలో హనుమత్ వ్రతం

- ఇరుముడులు సమర్పించనున్న దీక్షా భక్తులు

అద్దంకి, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): శింగరకొండలో బుధవారం హనుమత్‌వ్రతం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. హనుమత్‌వ్రతం సందర్భంగా ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని పలు గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు బుధవారం శింగరకొండలో ఇరుముడులు సమర్పించి దీక్షలు విరమించనున్నారు. మంగళవారం సాయంత్రానికే పలువురు భక్తులు శింగరకొండకు చేరుకున్నారు. బుధవారం ఉదయం 6-30 గంటలకు దీక్షాభక్తులతో ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం దీక్షా భక్తులు ఇరుముడులు సమర్పించనున్నారు. ఉత్సవమూర్తులు అభిషేకం, హనుమత్‌వ్రతం పూజలు, మన్యుసూక్త హోమం నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు, ఈవో తిమ్మానాయుడు లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి, దీక్ష విరమణ నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం



సాయం అందజేస్తున్న టీడీపీ నేత మన్నే రామారావు

మేదరమెట్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అరుదైన కంటి వ్యాధితో బాధపడుతున్న నందిగామ తన్విఉమశ్రీకి ప్రకాశం జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు మన్నే రామారావు రవ్వవరపు అపర్ణలు, మరికొంత మంది దాతల సహకారంతో ఉమశ్రీకి మంగళవారం రూ.75 వేల ఆర్థికసాయం అందజేశారు. మేదరమెట్లకు చెందిన శ్రావణ్‌కుమార్ కుమార్తె తన్విఉమశ్రీ అరుదైన కంటివ్యాధితో బాధపడుతోంది. దీంతో ఉమశ్రీ కంటి ఆపరేషన్‌కు రూ.4 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని హైదరబాద్‌లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులు తెలిపినట్లు ఉమశ్రీ తండ్రి తెలిపారు. దీంతో దాతలు స్పందించి రూ.75 వేలను అందించినట్లు తెలిపారు. మరికొందరూ దాతలు ముందుకు వచ్చి ఉమశ్రీ ఆపరేషన్‌కు సహకరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మన్నే దుర్గారావు, మాజీ సర్పంచ్ బొల్లేపల్లె సుబ్బారావు, గండవరపు నారాయణస్వామి, మన్నే యుగంధర్, మన్నే ప్రసాద్, మన్నం వెంకటేశ్వర్లు, బొల్లినేని వంశీకృష్ణ, మన్నే కాంత్రి, తదితరులు పాల్గొన్నారు. కాగా చిన్నారి ఆరోగ్యం కోలుకోవాలని శివాలయం పూజారి ప్రత్యేక ఆశీర్వాదం అందజేశారు.

నేడు ఎర్రబాలెంలో మంత్రి రవికుమార్ పర్యటన

మేదరమెట్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ఉదయం 10.30 గంటలకు మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.


13న ఎడ్ల బలప్రదర్శన పోటీలు

కంభం, డిసెబరు 2 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం తురిమెళ్ల గ్రామంలో శ్రీ ఈశ్వరమ్మ ఆరాధన పండుగ సందర్భంగా ఈనెల 13వ తేదీ రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు న్యూ కేటగిరీ సైజు బండలాగుడు పందెంలో గెలుపొందిన ఎడ్లజతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20వేలు, నాల్గవ బహుమతి రూ.10వేలు, ఐదవ బహుమతి రూ.5వేలు ఇవ్వనున్నట్లు వివరించారు. పోటీల్లో పాల్గొనే ఎడ్ల యజమానులు ఈనెల 13వ తేదీలోపు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించాలని, వివరాలకు 9866710054 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

శుభ్రంగా ఉంచాలి

గిద్దలూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొంగళవీడు పంచాయతీలో రోడ్లను, కాలువలను ఎంపీడీవో సీతారామయ్య పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్లు, కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, సేకరించిన చెత్తను దూరంగా వేయాలని, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని శానిటేషన్ సిబ్బందికి ఆయన సూచించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
జిల్లా వార్తలు
బుధవారం 3 డిసెంబరు 2025



ఓపెన్ స్కూళ్లలో తత్కాల్ అడ్మిషన్లకు అవకాశం

నెల్లూరు(విద్య), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్)లో 2025-26 విద్యాసంవత్సరానికి టెన్త్, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశానికి తత్కాల్ అడ్మిషన్ పొందేందుకు అవకాశం కల్పించినట్లు డీఈవో డాక్టర్ ఆర్ బాలాజీరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యాసకులు అడ్మిషన్స్ పొందేందుకు ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించడంతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను సంబంధిత ఏఐ సెంటర్‌కు సంబంధించిన ఏఐ కోఆర్డినేటర్‌లకు సమర్పించి అడ్మిషన్‌ను ధ్రువీకరించుకోవాలని సూచించారు. తత్కాల్ అడ్మిషన్‌కు రెగ్యులర్ అడ్మిషన్ ఫీజుతోపాటు అదనంగా రూ.600 చెల్లించి ఈనెల 6వతేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

విభజన జరగనున్న పంచాయతీలు


మండలం	ప్రస్తుతం	ప్రతిపాదన
మనుబోలు	వీరంపల్లి	రాజోలుపాడు
మనుబోలు	వడ్లపూడి	గొట్లపాలెం
వెంకటాచలం	అనికేపల్లి	గొలగమూడి
వెంకటాచలం	తిక్కవరప్పాడు	జోసఫ్‌పేట
వెంకటాచలం	కసుమూరు	శ్రీరామపురం
పొదలకూరు	తాటిపర్తి	నల్లపాలెం
సంగం		సిద్ధిపురం, అనసూయనగర్
చేజర్ల	నూతక్కవారికండ్రిగ	గాలిపాలెం
మర్రిపాడు	చిన్నమాచనూరు	కదిరినేనిపల్లి, నాగరాజపాడు, నేర్దనంపాడు
కొడవలూరు	యల్లాయపాలెం	రామాపురం
కొడవలూరు	కమ్మపాలెం	చంద్రశేఖరపురం
జలదంకి	బ్రాహ్మణక్రాక	బీకే అగ్రహారం
కొండాపురం	కొండాపురం	హనుమకొండపాలెం
కొండాపురం	సాయిపేట	మహేశ్వరపురం
కొండాపురం	గోనుగంపేట	ఆదిమూర్తిపాలెం
కలిగిరి	కలిగిరి	జిర్రావారిపాలెం
కలిగిరి	కృష్ణారెడ్డిపాలెం	నరసారెడ్డిపాలెం
వింజమూరు	బుక్కపురం	చంద్రపడియ
గుడ్లూరు	మోచర్ల	తెట్టు
గుడ్లూరు	చిన్నలత్రిపి	జానకంపేట
గుడ్లూరు	పరకొండపాడు	వడ్లమూడివారిపాలెం
వీవీపాలెం	చుండి	కాకర్లవారిపాలెం
లింగసముద్రం	లింగపాలెం	రోళ్లపాడు
లింగసముద్రం	పెంట్రాల	చెమలపెంట, రాళ్లపాడు
ఉలవపాడు	ఉలవపాడు	కే రాకుపాలెం
ఉలవపాడు	బీమవరం	కే రాజుపాలెం
ఉలవపాడు	కరేడు	అలగాయపాలెం
ఉలవపాడు	మన్నేకోట	మన్నేకోట సౌత్
ఉలవపాడు	పెద్దపట్టపులం	రెడ్డిపాలెం
కందుకూరు	పాలూరు దొండపాడు	దొండపాడు
కలువాయి	కనుపూరుపల్లి	కనుపూరుపల్లి
కలువాయి	చవటపల్లి	వెదనపర్తి
బోగోలు	నాగులవరం	సీజీవీ కండ్రిగ
దగదర్తి	చెన్నూరు	కట్టుబడిపాలెం, తిమ్మారెడ్డిపాలెం
దుత్తలూరు	బైరవరం	జంగాలపల్లి

జిల్లాలో టెక్స్‌టైల్ పార్కుకు
కేంద్రం ఆమోదం
వివరాలు 6లో..

కొత్త పంచాయతీలకు
వేళాయె!

- ఏర్పాటుకు అవకాశం కల్పించిన ప్రభుత్వం
- జిల్లాలో 39 పంచాయతీల విభజనకు దరఖాస్తు

నెల్లూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ సందడి మొదలైంది. కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు



ఇవ్వడంతో భారీగా దరఖాస్తులు అందుతున్నాయి. స్థానిక రాజకీయ, భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా కొత్త పంచాయతీల ఏర్పాటుకు ఆయా ప్రాంత వాసులు ఆసక్తి చూపుతున్నారు. కొత్త పంచాయతీల ఏర్పాటుకు ఈ దఫా ప్రభుత్వం రెండు ప్రధాన నిబంధనలు తీసుకొచ్చింది. ప్రస్తుతమున్న పంచాయతీ పరిధిలోని ఏదైనా మజారా ఆ పంచాయతీ కేంద్రానికి మూడు కిలోమీటర్లకుపైగా దూరంలో ఉంటే అటువంటి వాటిని కొత్త పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించారు. అలానే ఏదైనా హ్యాబిటేషన్ లేదా హ్యాబిటేషన్లు కలిసి పంచాయతీగా ఏర్పాటు కావాలనుకుంటే అక్కడి జనాభా మూడు వేలకుపైగా ఉండాలని నిబంధన విధించింది. అయితే ఈ రెండో నిబంధన ప్రకారం జిల్లాలో మూడు వేల జనాభా కలిగిన హ్యాబిటేషన్లు లేవు. కానీ మొదటి నిబంధన ప్రకారం పంచాయతీ కేంద్రానికి మూడు కిలోమీటర్లకు పైగా దూరంలో ఉండే హ్యాబిటేషన్లు చాలానే ఉన్నాయి. ఇటువంటి వాటిని కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయాలనుకుంటే ఆయా గ్రామస్థులు గ్రామసభ పెట్టుకొని దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇప్పటికే జిల్లాలోని 20 మండలాల నుంచి 35 గ్రామ పంచాయతీలను విభజించేందుకు దరఖాస్తులు అందాయి. వీటి విభజన ద్వారా 39 పంచాయతీలు ఏర్పాటు చేసేందుకు గానూ ప్రతిపాదనలు జరుగుతున్నాయి. ఈ దరఖాస్తులను పంచాయతీ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇప్పటి కే 12 కొత్త పంచాయతీల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధమై ప్రభుత్వానికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి.

● పెరగనున్న ప్రజాప్రతినిధుల సంఖ్య

గత ఎన్నికలలోనే పంచాయతీల విభజన జరిగినా ఇప్పుడు మాదిరిగా ఇంత భారీ స్థాయిలో కొత్తవి ఏర్పాటుపై కసరత్తు జరగలేదు. దరఖాస్తులన్నింటినీ

- మిగతా 5వ పేజీలో...

తప్పిన ముప్పు!

- మధ్యాహ్నం నుంచి తగ్గి.. రాత్రి మళ్లీ మొదలైన వాన
- పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు
- ప్రధాన జలాశయాల్లో పుష్కలంగా నీరు
- లోతట్టు ప్రాంతాల్లోని పొలాల్లో నీట మునిగిన పైరు
- నష్టం అంచనాల తయారీలో వ్యవసాయ శాఖ

నెల్లూరు (హరనాథపురం), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : 'దిత్వా' తుఫాన్ ముప్పు జిల్లాకు తప్పింది. ఈ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో మూడు రోజులపాటు వర్షాలు కురిశాయి. అయితే, మంగళవారం మధ్యాహ్నం నుంచి వరుణుడు కరుణించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, రాత్రి నుంచి మళ్లీ వాన మొదలైంది. కురిసిన వర్షాలకు జిల్లాలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తుండగా, ప్రధాన జలాశయాలు అయిన సోమశిల, కండలేరు, రాళ్లపాడు రిజర్వాయర్లతోపాటు చెరువుల్లో నీరు పుష్కలంగా వచ్చి చేరుతోంది. కాగా, తుఫాన్ ప్రభావంతో జిల్లా యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటంతో ప్రజలకు పెద్దగా ఇబ్బందులు కలగలేదు. లోతట్టులో ఉన్న పంట పొలాలు నీట మునిగాయి. వరినారు మళ్లు నీట మునగడంతో రైతులు నష్టపోయారు. వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా నష్ట అంచనాలను తయారుచేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. అయితే, వాయుగుండం ప్రభావంతో బుధవారం కూడా పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం సూచనలు చేసింది. కాగా, జిల్లాలో మంగళవారం సగటు వర్షపాతం 1.8 మి.మీగా నమోదైంది. అత్యధికంగా కోవూరులో 14.8 మి.మీ, అత్యల్పంగా జలదంకిలో 1.2 మి.మీ వర్షం కురిసింది. ఐదు మండలాల్లోని 26 గ్రామాల్లో 333 మంది రైతులకు చెందిన 81 హెక్టార్లలో వరినారు, 208 హెక్టార్లలో వరిపైరు నీట మునిగినట్లు వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా వేసింది.



కలువాయి : జడ్పీ హైస్కూల్ ఎదుట వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన రోడ్డు





చిరుతలెన్ని!?

నేటి నుంచి జిల్లావ్యాప్తంగా జంతు గణన ● 10వతేదీ వరకు సర్వే ● 74 బీట్లు.. 222 మంది సిబ్బందితో లెక్కింపు

నెల్లూరు (వెంకటేశ్వరపురం) / మర్రిపాడు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : దేశ వ్యాప్తంగా ఒకేసారి చేపట్టే ఈ ఆల్ ఇండియా టైగర్ సెన్సెస్ ఎస్టిమేషన్ 2026 (ఏఐటీఈ) సర్వే డిసెంబరు 1 నుంచి 8వ తేదీ వరకు జరుగుతున్నది. అయితే నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో దిత్వా తుఫాన్ నేపథ్యంలో ఈ సర్వే ప్రారంభం కాలేదు. ప్రస్తుతం తుఫాను బలహీన పడటంతో బుధవారం నుంచి సర్వే ప్రారంభించనున్నట్లు అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలో బుధవారం నుంచి 10వ తేదీ వరకు సర్వే జరగనున్నది. ప్రతి నాలుగేళ్లకోసారి దేశవ్యాప్తంగా పులుల గణన చేపడతారు. ఇప్పటిదాకా ఐదు సార్లు ఈ గణన జరగ్గా, ప్రస్తుతం 6వ సారి పులులను లెక్కించనున్నారు. అటవీ శాఖ రూపొందించిన ప్రత్యేక యాప్ (యలాజికల్ సైన్స్ యాప్) ద్వారా ఈ సర్వే చేపడతారు. కాగా, జిల్లావ్యాప్తంగా సుమారు 2.81 లక్షల హెక్టార్లలో అటవీ విస్తీర్ణం ఉంది. నెల్లూరు, కావలి, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి ఐదు రేంజ్‌ల పరిధిలో 74 బీట్‌లలో ఈ సర్వే చేపట్టనున్నారు. బీట్‌కు ముగ్గురు చొప్పున 222 మంది అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఈ సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొననున్నారు.



సర్వే ఎలా చేయాలో అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇస్తున్న నిపుణులు

ఈ సర్వే ఎంతో ఉపయోగం



ఆల్ ఇండియా టైగర్ సర్వే డిసెంబరు 1 నుంచి 8వ తేదీ వరకు చేయల్సి ఉంది. అయితే దిత్వా తుఫాను కారణంగా బుధవారం నుంచి జిల్లాలో సర్వే చేస్తాము. ఈ సర్వే ద్వారా పులలతోపాటు అన్నీ రకాల జంతువులు, పక్షుల లెక్కలూ తేలనున్నాయి. అంతేగాక అడవుల్లో ఉన్న ఎలాంటి పరిస్థితులైనా పూర్తిగా పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది.

- మహబూబ్ బాషా, అటవీ శాఖ డీఎఫ్‌వో

ఇప్పటికే రెండు పెద్ద పులులు

జిల్లాలో ఎక్కువగా చిరుతలు మాత్రమే ఉన్నాయి. తొలిసారి గతేడాది మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి ప్రాంతంలో పెద్దపులి ఓ కారుపై దాడి చేయడంతో పెద్దపులుల సంచారం జిల్లాలో ఉన్నట్లు గుర్తించారు. దీంతో అనుమానిత అటవీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పెద్దపులల జాడ ఉన్నట్లు స్పష్టంగా నిర్ధారణ అయింది. నెల్లూరు, కడప జిల్లాల సరిహద్దులో పెద్దపులులు సంచరిస్తున్నట్లు గుర్తించారు. నల్లమల ఫారెస్ట్ నుంచి ఈ పులులు వచ్చినట్లు గుర్తించారు. ఇక గతంలో జరిగిన సర్వేలో దాదాపు 70కిపైగా చిరుతలు జిల్లాలో ఉన్నట్లు గుర్తించారు. వీటితోపాటు ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, చుక్కల జింకలు, అడవిపందులు, కృష్ణజింకలు, కొమ్ముల జింకలు, కోతులు, కొండముచ్చులు, అడవి పిల్లులు, ఉడుములు, పాములు, నెమళ్లు, దుప్పిలు, చింపాంజీలు, పోంగలిన్‌లు, అడవి దున్నలు, కుందేళ్లు, కొండచిలువలు, అనేక రకాల పక్షులు వేల సంఖ్యలో ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వే ద్వారా మే నెల తరువాత జంతుగణన నూతన లెక్కలు తేలనున్నాయి. అటవీ ప్రాంతాల్లో జంతు సంపద వృద్ధి చెందిందా.. లేదా అనే లెక్కలు ఈ సర్వే ద్వారా తేలనున్నాయి.

● సర్వే ఇలా...

8 రోజులపాటు జరిగే సర్వేలో మొదటి మూడు రోజులు అన్నీ బీట్‌లలో తిరుగుతూ కంటితో చూసిన దృశ్యాలను, వివరాలను నమోదు చేస్తారు. ఆ తరువాత 2 రోజులు ఈ వివరాలను ప్రత్యేక యాప్‌లో నిక్షిప్తం చేస్తారు. చివరి మూడు రోజులు అదే బీట్‌లలో తిరు గుతూ జంతువుల పెంటికలు, పాద ముద్రల గుర్తులను సేకరించి భద్రపరు స్తారు. జంతువులు నేరుగా కనిసిస్తే ఫొటోలు తీస్తారు. లేదా చెట్ల రాపిడి, పెంటికలు తదితరాలకు గుర్తిస్తారు. అడవుల్లో తిరిగే వారి నుంచి కూడా సమాచారం సేకరిస్తారు. పులుల గణన ప్రధానమైనా ఇతర జంతువులతో అన్నీ అంశాలను సర్వేలో గుర్తిస్తారని ఆత్మకూరు రేంజ్ అటవీ శాఖ అధికారి శేఖర్ తెలిపారు. అయితే, ఇంతటితో ఈ సర్వే అయిపోదు. జిల్లావ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో దాదాపు 250 అత్యాధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. మే నెల చివరి వరకు ఈ కెమెరాల్లో చిక్కిన దృశ్యాలను బట్టి జిల్లాలో పెద్దపులులు ఎన్ని ఉన్నాయో లెక్క తేలుస్తారు. పెద్దపులుల గురించే కాకుండా అన్నీ రకాల జంతువులు, పక్షులు, వన్యప్రాణులు లెక్క రానున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.



మర్రిపాడు : అటవీ ప్రాంతంలో సీసీ కెమెరాలు అమర్చుతున్న అటవీ శాఖ సిబ్బంది

నెల్లూరు మేయర్‌పై
18న అవిశ్వాసం

- తేదీ ఖరారు చేసిన కలెక్టర్ శుక్లా
- సమాయత్తమవుతున్న అధికార, ప్రత్యర్థి పార్టీలు

నెల్లూరు (సిటీ), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు మేయర్ పోట్లూరి స్రవంతిపై అవిశ్వాస సమావేశం నిర్వహించేందుకు కలెక్టర్ హిమాన్షు శుక్లా తేదీ ఖరారు చేశారు. 18న ఉదయం 11.30 గంటలకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తూ మంగళవారం ఉత్తర్వులిచ్చారు. మేయర్ పదవి నుంచి స్రవంతిని దించాలని కోరుతూ ఇటీవల డిప్యూటీ మేయర్లతోపాటు కార్పొరేటర్లు కలెక్టరేట్‌లో నోటీసు అందచేశారు. ఈ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న కలెక్టర్ శుక్లా విజ్ఞప్తి పత్రంలోని డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్ల సంతకాలను పరిశీలించి ఆపై అవిశ్వాసం నిర్వహించేందుకు తేదీని ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అధికార టీడీపీ, ప్రత్యర్థి వైసీపీలో వేడి మొదలైంది. 54 కార్పొరేటర్ స్థానాల్లో ఒకటి ఖాళీగా ఉండగా 53 డివిజన్లలో నెల్లూరు సిటీలో ఏడుగురు, రూరల్లో ఐదుగురు కార్పొరేటర్లు వైసీపీకి అనుకూలంగా ఉన్నాయి. మిగిలిన 41 మంది కార్పొరేటర్లు టీడీపీ వైపే ఉన్నారు. మేయర్ మార్పు వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

5న మెగా పీటీఎం 3.0

- అన్నీ పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత ఏర్పాట్లు

నెల్లూరు(విద్య), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అన్నీ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పీటీఎం 3.0)ను విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యాసంస్థల్లో పండగ వాతావరణాన్ని తలపించేలా సమావేశాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. విద్యార్థుల ప్రగతిపైనే ప్రధాన దృష్టి కేంద్రీకరించి, వారి అభ్యున్నతే ధ్యేయంగా కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రుల కమిటీలు హాజరై పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై చర్చిస్తారన్నారని తెలిపారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలైన సెల్ఫ్ డిఫెన్స్, అసెస్‌మెంట్ బుక్‌లెట్స్, హాలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు, కిట్స్ ప్రదర్శనలు చేపడతామని వివరించారు. కార్యక్రమానికి తల్లిదండ్రులంతా హాజరై తమ సూచనలు అందచేయాలని వారు కోరారు.

'కౌసలం' పరీక్షలు ప్రారంభం

నెల్లూరు(హరనాథపురం), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగులకు ఉద్యోగావకాశం కల్పించడానికి ప్రభుత్వం కౌసలం పేరుతో కొంతకాలం క్రితం సర్వే నిర్వహించింది. అప్పట్లో పేరు నమోదు చేసుకున్న వారి ప్రతిభ, ఉత్సాహాన్ని పరీక్షించి ఉద్యోగావకాశం కల్పించడానికి మంగళవారం నుంచి సచివాలయాలలో పరీక్షలు నిర్వహిస్తోంది. ఈ పరీక్షలు ఈనెల 6వ తేదీ వరకు జరుగుతాయి. జిల్లాలో కౌసలం సర్వే ద్వారా 1.40 లక్షల మంది నిరుద్యోగులను గుర్తించారు. వీరంతా పరీక్ష రాయడానికి యాప్‌లో తమ సమాచారం ఇచ్చారు. అయితే ఎంతమంది పరీక్ష రాస్తున్నారనేది రాష్ట్ర స్థాయి సమాచారంగా ఉంచారు. జిల్లా స్థాయిలో ఈ సమాచారం లేకపోవడం గమనార్హం.



నెల్లూరులోని గాంధీబొమ్మ కూడలిలో మానవహారం ఏర్పాటు చేసిన వామపక్షాలు



నెల్లూరులో వామపక్ష నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

బంద్ ప్రశాంతం!

- సీపీఎం కార్యకర్త పెంచలయ్య హత్యపై ఆగ్రహం
- వామపక్షాలతోపాటు కాంగ్రెస్, ఆర్పీఐ నేతల ర్యాలీలు
- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్

లేడీ డాన్ ఆరవ కామాక్షి అనుచరుల చేతిలో హతమైన సీపీఎం కార్యకర్త పెంచలయ్య మృతికి నిరసనగా వామపక్షాలు మంగళవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. నెల్లూరు నగరంతోపాటు కావలి, కందుకూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్లలో సీపీఎం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు భారీగా బంద్‌లో పాల్గొన్నారు. చాలా చోట్ల వాణిజ్య సంస్థలతోపాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయి. నెల్లూరులోని గాంధీబొమ్మ వద్ద జరిగిన ఆందోళనలో సీపీఎం నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. సీపీఎం, సీపీఐలతోపాటు కాంగ్రెస్, స్త్రీ విముక్తి సంఘటన, ఆర్పీఐ నేతలు నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. గంజాయి మాఫియాను అరికట్టాలని, పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నేతలు డిమాండ్ చేశారు. అలాగే, పెంచలయ్య కుటుంబానికి రూ.50 లక్షలతో పాటు రెండు ఎకరాల భూమి, మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. 6

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	136
స్కిన్ చికెన్	246
స్కిన్‌లెస్	270

కోడిగుడ్ల ధర (100): 665

11వ వసంతంలోకి సమరసతా సేవ ఫౌండేషన్

కలిగిరి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): హైందవ ధర్మ మూలాలను కాపాడుతూ మారుమూల గ్రామాలకు కూడా హిందూ ధర్మాన్ని చేరవేస్తూ హైందవులను ఏకతాటిపై నడిపిస్తున్న ప్రచార వేదిక 'సమరసతా సేవ ఫౌండేషన్' 11వ వసంతంలోకి అడుగుపెట్టిందని కలిగిరి మండల ధర్మప్రచారక్ కర్రా భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో దళిత, గిరిజన, మత్స్యకార తదితర ప్రాంతాల్లో టీటీడీ ఆధ్వర్యంలో 822 ఆలయాల నిర్మాణాలకు సహకారం అందించడంతోపాటు బడుగు బలహీన వర్గాలవారిని అర్చకులుగా నియమించడంలో తమ సంస్థ ఎంతగానో కృషి చేసిందన్నారు. హిందూ ధర్మప్రచారానికి, అన్యమత ప్రచార నిరోధానికి, అన్యమత వ్యాప్తి నివారించడంలో సహకారం అందించిన సమరసత సేవాసంస్థ సభ్యులకు, హిందువులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే ఇంటూరికి సన్మానం



ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును సత్కరిస్తున్న ఎంఈవోలు

కందుకూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లా నుంచి తప్పించి తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా ఎంఈవోలు ఎం.నాగకుమారశర్మ, కే.సుబ్బారెడ్డిలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును సత్కరించారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరుకు 120 కి.మీటర్ల దూ రంలో ఉన్న నెల్లూరులో కలపటం వల్ల ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారని, ప్రజలకు ఇచ్చిన మాటమేరకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శతవిధాలా ప్రయత్నించి తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేలా చూడటంలో సఫలీకృతుడయ్యాడని ప్రశంసించారు. ప్రభుత్వాధికారులు, ఉద్యోగులు, ప్రజలకు కష్టాలు తప్పేలా సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

భవనాల రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకోండి

కందుకూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలో ప్లాన్ లేకుండా నిర్మించుకున్న భవనాలు, ప్లాన్‌ను అతిక్రమించి నిర్మించిన భవనాలను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ప్రభుత్వం బీపీఎస్ స్కీంను ప్రవేశపెట్టినందున భవన యజమానులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.అనూష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి నిర్మించుకుని ఉన్న అన్ని అనధికార భవనాలను రెగ్యులరైజ్ చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. భవనాల రెగ్యులరైజేషన్‌కు 120రోజులు సమయం ఇచ్చినందున మార్చి 11లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రెగ్యులరైజ్ చేసుకున్న భవనాలకు అస్తిపన్నులో అనధికారిక పెనాల్టీని రద్దు చేస్తామని తెలిపారు.

10న దివ్యాంగులకు పరికరాల పంపిణీ

కావలి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవను పురస్కరించుకుని డిసెంబరు 3వ తేదీన వెంకటాచలంలోని సీఆర్పీ సెంటర్‌లో దివ్యాంగులకు అవసరమైన పరికరాలు అందచేసే కార్యక్రమం వర్షాల కారణంగా ఈనెల 10వ తేదీకి వాయిదా పడినట్లు టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండవ వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. కావలి, ఆత్మకూరు, ఉదయగిరి సెంటర్లలో 2003లో ఎంపికైన దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లు, వీల్‌ఛైర్లు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, చంక కర్రలు, చదువుకునే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు 10న అందచేస్తారని, దివ్యాంగులు ఈ విషయంను గమనించుకోవాలని పేర్కొన్నారు.

దత్తాత్రేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



హుండీలోని నగదు లెక్కిస్తున్న సిబ్బంది

లింగసముద్రం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొగిలిచెర్లలోని అవదూత దత్తాత్రేయస్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.19,45,513 ఆదాయం వచ్చింది. కందుకూరు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ లెక్కింపులో ఆలయ హుండీ ద్వారా రూ.14,85,251, అన్నదానం హుండీ ద్వారా రూ.4,62,262 ఆదాయం వచ్చినట్లు ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ చెప్పారు. ఇది 8 నెలల కాలానికి సంబంధించినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్, ఆలయ సిబ్బంది, అర్చకులు, శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మూడు రోజులుగా చిరుజల్లులు

లింగసముద్రం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : దిత్వా తుఫాన్ ప్రభావంతో మండలంలో మూడు రోజుల నుంచి చిరుజల్లులు కురుస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ చిరుజల్లులకు మండలంలోని పలు గ్రామాలలోని రోడ్లపై ఓ మోస్తరుగా వర్షపు నీరు నిలిచింది. అంతేగాక గ్రామాల్లో అంతర్గత రోడ్లు బురదమయమయ్యాయి. లింగసముద్రంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డుపై పలు చోట్ల వర్షపు నీరు నిలవడంతో వాహనాలు వచ్చినప్పుడు ఆ నీరు జనాలపై పడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ వర్షాలు ప్రస్తుతం రైతులు సాగు చేసిన పొగనారు, పొగనాట్లు, వరినాట్లు, జామాయిలు పైర్లకు ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు.

వాగుల్లో అడ్డంకుల తొలగింపు



కంపచెట్లను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

కావలి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మునునూరు, చెన్నాయపాలెం, ఆనెమడుగు చెరువులకు వచ్చే వాగులు, వరవలలో అక్కడక్కడా చెట్లు, మట్టి అడ్డుగా ఉండటంతో పొలాలు నీట మునక అవుతున్నాయని గుర్తించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా వాటిని తొలగించాలని జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. ఆదేశాలు వచ్చిన గంటల వ్యవధిలోనే మంగళవారం సాయంత్రం జలవనరులశాఖ ఇన్‌చార్జి ఈఈ ఖాన్ ఆధ్వర్యంలో ఏఈలు, సిబ్బంది వాగులు వంకలలో నీటి ప్రవాహాలకు ఉన్న అడ్డంకులను ఎక్స్‌కవేటర్‌తో తొలగింపు చేపట్టారు. చెన్నాయపాలెం చెరువుకు నీరువెళ్లే గుండమ్మ వాగులో, గుమ్మడి బొందల వద్ద ఉన్న వరవకాలువలలో ఉన్న ఆటంకాలను కొంత తొలగించారు. మునునూరు చెరువుకు నీరు వచ్చే పిల్లి వాగులో ఉన్న ఆటంకాలను కొంత తొలగించడం వల్ల పొలాల్లో నీరు తగ్గుముఖం పడుతోందని అధికారులు చెపుతున్నారు. బుధవారం పూర్తిస్థాయిలో నీటి మున కకు ఉన్న అడ్డంకులను తొలగిస్తామని అధికారులు తెలిపారు.

చలిగాలులకు ప్రజలు విలవిల

అల్లూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫాన్ బలహీనపడినప్పటికీ మంగళవారం వాతావరణంలో చల్లదనం కారణంగా ప్రజలు, మూగజీవులు విలవిల్లాడుతున్నాయి. చెదురుమదురు గాలులతో చలి అధికమై చిన్నపాటి వర్షంతోపాటు చలి తీవ్రత అధికమవడంతో చలి వాతావరణం అధికమై ఇబ్బందులు పడుతున్నారు. బయటికి వస్తే చలిగాలి ఎముకలు కొరికే భావన కలిగిస్తుందని ప్రజలు అంటున్నారు. ఇదే వాతావరణం రెండు రోజులపాటు కొనసాగే పరిస్థితి ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న తరుణంలో వరినాట్లు కూలీలు రాకపోవడంతోపాటు లోతట్టు ప్రాంతాల్లోని పొలాల్లో వర్షపు నీరు నిల్వ చేరి వ్యవసాయ పనులు కుంటుపడ్డాయని రైతులు అంటున్నారు. వరినాట్లు వేసుకునేందుకు వాతావరణం అనుకూలించకపోవడంతో రైతులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు.

కొత్త పంచాయతీలకు వేళాయె!

(5వ పేజీ తరువాయి)

పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపాక కనీసం 30కిపైగా కొత్త పంచాయతీలు ఏర్పడే అవకాశమున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 722 పంచాయతీలు ఉండగా, వీటికి అదనంగా కొత్త పంచాయతీలు వచ్చి చేరనున్నాయి. ఇదే జరిగితే రానున్న ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధుల సంఖ్య కూడా పెరగనుంది. అనేక మంది రాజకీయ ఆశావహులకు అవకాశం దక్కుతుంది. సర్పంచ్ స్థానాలతో పాటు వందల వార్డు స్థానాల్లో కొత్తగా వందల సంఖ్యలో ప్రజాప్రతినిధులు కొలువుతీరనున్నారు. అదే సమయంలో ఆయా ప్రాంతాల ప్రజలకు పాలనా పరంగా కూడా కష్టాలు తొలగుతాయి. వారి గ్రామాల్లోనే పంచాయతీ కార్యాలయాలు ఏర్పాటవుతాయి.

వ్యవసాయశాఖలో సిబ్బంది కొరత!

- ఇబ్బందులు పడుతున్న రైతాంగం
- ఉన్నతాధికారుల చర్యలు శూన్యం
- పట్టించుకోని పాలకులు



అల్లూరు వ్యవసాయ శాఖ కార్యాలయం

అల్లూరు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): వ్యవసాయాధారిత ప్రాంతమైన మండలంలో వ్యవసాయశాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఒక నగర పంచాయతీతో పాటు 10 పంచాయతీలకు సంబంధించి అధికారికంగా, అనధికారికంగా దాదాపు 40 వేల ఎకరాల్లో వరి సాగు చేపడుతారు. ఈ క్రమంలో గత వైసీపీ పాలనలో వీఏవో (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్) అంటూ గ్రామ పరిధిలో అధికారులను ఏర్పాటు చేసి రైతులందరికీ నిత్యం అందుబాటులో ఉండేలా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అందులో ఒక విభాగాన్ని వ్యవసాయశాఖకు కేటాయించారు. ఈ క్రమంలో గతంలో 13 పంచాయతీలుగా ఉన్న మండలంలో 13 పంచాయతీలకు సంబంధించి దాదాపు 10 మందికి పైగా వీఏవోలు విధులు నిర్వర్తించారు.

● నగర పంచాయతీతోనే సమస్య

13 పంచాయతీలుగా ఉన్న మండలంలో గత వైసీపీలో అల్లూరు, సింగపేట, నార్తుమోపూరు గ్రామాలను కలుపుతూ నగర పంచాయతీని చేయాలనే భావించిన ఆనాటి నాయకులు చేసిన పనితో నేడు అన్ని విభాగాల్లో తీవ్ర సమస్య ఎదుర్కోవలసి వస్తుంది. పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడిన అల్లూరును నగర పంచాయతీగా చేయడంతో ఈ మూడు గ్రామాల్లో వీఏవో పోస్టులను తొలగించారు. దీంతో అల్లూరులో వ్యవసాయ భూమి అధికంగా ఉండడంతో మిగిలిన రూరల్ గ్రామాల్లో వీఏవోలుగా కేవలం నలుగురు మిగిలారు. ఇందుపూరు, ఇస్కపల్లి, గ్రద్దగుంట, గోగులపల్లి సచివాలయాల్లో మాత్రమే వారు విధులు నిర్వర్తిస్తున్నారు.

● ఈ-క్రాప్ నమోదుకు ఇబ్బందులు

మండలంలో దాదాపు 40 వేల ఎకరాల్లో వరిసాగు చేపడుతున్న క్రమంలో రబీ సీజనులో ఈ-క్రాప్ నమోదు చేయాలంటే ఇది జరిగే పనికాదంటూ అటు అధికారుల్లో కొంతమంది, రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వేల ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ ముగ్గురితో సాధ్యపడదని రైతులు అంటున్నారు. అదీకాక మండల పరిధిలోని వేల ఎకరాలు సాగు చేస్తున్న రైతులు తమ వ్యవసాయాధారిత సమస్యలు పరిష్కరించుకోవాలన్నా, ఈ-క్రాప్ నమోదు చేయించుకోలన్నా, సలహాలు సూచనలు పొందాలన్నా వ్యవసాయ అధికారులు అవసరమవుతారు. ఈ క్రమంలో రైతులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలంటే ఇబ్బందులు ఎదుర్కొటున్నారు.

● ఉన్నతాధికారుల చర్యలు శూన్యం

జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో వరిసాగు చేసే ప్రాంతాల్లో మండలానిది కీలక పాత్ర. ఇక్కడి యాజమాన్య పద్ధతులు ఇతర ప్రాంతాల్లో అనుసరిస్తుంటారు. ఇటువంటి మండలంలో వ్యవసాయశాఖలో సిబ్బంది కొరత ఉన్న విషయం ఉన్నతాధికారులకు తెలిసినా, వారి పర్యటనల్లో కళ్లారా చూసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం కనీసం ఇతరులను ఇక్కడ తాత్కాలికంగా నియమించే విషయంలో నిర్లక్ష్యం వహించడంతో ఉన్నవారిపై పనిభారం తీవ్రతరంగా ఉంది.

● పట్టించుకోని పాలకులు

మండలంలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారుల ద్వారా పనులు చేయించే పాలకులు మండలాన్ని విస్మరిస్తున్నారు. రబీ సీజన్ ప్రారంభంలోనే యూరియా పంపిణీ కార్డుల విషయంలో కనీసం ఆ శాఖాధికారులకు సహకరించని నాయకులు కారణంగా పరిస్థితి జఠిలంగా మారుతోంది. ఈ విషయం కావలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా కనీసం చర్యలు తీసుకోకపోవడంతో ఇంకెవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతం కావడంతో రబీ సీజనులో ఏర్పడే సమస్యలను దృష్టిలో ఉంచుకొని సచివాలయ సిబ్బందికి నియమించాలని స్థానిక రైతాంగం కోరుతున్నారు.

వాడవాడలా కదం తొక్కిన ఎర్ర సైన్యం



కావలి(టౌన్) : ఆర్టీసీ వద్ద మానవహారం



గుడ్లూరు : ఆందోళన చేస్తున్న సీపీఎం నేతలు

కావలి(టౌన్), డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): సీపీఎం నేత పెంచలయ్య హత్యకు నిరసనగా వామపక్షాలు జిల్లా బంద్‌కు ఇచ్చిన పిలుపులో భాగంగా వాడవాడలా ఎర్ర సైన్యం కదం తొక్కింది. వామపక్ష పార్టీలు ప్రజా సం ఘాలు, విద్యార్థి సంఘాలు, ఎమ్మార్పీఎస్ శ్రేణులు ప్రభుత్వ ఏరియా వైద్యశాలనుంచి పెద్దఎత్తున్న ర్యాలీ నిర్వహించారు. బీపీఎస్ కూడలి వరకు సాగిన ర్యాలీ తిరిగి ఆర్టీసీ కూడలికి చేరుకుని అక్కడ మానవహారంగా ఏర్పడి రాస్తారోకో నిర్వహించడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. విద్యా సంస్థలు పూర్తిగా మూతబడ్డాయి. నెల్లూరు వైపు పోతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా కారు రాస్తారోకోలో చిక్కుకోవడంతో పోలీసులు కలెక్టర్ కారుకు మార్గం వదిలి పంపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, నాయకులు నాగరాజు, దర్గాబాబు, పీడీఎస్‌యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరవది భాస్కర్, సీపీఐఎంఎల్ నాయకులు లక్ష్మీరెడ్డి, శ్యామల, ఎమ్మార్పీఎస్ నాయకులు జీ.వెంకటేశ్వర్లు, చేవూరు కిరణ్, సంఘాల నాయకులు వినీల్, సునీల్, కృష్ణమోహన్, వెంకయ్య, మధుసూదన్‌రావు, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

● **అల్లూరు** : గంజాయి, మాదకద్రవ్యాలు సేవించే, విక్రయించే ముఠాల కారణంగా సీపీఎం పార్టీ కార్యకర్త, ప్రజా నాట్యమండలి కళాకారుడు పెంచలయ్య ప్రాణాలు కోల్పోయాడని ఇటువంటి ముఠాలను నిర్మూలం చేయాలని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పెంచలయ్యను గంజాయి ముఠా దారుణంగా నరికి చంపినందుకు నిరసనగా చేపట్టిన జిల్లావ్యాప్త బంద్‌లో భాగంగా మండలంలో సీపీఎం, సీఐటీయూ, వామపక్షాలు, ప్రజాసంఘాలు సంయుక్త ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. ముందుగా విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూయించివేశారు. విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటి భాస్కర్, షేక్ రషీద్, విజయలక్ష్మి, వెంకట రమణమ్మ, రమణయ్య, వెంకయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

● **జలదంకి** : గంజాయి మాఫియా చేతిలో దారుణహత్యకు గురైన కామ్రేడ్ పెంచలయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం నేతలు రావి మాల్యాద్రి, తాళ్లూరి మాల్యాద్రిల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు ఎర్రజెండాలు చేతబూని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, బ్యాంకులను మూయించివేశారు. అనంతరం జలదంకి బస్టాండు కూడలిలో రాస్తారోకో చేశారు. ఈ బంద్‌లో నాయకులు మేలంగి అందోనీబాబు, గడ్డం మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

● **గుడ్లూరు** : నెల్లూరులో సీపీఎం నేత పెంచలయ్య హత్యను ఖండిస్తూ గుడ్లూరులో సీపీఎం ఆధ్వర్యంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలను మూయించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ఆర్టీసీ బస్సులను కొంతసేపు ఆపి నినాదాలు చేస్తు మానవహారంగా ఏర్పాడ్డారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు, లింగసముద్రం మండలాల కన్వీనర్ జీ.వెంకటేశ్వర్లు, నాయకులు గుత్తి మల్లికార్జున, కొట్టే వెంకయ్య, దామా కృష్ణయ్య, నేలటూరి తిరుపాలు, బాలకోటయ్య, దాసరి సీతారామ్, తదితరులు పాల్గొన్నారు.

● **బిట్రగుంట** : యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్న గంజాయి మాఫియాపై కఠిన చర్యలు చేపట్టాలని, పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం సీనియర్ నేత తుమ్మల వెంకయ్య డిమాండ్ చేశారు. బోగోలు మండలం ఇబ్రహీంపేటలోని సీపీఎం కార్యాలయం నుంచి బోగోలు బజారు వరకు సీపీఎం, సీఐటీయు నేతలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు షేక్.బాదుల్లా, అన్వార్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

● **ఉలవపాడు** : సీపీఎం కార్యకర్తను హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఉలవపాడులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీవీబీ కుమార్, నాయకులు కత్తి సుజాత, మిరియం శ్రీనివాసులు, ఆర్ మోహన్, దాసరి వెంకట్రావు, కొమరిగిరి వెంకటేశ్వర్లు, రవి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణ చట్టం అమలు చేయాలి



కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న మల్లి

కావలి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రగడ్బందీగా అమలు చేయాలని దళిత సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి కోరారు. వర్షాల నష్టాలపై సమీక్షించేందుకు మంగళవారం కావలి ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి వినతి పత్రం అందచేశారు. తల్లిదండ్రుల ఆస్తులు రాయించుకుంటున్న పిల్లలు వారిని చూడకుండా బయటకు గెంటివేస్తున్నారన్నారు. దీంతో ఇది సామాజిక సమస్యగా మారిందన్నారు. తల్లిదండ్రుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం అలాంటి పిల్లలపై చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ తొలుత ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి అక్కడ న్యాయం జరుగక పోతే తమకు అప్పీలు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కు సుబ్బారావు, కే.నరసింహారావు, హరిబాబు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన వరినాట్లు, నారుమడులు



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దారు శ్రీనివాసరెడ్డి

బిట్రగుంట, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలంలో దిత్వా తుఫాన్ ప్రభావం వలన పలు ప్రాంతాల్లో పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. బిట్రగుంట పంచాయతీలో దాదాపు 500 ఎకరాలకు సంబంధించిన వరి నారుముడులు నీట మునిగాయి. సుమారు 70 ఎకరాల వరి నాట్లు నీట మునిగాయి. లదంకి మండలం చామాదల చెరువు కలుజు నీరు, పైనుంచి వచ్చేవర్షపు నీరు ప్రవహించే పులకకాలువ ఆక్రమనకు గురి కావడంతో పంట పొలాలో నీళ్ళు నిలిచి పోయాయని రైతులు అంటున్నారు. సమాచారం అందుకున్న తహసీల్దారు శ్రీనివాసరెడ్డి, ఏవో శైలజలు వేర్వేరుగా వివిధ ప్రాంతాల్లో పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు నాయకుడు వాకా శివ మహేష్‌రెడ్డి, స్థానిక రైతులు కొప్పోలు శ్రీనివాసులురెడ్డి, మోర్ల వెంకటేశ్వర్లు, పోదిలి రామచంద్రయ్య, వీఆర్వో చందు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఆర్‌లో జాతీయ కాలుష్య నివారణ దినం

బిట్రగుంట, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం కడనూతల ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా సివిల్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీఎన్ రెడ్డి, ఆర్వో ఆర్వీరమణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంబీఏ సీనియర్ అధ్యాపకుడు బీ.శ్రీకాంత్‌రెడ్డి జాతీయ కాలుష్య నివారణపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాచరచన పోటీలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యు ఏసీ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణరెడ్డి, సివిల్ విభాగం అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ వివరాల సేకరణ



స్థల యజమానుల పేర్లు నమోదు చేసుకుంటున్న రెవెన్యూ సిబ్బంది

కలిగిరి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కావలి-దుత్తలూరు 167 బీజీ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కలిగిరి పట్టణంలో రోడ్డు విస్తరణ, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు సంబంధించి రెవెన్యూ సిబ్బంది మంగళవారం వివరాలు సేకరించారు. హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద నుంచి ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంగణం వరకు ఖాళీ స్థలం, దుకాణాలు, భవన యజమానుల వివరాలను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శేషయ్య, వీఆర్‌ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాయకా... ఇంకెన్నాళ్లు ఇలా..!?

- వర్షం వస్తే నేరెళ్లవాగుపై రాకపోకలు బంద్
- వంతెన నిర్మించాలని చామదల వాసుల వేడుకోలు



నేరెళ్లవాగు మార్గంలో రోడ్డుపై అడ్డంగా వేసిన ముళ్లకంప

జలదంకి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నాయకులారా... ఇంకా ఎన్నేళ్లు మేము వర్షాల్లోస్తే ఊరికే పరిమితం కావాలి. మాగ్రామానికి రాకపోకలు సజావుగా సాగేలా బ్రాహ్మణక్రాక-బిట్రగుంట మార్గంలో ఆర్‌అండ్‌బీ రోడ్డుపై నేరెళ్లవాగుకు వంతెన నిర్మింపజేయండంటూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లను మండలంలోని చామదలప్రజలు వేడుకుంటున్నారు. గత నెలలో మొంథా తుఫాన్ సమయంలో ఇదే వాగు ఉధృతంగా ప్రవహించడంతో గ్రామానికి చెందిన దంపూరు మల్లికార్జున కూలి పనికి వెళ్లే క్రమంలో వాగు దాటుతూ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందాడు. గతంలో ఇలా ఇంకొందరు వాగుదాటుతూ మృత్యువాత పడ్డ సంఘటనలు అనేకం ఉనాయి. వర్షాల్లోస్తే గ్రామానికే పరిమితం కావాల్సిన దారుణ పరిస్థితి నెలకొంది. 5వేల మంది ప్రజలు నివసించే మాగ్రామానికి వచ్చే రోడ్డుపై వంతెన నిర్మించపోవడం దారుణమంటున్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నేరెళ్లవాగులో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అధికారులు ముందుజాగ్రత్తగా బ్రాహ్మణక్రాక-బోగోలు ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ముళ్లకంప అడ్డంగా వేసి రాకపోకలను అడ్డుకున్నారు. వర్షం వచ్చిన ప్రతీ సారి ఇదే పరిస్థితి నెలకొంటుందని, పాలకులు, ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి నేరెళ్లవాగుపై వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

తలసేమియా బాధిత చిన్నారులకు చేయూత



చేయూతనిచ్చిన వారిని సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ బాధ్యులు

కావలి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): తలసేమియా బాధిత చిన్నారులకు తమవంతు చేయూతనందిస్తామని కావలి సబ్‌రిజిష్ట్రార్ కార్యాలయ సీనియర్ సహాయకులు ఒగ్గు విజయకుమార్, గ్రీన్‌హ్యాండ్స్ స్వచ్ఛందసంస్థ అధ్యక్షురాలు వేమూరి గాయిత్రి, విశ్రాంత ఉపాధ్యాయులు కోనేటి మార్కండేయులు, సీతారామయ్యలు ముందుకు వచ్చారు. ఈ మేరకు మంగళవారం కావలి రెడ్‌క్రాస్ డేకేర్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ రక్త మార్పిడి చేయించుకున్న తలసేమియా చిన్నారులతో వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నిర్వాహకులు వారి చేతుల మీదుగా మందులు, పౌష్టికాహారం అందచేశారు. తలసేమియా డేకేర్ సెంటర్ వైద్యాధికారి పాముూరు శ్రీధర్, కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు బెజవాడ రవికుమార్, చైర్మన్ డీ.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కే.హరినారపరెడ్డి, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్న కుమార్, గాదిరెడ్డి హరినాథరెడ్డి, కల్లయ్య, రజనీ పాల్గొన్నారు.

ఎస్‌ఏ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కావలి(టౌన్), డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : మండలంలో ఖాళీగా ఉన్న 7 స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు విద్యా వలంటీర్లతో భర్తీ చేసుకునేందుకు ప్రభుత్వ అనుమతి లభించిందని మండల విద్యా శాఖాధికారి గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మూడు హైస్కూల్స్ ఒక యూపీ స్కూల్‌లో సోషల్, సంస్కృతం, ఉర్దూ, హిందీ, తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 5 తేదీ సాయంత్రం లోపల దరఖాస్తులను కావలి ఎమ్మార్సీలకు సమర్పించాలని పేర్కొన్నారు.

● **కొండాపురం** : మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు జిల్లా విద్యాశాఖ తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం కొరకు నోటిఫికేషన్ విడుదలచేసినట్లు ఎంఈవో-2 ఆనందరావు మంగళవారం తెలిపారు. మర్రిగుంట ఉన్నత పాఠశాలలో సెకండరీగ్రేడ్ టీచర్ పోస్టు-1, వెళిగండ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో హిందీ సబ్జెక్టులో పాఠశాల సహాయకులు పోస్టు-1 ఖాళీగా ఉన్నాయన్నారు. రెండు పోస్టులకు సంబంధించి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 5వ తేదీలోగా తమ కార్యాలయంలో అందచేయాలన్నారు.

● **బిట్రగుంట** : బోగోలు మండలం బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌ఏ ఉర్దూ ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఈవో జయమ్మ తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన పని చేయుటకు అర్హత ఉన్న వారు ఈనెల 5వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

● **కందుకూరు** : ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌లను నియామకానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈవో ఎం.నాగకుమారశర్మ ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని దూబగుంటలో ఎస్టీటీ, పలుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(ఇంగ్లీష్), ఖాజీపాలెం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(ఉర్దూ) పోస్టులకు అర్హులైన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌లు ఈనెల 5లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

చినుకు రాలితే బురదమయం



పాఠశాల ప్రాంగణం వద్ద నీరు

కావలి రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): చినుకు రాలితే మండలంలోని చెంచుగానిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రాంగణం వద్ద బురదమయంగా మారుతుంది. పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో పాటు వర్షపు నీరు పాఠశాలకు తూర్పువైపున పొలాల్లోకి పోతుండగా ఆ పొలం లో రైతులు మట్టితోలుకోవడంతో వర్షపు నీరు పాఠశాలకు దక్షిణం వైపున పొలాల్లో ఉండే గుంటకు వెళ్లేవి. ఆ గుంటను ఇటీవల పూడ్చి వెయ్యడంతో వర్షపు నీరు వెళ్లే దారిలేక పోవడం, పాఠశాల ముందు సీసీ రోడ్డు 20 ఏళ్ల క్రితం నిర్మించింది కావడంతో అది పల్లంగా ఉండడం వల్ల వర్షపు నీరు, మురుగు నీరు అంతా ఏకమై పాఠశాల ముందు నిల్వ చేరుతోంది. దీంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి పాఠశాల ప్రాంగణం నీరు నిల్వ చేరకుండా చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జిల్లాలో టెక్స్‌టైల్ పార్కుకు కేంద్రం ఆమోదం

నెల్లూరు(హరనాథపురం), డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో తారకేశ్వర టెక్స్‌టైల్ పార్కు ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కేంద్ర జౌళిశాఖ సహాయ మంత్రి పబిత్ర మర్గరెటా చెప్పారు. మంగళవారం లోక్‌సభలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లాలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు గురించి ప్రశ్నించినప్పుడు మంత్రి ఈ విధంగా సమాధానం ఇచ్చారు. ఆ ప్రాజెక్టు వ్యయం రూ.103.44 కోట్లని, 2275 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివరించారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(విద్య), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని డీకే ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్రంలో అతిథి అధ్యాపకులుగా పని చేసేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెస్సీ ఫిజిక్స్ పూర్తి చేసి, రెండేళ్ల అనుభవం, నెట్, సెట్, పీహెచ్‌డీ పూర్తి చేసిన మహిళలకు ప్రాధాన్యమిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 5వతేదీ సాయంత్రం 5 గంటల లోపు కళాశాలలో దరఖాస్తును నేరుగా అందచేయాలని, పూర్తి వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

రైతులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు : కలెక్టర్

కావలి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫాన్‌తో కురిసిన భారీ వర్షాలతో రైతులు, ప్రజలకు ఇబ్బందులు పడకుండా సత్వర చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. వర్షాల కారణంగా జరిగిన నష్టాలను గురించి తెలుసుకునేందుకు మంగళవారం కావలికి చేరుకుని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎం. సన్నీ వంశీక్రిష్ణ, జలవనరులు, రెవెన్యూ, వ్యవసాయశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎక్కువగా వర్షాలు కావలి, బోగోలు, దగదర్తి, జలదంకి మండలాల్లో పడినందున కావలి ప్రాంతంలో నష్టాలపై అడిగి తెలుసుకున్నారు. పెద్దగా పంట నష్టాలు లేకపోయినా అక్కడక్కడా నారుమళ్లు, వరి నాట్లు దెబ్బతిన్నట్లు చెపుతున్నారని, పొలాల్లో ఉన్న నీటిని తగ్గిస్తే చాలా వరకు ఆ పంటలు కూడా దెబ్బతినకుండా ఉంటాయని అధికా రులు సూచించారు. కావలి మండలంలోని ముసునూరు, చెన్నాయపా లెం, ఆనెమడుగు చెరువులకు వచ్చే వాగులు, వరవ కాలువల్లో జంగిల్ క్లియరెన్స్ కారణంగా నీరు చెరువులకు రాకుండా పొలాల్లోకి చేరడంతో పంటలు మునిగినట్లు అధికారులు గుర్తించారు. వెంటనే ఆయా చెరువులకు వచ్చే వాగులు, కాలువలలో జంగిల్ క్లియరెన్స్‌కు తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు.

గండిపాళెంలో వలస కూలీ గల్లంతు

ఉదయగిరి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కోసం పొట్ట చేతపట్టుకొని రాష్ట్రాలు దా టి వచ్చాడు. పెయింటింగ్ పనులు చేస్తూ జీవ నం సాగిస్తున్నాడు. నిత్యావసర వస్తువు కోసం పక్క గ్రామానికి తోటి కూలీతో కలిసి వెళ్లాడు. సమీపంలో ఉన్న జలాశయాన్ని చూసేందుకు వెళ్లి ప్రమాదశాత్తు నీటిలో పడి గల్లంతైన ఘటన గండిపాళెం జలాశయంలో మంగళవారం జరిగింది. ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్ జిల్లా సగన్వకి చెందిన సౌరభ్‌కుమార్(24), ఆస్తోస్‌లు ఉపాధి కోసం బెంగళూరుకు వచ్చి పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బెంగళూరులో స్థిరపడ్డ వరికుంటపాడు మండలం గువ్వాడికి చెందిన ప్రసాద్‌రావు ఇంటికి పెయింటింగ్ చేసేందుకు అతని వద్ద పని చేస్తున్న, గండిపాళెంకి చెందిన బెంజిమన్, వారిద్దరు వారం రోజుల క్రితం వచ్చా రు. మంగళవారం సరుకుల కోసం ముగ్గురు గండిపాళెంకి వచ్చారు. సరుకులు కొన్నాక సమీపంలో ఉన్న జలాశయం చూసేందుకు వెళ్లి మెట్ల దారి గుండా నీటి వద్దకు వెళ్లారు. సౌరభ్‌కుమార్ పెయింట్‌ను శు భ్రం చేస్తు ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. మిగిలినవారు కేక లు వేయడంతో అక్కడే ఉన్న మత్స్యకారులు నీటిలో దిగి గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండాపోయింది. జలాశయం నీటిలోతు అధికంగా ఉండడంతో గల్లంతైన అతని ఆచూకీ లభ్యం కాలేదు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ అల శ్రీను సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వామపక్షాల బంద్ ప్రశాంతం

- జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల మూసివేత
- నెల్లూరులో నేతల నిరసన ప్రదర్శన
- మృతుడి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారానికి డిమాండ్



నెల్లూరులో నిరసన ప్రదర్శన చేస్తున్న వామపక్షాలు


నెల్లూరు నగరంలో మూతపడిన దుకాణాలు

నెల్లూరు (వైద్యం), డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): గంజాయి ముఠా చేతిలో సీపీఎం కార్యకర్త పెంచలయ్య దారుణహత్యకు నిరసనగా మంగళవారం వామపక్షాలు నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ బంద్‌లో వామపక్షాలతో పాటు వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు పాల్గొన్నాయి. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు కూడా బంద్‌కు సంఘీభావం తెలియచేసి, స్వచ్ఛందంగా మూసివేశాయి. నెల్లూరుతో పాటు ఆత్మకూరు, కావలి, కందుకూరు డివిజన్ కేంద్రాల్లో కూడా వామపక్షాల నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. సీపీఎం, సీపీఐతో పాటు కాంగ్రెస్ పార్టీ, స్త్రీ విముక్తి సంఘం, ఆర్‌పీఐ ఈ బంద్‌లో పాల్గొని పెంచలయ్య హత్యపై నిరసన తెలిపాయి. సీపీఐ జిల్లా సహాయక కార్యదర్శి సయ్యద్ సిరాజ్ కూడా ఆజాద్ సెంటర్‌లో నిరసన తెలిపారు. నగరంలోని గాంధీబొమ్మ వద్ద జరిగిన నిరసనలో కొంత ఉద్రికత్త చోటుచేసుకుంది. ట్రాఫిక్‌ను స్తంభింప చేసిన పార్టీ నేత కత్తి శ్రీనివాసులుతోపాటు కొంత మందిని అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో పార్టీ నేతలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం గాంధీబొమ్మ నుంచి ఆర్టీసీ వరకు వామపక్షాలు నిరసన ప్రదర్శన నిర్వహించాయి. ఈ సందర్భంగా సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు మూలం రమేష్, అరిగెల సాయి మాట్లాడారు. గంజాయి ముఠా కారణంగా హత్యకు గురైన పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రూ. 50 లక్షల నష్టపరిహారంతో పాటు 2 ఎకరాల భూమి, పెంచలయ్య భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. గంజాయి ముఠాను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్త్రీ విముక్తి సంఘటన కార్యదర్శి కొండమ్మ మాట్లాడుతూ గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తామని పాలకులు చెబుతున్నా, అవి సేవిస్తున్న వారు ఇలా హత్యలకు పాల్పడటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు అనిల్, సీపీఎం నేతలు మోహన్‌రావు, మదాల వెంకటేశ్వర్లు, సీపీఐ నేతలు రామరాజు, షాన్‌వాజ్, కాంగ్రెస్ నేత సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఇంద్రాణి



కందుకూరు, (ఆంధ్రజ్యోతి): కందుకూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టరు ఇంద్రాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టరు శకుంతల అనారోగ్య కారణాలతో ఆ బాధ్యతల నుంచి తప్పుకోగా ఇంద్రాణిని సూపరింటెండెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలోనూ సూపరింటెండెంట్‌గా పనిచేసిన అనుభవంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

వైద్య విద్యార్థుల్లో పరివర్తనకు కమిటీలు

- రెండు నెలల్లో ఇద్దరు మెడికోల ఆత్మహత్య బాధాకరం
- త్వరలో కమ్యూనిటీ భవనం ప్రారంభం
- రూ.80 కోట్లతో పరికరాల ఏర్పాటు
- మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ రఘునందన్


వైద్య విద్యార్థులు, వైద్యులతో సమావేశమైన డీఎంఈ డాక్టర్ రఘునందన్

నెల్లూరు (వైద్యం), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండు నెలల వ్యవధిలో ఇద్దరు వైద్య విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని, విద్యార్థుల్లో పరివర్తనకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ రఘునందన్ తెలిపారు. రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్, వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి సౌరబ్‌గౌర్ ఆదేశాల మేరకు ఆయన మంగళవారం నెల్లూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలకు వచ్చారు. వైద్య విద్యార్థుల ఆత్మహత్యలపై ఆరా తీశారు. పలు సూచనలు సూచించారు.

● ప్రత్యేక కమిటీలు

వైద్య కళాశాలలో 700 మంది విద్యార్థులు ఉన్నారని, 12 మంది విద్యార్థులకు ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ చొప్పున కమిటీలు ఏర్పాటు చేస్తామని డీఎంఈ రఘునందన్ తెలిపారు. ఆ ప్రొఫెసర్ విద్యార్థుల మానసిక, ఆర్థిక, కుటుంబ పరిస్థితులు తెలుసుకుని వారానికి ఓ నివేదికను అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్‌కు ఇస్తారన్నారు. ఆ నివేదికలను ప్రతీ నెల ప్రిన్సిపాల్‌కు అందచేస్తారని చెప్పారు. ఆ తర్వాత వాటిని డీఎంఈకి పంపుతారని తెలిపారు. ఈ క్రమంలో వైద్య విద్యార్థుల్లో మార్పునకు కృషి జరుగుతుందన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కమ్యూనిటీ భవనాన్ని త్వరలో ప్రారంభిస్తారని, అందులో ట్రామాకేర్ విభాగం ఏర్పాటు చేస్తామన్నారు. రూ. 80 కోట్లతో జీజీహెచ్ సూపర్ స్పెషాలిటీలో వైద్య పరికరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వైద్యులు కూడా సక్రమంగా ఆసుపత్రిలో సేవలు అందించేలా ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కాగా, డీఎంఈ ముందుగా జీజీహెచ్‌లోని పలు విభాగాలను పరిశీలించారు. లోపాలు సరిదిద్దుకోవాలని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కొండేటి మాధవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెన్‌హర్, డిప్యూటీ కలెక్టర్ పరమేశ్వరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కళారాణి, ఏడీ ఏడుకొండలు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

● వైద్యుల పరుగో పరుగు

జీజీహెచ్‌లో పలువురు వైద్యులు ఎప్పటిలాగే మంగళవారం కూడా విధులకు డుమ్మా కొట్టారు. అయితే డీఎంఈ డాక్టర్ రఘునందన్ జీజీహెచ్‌కు వచ్చారని తెలియడంతో వారంతా పరుగున జీజీహెచ్‌కు చేరుకోవటం విశేషం.

హమ్మయ్యా..!

- తుఫాన్ ముప్పు తప్పడంతో ఊపిరి పీల్చుకున్న రైతాంగం

నెల్లూరు(వ్యవసాయం) : దిత్వా తుఫాను రైతాంగం భయాందోళనకు గురిచేసినా రెండ్రోజులకు ప్రభావం తగ్గడంతో ఊపిరిపీల్చుకుంది. రబీ సీజన్ ప్రారంభంలో ప్రతి ఏడాది ఏదో ఒక తుఫాను రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరుస్తోంది. ఈ ఏడాది దిత్వా తుఫాను అన్నదాతలపై ప్రభావం ఉంటుందని అందరూ భావించినా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా దాదాపు 16,069 హెక్టార్లలో వరి నాట్లు వేసి ఉన్నారు. 3,075 హెక్టార్లలో పప్పు ధాన్యాలు, 581 హెక్టార్లలో వేరుశగన పంట మొలకదశలో ఉంది. రబీ సీజన్ ఊపందుకునే సమయంలో జిల్లాలో దిత్వా తుఫాను కారణంగా వర్షాలు మొదలయ్యాయి. రెండ్రోజులపాటు ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 100 హెక్టార్లలో వరినాట్లు, 20 హెక్టార్లలో నారుమడి నీటమునిగాయి. కొడవలూరులో 24 హెక్టార్లలో నాట్లు, 10 హెక్టార్లలో నారుమడి, కావలిలో 16 హెక్టార్లలో నాట్లు, 32 హెక్టార్లలో నారుమడి, కోవూరులో 48 హెక్టార్లలో నాట్లు, 9 హెక్టార్లలో నారు, సంగం మండలంలో 20 హెక్టార్లలో నాట్లు, 10 హెక్టార్లలో నారుమడి మొత్తంగా ఈ ఐదు మండలాల్లోని 26 గ్రామాల్లో 333 మంది రైతులకు చెందిన 81 హెక్టార్లలో వరినారు, 208 హెక్టార్లలో వరిపైరు నీట మునిగినట్లు వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా వేసింది. పంటలను కాపాడుకునేందుకు కాలువలు ఏర్పాటు చేసి నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. అయితే మంగళవారం నుంచి వర్షం తగ్గుముఖం పట్టడంతో ఊపిరిపీల్చుకున్నారు. పొలాల్లో చేరిన నీరు బయటకు పోయేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవడంతో పంట దెబ్బతినే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. మరో రెండ్రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందించే అవకాశం ఉంది.


సంగంలో ముంపునకు గురైన పొలాలు

● సోమశిలలో 69.635 టీఎంసీల నీరు

అనంతసాగరం : సోమశిల జలాశయానికి మంగళవారం 12,288 క్యూసెక్కుల వరద వస్తోంది. డ్యాంలో 69.635 టీఎసీంల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తర కాలువకు 50, దక్షిణ కాలువకు 200, డెల్టాకు 2,650, కండలేరుకు 2000 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

● కండలేరులో..


రాపూరు : కండలేరు డ్యాంలో 58.69 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 5100 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో హెడ్ రెగ్యులేటర్ నుంచి 1090 క్యూసెక్కులు, సత్యసాయి కాలువకు 850, పిన్నేరు వాగుకు 10, ఫస్ట్ బ్రాంచ్ కాలువకు 75, రాపూరు తాగు నీటి పథకానికి 5 క్యూసెక్కులు చొప్పున విడుదల చేస్తున్నారు.

చిత్రజ్యోతి

SINCE 1965

బొమన్ సాబ్ లుక్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాజాసాబ్'. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. జనవరి 9న విడుదలవుతోంది. ఈ చిత్రంలో అతీంద్రియ శక్తుల పరిశోధకుడిగా బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్‌గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా 'రాజా సాబ్'ను రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.



కథను మలుపుతిప్పే పాత్ర పోషించాను



- సంయుక్త

'అఖండ 2: తాండవం' చిత్రంలో అవకాశం వచ్చినప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఒక మంచి సినిమాలో అవకాశం వస్తే తిరస్కరించకూడదు అని భావించి డేట్స్ అడ్జెస్ట్ చేసుకొని నటించాను. ఈ సినిమాలో కథను మలుపు తిప్పే పాత్ర పోషించాను' అని సంయుక్త అన్నారు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2: తాండవం'. నందమూరి తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించారు. ఈ నెల 5న విడుదలవుతోంది. ఈ సందర్భంగా కథానాయిక సంయుక్త సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

- "అఖండ 2: తాండవం' చిత్రం 'అంచనాలకు మించి ఉండబోతోంది. బోయపాటి గారు గ్రేట్ విజన్‌తో తెరకెక్కించారు. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి.
- ఈ చిత్రంలో నా పాత్ర చాలా కీలకంగా, స్టైలిష్‌గా ఉంటుంది. నా కెరీర్‌లో తొలిసారి ఓ మాస్ సాంగ్ చేశాను. ఇలాంటి మాస్ సాంగ్ ఇప్పటివరకూ చేయలేదు. చాలా కష్టపడ్డాను. ప్రాక్టీస్ చేసే సమయంలో మోకాలు దెబ్బతిని సహకరించకపోవడంతో ఫిజియోథెరపీ చేయించుకున్నా.
- బాలకృష్ణ గారు దర్శకుల నటుడు. వారు ఎలా చెబితే అలా చేస్తారు. నటుడిగానూ ఆయన విజన్ అద్భుతం. సెట్‌లో ఆయన చాలా స్నేహంగా ఉండేవారు. ఆయన నటించిన 'డాకూ మహారాజ్' నా ఫేవరేట్ చిత్రం.
- తమన్ సంగీతం, ముఖ్యంగా సంస్కృత శ్లోకాలతో సాగే నేపథ్య సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది. మా నిర్మాతలు రామ్, గోపీ గారు మేకింగ్‌లో రాజీ పడలేదు. సినిమాను ప్రేక్షకులకు చేరువ చేసేందుకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కథానాయికగా స్వయంభు, నారీ నారీ నడుమ మురారి చిత్రాలు చేస్తున్నాను.

అఖండ 2 టికెట్ ధరల పెంపు

- ఏపీ ప్రభుత్వ అనుమతి

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'అఖండ 2' సినిమా టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం అనుమతి ఇచ్చింది. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతోంది. నిర్మాతల వినతి మేరకు భారీ బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి జారీ చేస్తోంది. అందులో భాగంగానే ఈ సినిమా విడుదలైన తొలి పది రోజులు టికెట్ ధరలు పెంచుకునేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు పూర్తి అనుమతి లభించింది. సింగిల్ స్క్రీన్లలో సాధారణ రేటుపై రూ. 75, మల్టీప్లెక్స్‌ల్లో రూ. 100 పెంపునకు అనుమతించింది. ఈ నెల నాలుగున ప్రదర్శించే ప్రీమియర్ షో టికెట్ ధర రూ. 600గా నిర్ణయించారు.

విందు భోజనంలా ఎంజాయ్ చేసే సినిమా



క్రికెట్ క్రీడ నేపథ్యంలో కామెడీ ప్రధానాంశంగా రూపుదిద్దుకున్న చిత్రం 'గేట్'. సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించారు. ఎం. చంద్రశేఖర్ నిర్మించారు. మంగళవారం నిర్మాత దిల్‌రాజు టీజర్‌ను విడుదల చేసి, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 'అడ్డంకులను దాటుకొని ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దాం. మంచి అభిరుచితో చేసిన సినిమా ఇది. ప్రేక్షకులు విందు భోజనంలా ఎంజాయ్ చేస్తారు. మణిశర్మ నేపథ్య సంగీతం సినీ ప్రియులను మెప్పిస్తుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం' అని చెప్పారు. సహ నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ సినిమాను మాస్ ఎంటర్‌టైనర్‌గా తీశాం. చంద్రశేఖర్ రెడ్డి ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు' అని తెలిపారు. ఆద్యంతం వినోదం పంచే చిత్రమిదని దివ్యభారతి తెలిపారు.

యువతకు కనెక్ట్ అయ్యే కథ



రివేంజ్ స్టోరీతో సాగే థ్రిల్లింగ్ ప్రేమకథా చిత్రం 'సైక్ సిద్ధార్థ్'. శ్రీనందు, యామిని భాస్కర్ జంటగా నటించారు. వరుణ్‌రెడ్డి దర్శకత్వంలో శ్రీనందు, శ్యామ్ సుందర్‌రెడ్డి నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీనందు మాట్లాడుతూ 'ఇప్పుడున్న సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యే కథతో తెరకెక్కిన చిత్రమిది. సురేశ్‌బాబు గారు సినిమా చూసిన వెంటనే పంపిణీ చేసేందుకు అంగీకరించారు. సురేశ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను తీసుకోవడంతో నా కల నెరవేరినట్లయింది' అని చెప్పారు. వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 'ప్రచార చిత్రాలకు చక్కని ప్రేక్షకాదరణ దక్కింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చిత్రమిది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా స్ర్కీన్‌ప్లేలో చాలా మార్పులు చేశాం' అని చెప్పారు.

అనుమాన పక్షి వచ్చేది అప్పుడే



రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ జంటగా 'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అనుమాన పక్షి'. చిలక ప్రొడక్షన్స్‌పై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. తాజాగా సినిమా విడుదల తేదీని వెల్లడిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు మేకర్స్. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. వినోద ప్రధానంగా సాగే ఈ సినిమా విమల్ కృష్ణ మార్క్‌తో స్టైలిష్‌గా ఉండనుందని చెప్పారు. రాగ్ మయూర్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. అతిగా ఆలోచిస్తూ, అతి జాగ్రత్తతో ఉండే ఆయన రోల్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాక, కడుపుబ్బా నవ్విస్తుందని మేకర్స్ అన్నారు. బ్రహ్మాజీ, ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: సునీల్‌కుమార్ నామా, సంగీతం: శ్రీచరణ్ పాకాల.


ప్రేమ కోసం యుద్ధం



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా 'కలర్ ఫొటో' ఫేమ్ సందీప్ రాజ్ తెరకెక్కించిన చిత్రం 'మోగ్లీ 2025'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మించారు. ఈ నెల 12న సినిమా విడుదలవుతోంది. మంగళవారం చిత్రం ట్రైలర్‌ను హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌లో పాత్రలను, కథా నేపథ్యాన్ని పరిచయం చేసిన విధానం ఆకట్టుకుంది. 'తన ప్రేమ కోసం యుద్ధం చేసే ప్రతీవాడు హీరోనే' అంటూ కథానాయకుడు పలికిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. బండి సరోజ్‌కుమార్ ఈ సినిమాలో విలన్‌గా నటించారు. హర్ష చెముడు కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి ఎడిటర్: కోదాటి పవన్‌కల్యాణ్, డీఓపీ: రామ మారుతి ఎమ్, సంగీతం: కాలభైరవ.

కాంతారపై కామెడీ

రణ్‌వీర్ క్షమాపణలు



కాంతార చిత్రంపై తాను చేసిన వ్యాఖ్యలకు బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ మంగళవారం క్షమాపణలు చెప్పారు. ఎవరినీ కించపరచడం తన ఉద్దేశం కాదని తెలిపారు. 'రిషబ్ శెట్టి బాగా నటించారని చెప్పడం కోసమే నేను అలా నటించాను. అలాంటి సన్నివేశాల్లో నటించాలంటే చాలా కష్టం. అయినా ఏ ఇబ్బంది లేకుండా అటువంటి సన్నివేశాలను ఎంతో ఈజ్‌తో చేసే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని ప్రతీ సంప్రదాయం మీద నాకు అపారమైన గౌరవం ఉంది. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి' అని పేర్కొన్నారు. 'కాంతార'పై రణ్‌వీర్ చేసిన వ్యాఖ్యలపై హిందూ జనజాగృతి సమితి ఫిర్యాదు చేసింది. ఆయన చేసిన కామెంట్స్ హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని పేర్కొంది. గోవాలో ఇటీవలె ముగిసిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) వేడుకల్లో రణ్‌వీర్ 'కాంతార' చిత్రంపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. వేదికపై మాట్లాడుతూ "కాంతార' సినిమాలో రిషబ్ శెట్టి నటన అద్భుతం. హీరో పాత్రలోకి దెయ్యం ప్రవేశించినప్పుడు వచ్చే సన్నివేశాలు చాలా బాగున్నాయి" అని రణ్‌వీర్ పేర్కొన్నారు. ఆ సినిమాలో ఎంతో పాపులర్‌గా మారిన 'ఓ' అనే శబ్దాన్ని స్టేజీపై అనుకరించారు. దేవతను ఆయన దెయ్యంగా పోల్చాడని కర్ణాటక వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

వినూత్నంగా వన్ బై ఫోర్



నూతన నటీనటులతో సరికొత్త తరహాలో తెరకెక్కిన కామెడీ థ్రిల్లర్ 'వన్ బై ఫోర్'. వెంకటేశ్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్ జంటగా నటించారు. బాహుబలి పళని కె. దర్శకత్వంలో రంజన రాజేశ్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా వెంకటేశ్ పెద్దపాలెం మాట్లాడుతూ 'కొత్త తరహా కథాంశంతో ఈ క్రైమ్ డ్రామాను తీశాం. పళని గారి టేకింగ్ సినిమాకు ప్రత్యేకాకర్షణ. హారర్, సస్పెన్స్ అంశాలు, పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి' అని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ 'క్రైమ్ అంశాలతో పాటు మానవ సంబంధాలను చర్చిస్తూ సందేశాత్మకంగా సాగే చిత్రమిది. పతాక ఘట్టాలే సినిమాకు హైలెట్' అని చెప్పారు. కథ మీద నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించాం, ప్రేక్షకులు ఆశించే అంశాలతో ఆసక్తికరంగా సాగుతుంది అని నిర్మాతలు తెలిపారు.

విడుదలకు సిద్ధం



భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'విధాత'. మణికంఠ రాజేంద్రబాబు దర్శకత్వంలో అప్పిని పల్లె భాస్కర చారి నిర్మించారు. విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మణికంఠ రాజేంద్రబాబు మాట్లాడుతూ 'ఇదో వైవిధ్యభరితమైన చిత్రం. పాత్రలన్నీ సహజ సిద్ధంగా ఉంటాయి' అని అన్నారు. 'ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాము' అని అప్పిని పల్లె భాస్కర చారి తెలిపారు.